# ఏమి చెయ్యాలి? ఎలా చెయ్యాలి?



రచన : డా॥ ప్రణవపాండ్య

# ఏమి చెయ్యాలి? ఎలా చెయ్యాలి?

రచన : డా॥ ప్రణవపాండ్య

ప్రథమ ముద్రణ : 2008 శ్రావణమాసం (16.08.2008)

అనువాదము : తుంగతుర్తి సువర్ణశ్రీనివాస్
**ఎడిటింగ్** : శ్రీమతి లక్ష్మీరాజగోపాల్
అక్షరకూర్పు : శ్రీమతి సరోజినీదేవి

# దృష్టి గోచరమగుచున్న శతాబ్ది సంవత్సరము 2011-2012

## శతాబ్ద సంవత్సర ఆరంభమునకు రోజుల లెక్కింపు మొదలయినది(countdown)

### బహుముఖ ప్రణాళికల ద్వారా సత్యయుగము తిరిగి వచ్చుచున్నది

చూస్తూ చూస్తూండగానే రోజులు ఎలా గడిచిపోతున్నాయో జాడ తెలియడంలేదు. ఇప్పుడుకూడ గురుదేవులు కనులముందు వున్నారు, మమ్మల్ని దగ్గర కూర్చోబెట్టుకుని ప్రణాళికాబద్ధమైన నిర్దేశములను ఇస్తున్నారు, మేడపై తిరుగుచూ, తమ పేడ్ తీసుకుని నిరంతరం అక్షరమాలలను పుస్తకముల రూపములో వ్రాస్తున్నారు అని అనిపించుచున్నది. మన పరమపూజ్య గురుదేవుల మహాప్రయాణము జరిగి అపుడే 18 సంవత్సరములు గడిచిపోయాయి. ఇప్పుడు మన ఎదురుగా ఒక మహత్వపూర్ణ సమయము వచ్చి నిలుచున్నది. అది గురుదేవుల జన్మ శతాబ్దీ సమారోహము. అది వసంతపంచమి 8 ఫిబ్రవరి 2011 నుండి వసంతపంచమి 28 జనవరి 2012 వరకు జరుగబోవుచున్నది. దానికి కేవలము 3 సంవత్సరముల సమయం మాత్రమే మిగిలియున్నది. కుప్పలుతెప్పలుగా ఏర్పాట్లు చేయాలి, యుగపరివర్తన తరువాత ఈ యుగపురుషుని జీవిత దర్శనమును విశ్వమానసమునకు అవగతము చేయుటకు విస్తారమైన పనులు చేయాల్సివున్నది. ఒక్కొక్కరోజు గడిచిన కొలది మన గమ్యము మరింత దగ్గరగుచున్నది. ఇంతకుముందెన్నడూ జరుగని విధముగా ఉపలబ్ధుల విరాట్రూప ప్రదర్శన జరగాలి. ప్రజలందరిని ఒక ఊపుతో ఉన్నతులుగా తీర్చిదిద్దవలసి వున్నది.

సృష్టి క్రమానుసారము మహాపురుషుల శరీరములు కాలగర్భములో కలిసిపోతాయి, అయినప్పటికిని వారు తమ సూక్ష్మ, కారణ చేతనయొక్క మాధ్యమంతో వేలాది-లక్షలాది సంవత్సరముల వరకు అలాగే వుంటారు. అట్టి ఒక మహాపురుషుడు మనందరి మధ్యన 1911 (సంవత్సరం 1968) లో 20 సెప్టెంబర్ ఆశ్వీజ కృష్ణత్రయోదశినాడు అవతరించబడి, 18 జనవరి వసంతపంచమి 1926 నాడు స్వయంగా తమ సూక్ష్మ శరీరధారి గురుసత్తా నుండి సాక్షాత్కార మాధ్యమంతో తన అవతార స్వరూపమును మరియు తన పూర్వ జన్మల పాత్రలను తెలుసుకొనెను. అప్పుడు తన యౌవనము (15 సంవత్సరముల వయస్సు నుండి 43 సంవత్సరముల వయసు వరకూ)ను కఠోర తపస్సాధనకూ, స్వతంత్ర ఉద్యమములో పాలుపంచుకొనుటకు మరియు సంస్థను నిలబెట్టుట కొరకు వెలిగించబడిన అఖండదీపము మరియు దానియొక్క జ్యోతినుండి ముద్రించబడిన 'అఖండజ్యోతి' పత్రిక యొక్క లేఖన-సంపాదనలోను వెచ్చించెను. ఆయన యేకాకిగా ప్రచండ స్ఫూర్తితో కూడిన యాత్రను ప్రారంభించినప్పటికి, వారితోపాటు అదృశ్య మార్గదర్శక గురుసత్తా యొక్క బలము తోడై యుండెను, సహయోగిని, సహధర్మచారిణి శక్తిస్వరూపమైన మాతాజీ వెన్నంటే వుండెను. అత్యంత తక్కువ వ్యవధిలోనే గాయత్రి పరివారము, గాయత్రి తపోభూమి తయారైనవి. గాయత్రి మహావిజ్ఞాన రచన జరిగెను, అనేకానేక చిన్నా-పెద్దా మహత్తర పుస్తకములు వ్రాయబడెను మరియు తర్వాత ఒక వాజపేయీస్థాయికి చెందిన 1008 కుండముల మహాయజ్ఞము 1958 లో మథురలో నిర్వహించబడెను.

ఇట్టి మహాయజ్ఞమును "యుగనిర్మాణ యోజన" యొక్క శుభారంభము, అఖిల విశ్వ గాయత్రి పరివారము యొక్క భవ్యమైన ఆరంభమునకు ప్రతీకగాను భావించవచ్చును. సంస్థ నిర్మాణము ఇక్కడినుండి జరిగినది. గాయత్రీమయ సాధనయే ప్రధాన జీవనముగా, యజ్ఞీయ దర్శన జీవితమును గడుపుటద్వారా లక్షలకొలది వ్యక్తులు -ఆర్తులు, అర్థార్థులు, జిజ్ఞాసులు మరియు జ్ఞానులైన భక్తులు వారితోపాటు కలుస్తూవచ్చారు. మథుర పట్టణమును తన పనుల కార్యక్షేత్రంగా భావించి యుగఋషి యొక్క సత్తా, శక్తితోపాటుగా సప్తసరోవర్ యొక్క శాంతికుంజ్‌కి 1971 లో వచ్చి చేరినారు. దానికి పూర్వంకూడ ఒక సంవత్సరము దుర్గమమైన హిమాలయాలలో కఠోర తపోసాధన చేయబడినది. దీనితరువాయి ఇరువది సంవత్సరములు చారిత్రాత్మకంగా కీర్తిని గడించినవారి సంవత్సరములు. ఈ 20 సంవత్సరములలో ఏ పనైతే జరిగిందో, అది గడచిన 60 సంవత్సరములలోకూడా జరిగివుండలేదు. మిషను మత్స్యావతారము వలె విరాడ్రూపమును ధరించినది. పూజ్యవరుల సూక్ష్మీకరణ స్థాయి యొక్క రహస్య సావిత్రీ సాధన- దేవాత్మ భారతదేశ కుండలినీ జాగరణయొక్క ప్రయోగము ఈ కాలంలోనే జరిగినవి. దీపయజ్ఞ పరంపర ఏర్పాట్లు ఈ అవధిలోనే జరిగినవి మరియు ప్రజ్ఞాపురాణంతోపాటు క్రాంతిధర్మీ సాహిత్య రచనకూడ ఈ కాలంలోనే జరిగెను. యుగపరివర్తన ఆధారిత సంఘటన నిజంగా శాంతికుంజ్ క్షేత్రం సాక్షిగా చోటుచేసుకున్నది. ఎవరికైతే వీటన్నింటిని చూచే శ్రేయస్సు లభించిందో, వారు అతి సౌభాగ్యవంతులుగా చెప్పబడతారు.

1990 యొక్క గాయత్రీ జయంతి (జూన్ 2) గాయత్రిమాత ముద్దుబిడ్డ భౌతికశరీర బంధనముల నుండి విముక్తులయ్యే సందేశమును తీసికొచ్చింది. దీనితరువాయి మిషన్‌యొక్క గడచిన 17 సంవత్సరాలలో ఏ ఉపలబ్ధులైతే లభించాయో, అవి కేవలము గురుదేవులు పండించిన పంటను కోసుకొనుట అనే ప్రక్రియ మాత్రమే నని చెప్పవచ్చును. ఒక తుఫాను వంటి ప్రచండ ప్రవాహం దేవసంస్కృతి దిగ్విజయ అభియాన రూపంలో నడిచింది, దేశ-విదేశములలో మిషను మూలమూలలకు వ్యాపించినది మరియు అలా విస్తరించడంతోపాటు అతి విరాడ్రూపమును ధరిస్తూ ముందుకుసాగింది. రెండు పూర్ణాహుతులు (ఆవల్‌ఖేడా 1995, హరిద్వార్ 2000) మరియు 33 అశ్వమేధ మహాయజ్ఞములు దీనికి సాక్ష్యము. అసలు లక్ష్యమైన రాబోవు మూడు సంవత్సరముల విశేష కాలంలో మనమందరము కొన్ని విశిష్టమైన పనులను చేసిచూపగలిగితే శతాబ్దీపురుషుని లెక్కలేనన్ని అనుదానములలో భాగస్వాముల మగుటయేగాక యుగపరివర్తన ప్రక్రియలో కాలప్రవాహమును మార్చే గొప్ప ప్రణాళికలో ఒక మహత్తర పాత్రను నిర్వహించే ఒక బాధ్యతను, సాధకుడని చెప్పబడేవారి శ్రేయస్సును కూడా పొందగలము.

ఏమి చెయ్యాలి, ఎలా చెయ్యాలి అనేది పూజ్యవరులే చెబుతారు. వారియొక్క ప్రాణచేతనే ఈ లేఖిని ద్వారా తన అభివ్యక్తిని చేస్తుంది. క్రమంగా ఈ మార్గదర్శనము సమయానుసారం లభిస్తూవుంటుంది. మనము ఇప్పటినుండే కొంత చేసిచూపించటానికి మనల్ని మనము తయారుచేసుకోవాలి. ఇందువలన కొన్ని ముఖ్యమైన ప్రారంభిక పనులను అందరూ తెలుసుకొనుటకై మరియు సలహా, పరామర్శలకై ఇందులో ఇవ్వటము జరుగుచున్నది.

ప్రస్తుత శతాబ్దీ సంవత్సరం ఒక మహాయోజనకు జన్మనివ్వబోయే మహానాయకుని శతాబ్దీ సంవత్సరము. భారతభూమిలో గడచిన రెండున్నర వేల సంవత్సరములలో లెక్కించలేనంతమంది మహానుభావులు జన్మించిరి. అవతారుల జన్మభూమి యై వున్నది మన భారతదేశము.ఈ రత్నగర్భయైన వసుంధర రత్నములను తన గర్భంలో ధరించినది. ఎంతో సౌభాగ్యం వలననే ఏ ఆత్మకైనా యీ దేశం యొక్క భూమిలో జన్మించే అవకాశం లభిస్తుంది. 1911-2011 యొక్క అవధిలో రెండు శతాబ్దములు గడిచినవి. యుగమును ప్రతిధ్వనింపజేసే

స్వామి వివేకానందుని యొక్క కంఠధ్వని విని అరవిందులు తపోమయ జీవితమును ఆరంభించినారు, తర్వాత అది కొనసాగి ఆయన మౌనంలోకూడ లేఖనము కొనసాగింది, గోఖలే ప్రేరణతో బారిస్టర్ నుండి మహాత్ముడిగా మారిన గాంధీ, వినోబా, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, కవి-రవీంద్రనాథ్‌ఠాగుర్, రమణమహర్షుల వంటి మహాత్ములు దీనికి సాక్షిగా నిలిచిరి. స్వతంత్ర పోరాటము మరియు దానిముందు మహావినాశవంతమైన రెండు ప్రపంచ యుద్ధములు ఈ కాలంలోనే జరిగినవి. ప్రకృతి విజృంభణల పరంపర ఈ శతాబ్దములో తన పూర్తి ప్రచండరూపంలో అన్నింటిని చూపించింది. భూకంపముల భయం, అగ్నివిస్ఫోటనములు, వరదలు, అకాలముల యొక్క అల్లకల్లోలములు ఏవైతే ఈ కాలంలో లేచినవో అవి రోమాంచిత వివరణ రూపంలో మనందరి సమక్షంలో వున్నవి. అయితే వీటితోపాటు 1911 నుండి 2011 వరకు వున్న కాలములో రచనాత్మక ఉద్యమాలు-వైజ్ఞానిక ఆవిష్కారములు, మహామానవుల సమూహ ఆవిర్భావము, సృజన యొక్క పరిచయము చేసే సంస్థల ఆవిష్కారము కూడ ఈ కాలంలోనే జరిగినవి. ఈ పూర్తి కాలంలో ఎంత సృజన కూడా జరిగిందంటే ఇప్పుడు 2011-2012 యొక్క ఆగమనముతోపాటు ఈ కలియుగములో సత్యయుగ సంభావనలు సాకారమై తీరుతాయి.

ఇట్టి వాతావరణము సంభవించిన పిదప కొన్ని ముఖ్యమైన కార్యములపై చర్చ జరిపెదము, వాటికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చెదము. ఆ పనులే మన రాబోవు 3 సంవత్సరముల కాలమునకు ముందు మరియు శతాబ్ది వర్షము యొక్క కార్యప్రణాళికల అంగములుగా తయారగును.

# 1. నారీజాగృతి

ఈ శతాబ్దము నారీ జాగరణకు శతాబ్దము. వేల సంవత్సరముల నుండి స్త్రీని అణచివేయుచున్నారు, కాలరాయుచున్నారు. కరుణకు ప్రతిరూపమైన, మాతృత్వమునకు సాకారరూపమైన, సృజనము మరియు ధైర్యానికి దేవియై వున్నది నారీశక్తి. అట్టి నారీ శక్తిని మొగ్గలోనే త్రుంచివేయుచున్నారు. దీనికి పెద్ద కారణము - సమాజంలో వ్యాపించియున్న నరుల శ్రేష్ఠత్వము, దానితోపాటు జన్మతోపాటు జోడింపబడిన శాపగ్రస్త పరిస్థితులు. మూఢనమ్మకముల విషయంలో అప్పుడు కూడ అశిక్ష, లోకజ్ఞానము లేకపోవుటచే అవి అభివృద్ధి చెందుచున్నవి అని అర్థము చేసుకోవచ్చు. శిక్షితులవుతున్న కొలది ప్రజలు జాగృతి చెంది మూఢనమ్మకములు మాయమైపోతూవుంటాయి. కాని, గర్భస్రావములు చదువుకున్న వారి సమాజంలో జరుగుచున్నవి, చదువుకున్న వైద్యులద్వారా డబ్బులకి కక్కుర్తిపడుట వలన జరుగుచున్నవి. కన్యాదానం పేరుమీద వరకట్న మిచ్చుట మరియు ఆడపిల్ల పరాయిది అను భావముల వలన ఆడ-మగ లింగభేదమును తమ ఇష్టానుసారము ఎన్నుకొనవచ్చును. కానీ, ఎంతమంది తనయులు చదువుకుని, జీవితములో ఒక స్థాయికి ఎదిగిన తరువాత తల్లిదండ్రులను గాలికి వదిలి విదేశములలో నివసిస్తున్నారు లేక స్వదేశంలోనే ఎక్కడోఅక్కడ మంచి పరిస్థితులలో పెద్దవారికి దూరముగా నివసించుచున్నారు? మరి ఎందుకు ఈ కొడుకులపై ఆపేక్ష? ఈ విషయములో గురుదేవుల బాధతోపాటు నా యొక్క హృదయ పీడనుకూడ జోడించి "నారీ జాగృతి ఉద్యమము" లో మూడు కార్యక్రమాలను చేపట్టవలెను. 1. శిశు హత్యా నిషేధము కొఱకు భారత వ్యాప్త ఉద్యమము, 2. ఆదర్శవివాహముల ప్రచారము మరియు 3. స్త్రీలకు నాయకత్వము నిచ్చుట. వీటికొఱకు మనము రాబోవు రోజులలో పెద్దయెత్తున ప్రయత్నము చేయవలసివుంటుంది మరియు గొప్ప కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయవలసివుంటుంది.

పూజ్య గురుదేవులు "నారీ జాగరణ" ను 21 వ శతాబ్దము యొక్క అనివార్యమైన ఆవశ్యకతగా చెప్పారు. క్రాంతిధర్మీ సాహిత్యములోని "**మహిళా జాగరణ అభియానము**" అను పేరుగల ఒక చిన్న పుస్తకమును మార్గదర్శకముగా తీసుకుని రాబోవు మూడు సంవత్సరములలో దీని ఆధారంగా ప్రతీప్రాంతంలోను పట్టణములు-చిన్న నగరములలోను స్త్రీల సంస్థను నిలబెట్టవలసియున్నది. ముఖ్యముగా సంస్కారము, శిక్ష, ఆరోగ్యము, సురక్ష, స్వావలంబనములు అనే ఇరుసుమీద ఈ సశాస్త్రీకరణ ప్రక్రియ సాకారమైతీరుతుంది.

## 2. యువశక్తిని మేలుకొలుపుట

ఈనాటి భారతదేశము యువశక్తి మెండుగా గల దేశము. యువకులకు శక్తివంతమైన మార్గదర్శకము నిచ్చి వారిని యుగనిర్మాణమునకై సేనలో చేర్చి, వారిని మంచి ప్రణాళిక ప్రకారం వుపయోగించుకొనుటకు ఇది మంచి సమయము. స్వాతంత్ర్య సమర సమయములో ఏ తూఫాను చక్రవాతము జన్మించిందో, దాని ప్రభావం వలన యువకులు తమ ఉద్యోగములను వదిలి దేశం కొఱకు తమనుతాము బలిదానము చేసుకున్నారు, సరిగ్గా అలాగే ఈ రోజులలో దానికి 50 రెట్లు అధికముగా అంతకన్నా తీవ్ర ప్రవాహమును సృష్టించగలగాలి. ఈనాడు భారతదేశములో యాబదినాలుగు (54) కోట్లమంది యువకులు గలరు. అందులోనుండి పదిశాతము (5 1/2కోట్లు) యువకులు "**విచారక్రాంతి**" (ఆలోచనలో క్రొత్త దృక్పథము)తో కలిసే స్థితిలోకి వస్తే, వారికి మనము సరైన దిశ నిచ్చి దేశ నిర్మాణ నిమిత్తము నియోగించినట్లయితే, వారు నవయుగ సృజనములో సశక్తులుగా తయారగుదురు అని మనము నమ్మవచ్చు

యువకులలో అనంతమైన శక్తి ప్రవాహముంటుంది, ప్రతిభ పరాకాష్ఠకు చేరుకుంటుంది, ఆత్మలో పరమాత్మ శక్తి యొక్క వేగముంటుంది మరియు బలిదానము చేసే సాహసము నిండుగా యుండును. వీరు రాజనీతికి పావులై, వ్యసనములకి బానిసలై ఈనాడు వారంతా దారితప్పి తిరుగుతున్నారు. దేవ సంస్కృతి విశ్వవిద్యాలయ జాగృత ప్రాణవంతులైన విద్యార్థిని-విద్యార్థుల మాధ్యమంతో, మన దేశంలో విస్తరించియున్న యువమండలములు, భారతీయ సంస్కృతి జ్ఞాన పరీక్షలో అగ్రగణ్యులు మరియు సంస్కృతి మండల సభ్యుల సహాయముతోనూ మనము యువకులకు మన ఉద్దేశ్యమును తెలిపి వారిని కూడా ఈ ఆధ్యాత్మిక, సామాజిక ఉద్యమంతో కలపాలి. నిరుద్యోగ నిరాశా ప్రవాహంలో యువత తమ తేజస్సు కోల్పోవుచున్నది. గ్రామీణ వికాశము, గో విజ్ఞానము, ఆగ్రోఫార్మసీ, మూలికలతో ఔషధ తయారి, కుటీర పరిశ్రమల ద్వారా వారిని తమ కాళ్ళమీద తాము నిలబడగలిగే స్వావలంబులుగా తీర్చిదిద్దవలయును. ఆర్థికస్తోమత కలిగిన యువతీ, యువకులు పూర్తి ఏకాగ్రమైన మనస్సుతో '**విచారక్రాంతి అభియానము**' లో పాలుపంచుకొనెటట్లు చేయవచ్చును. ఒకవేళ వివాహితులైనచో, అప్పుడు వారికి 2012 వరకు వారు తమ బాధ్యతలని పెంచుకొనవలదని, సాధ్యమైనంతగా సంయమాన్ని పాటించి, శక్తిని దేశ నవ నిర్మాణము యొక్క బహుముఖ ప్రణాళిక నిమిత్తము వినియోగించమని చెప్పవలయును. అసంభవమనిపించు ఈ కార్యము సులభ సాధ్య మగును. ఎందుకనగా యువకవర్గము మరియు సంవేదనల యొక్క ప్రతిమూర్తులైన నారీశక్తి మన సేన కాగలదు కాబట్టి.

### యుగ వసంతాగమనము నిశ్చయము

యాబది నాలుగు కోట్లమంది యువకు లున్న మన దేశమునకు (పది నుంచి ముప్పది అయిదు సంవత్సరముల మధ్య వయసు గలవారు) యువకులు ఆధారశిలలేకాక; జ్ఞానకోశంకూడ. భారతదేశ జ్ఞానపటిమ ఈనాడు దేశవిదేశములలో కానవస్తున్నదంటే దానికి కారణము వీరే! భారతదేశం మొత్తంలోని ప్రతి జిల్లాలోనూ యువమండలి సక్రియమవ్వాలి, వారు వారి క్షేత్రీయ ఉద్యమ సమూహమును తయారుచేసికొని, ప్రాంతీయ స్థాయిలో ఒక కార్యకర్తల వ్యవస్థను నిర్మించాలి అని మేము ఇప్పటినుండే కోరుకుంటున్నాము. ఈ సంఘటనాత్మక పురుషార్థము అత్యంత అనివార్యము. ఎందుకనగా దీనితర్వాత వారు ప్రణాళికలకు రూపధారణ చేయుదురు, దానితో మిషన్‌లో యువరక్తము భవిష్యత్తు యొక్క నేతృత్వమును వహించుట కనిపించును.

దేశములోని అన్ని విద్యాలయములు, మహావిద్యాలయములు మరియు విశ్వవిద్యాలయములతో పాటు "కార్పోరేట్" జగతిలోని ప్రబుద్ధుల వర్గంలో వున్న యీ యువశక్తి 'వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదము' యొక్క క్రాంతిని ముందుకు నడిపిస్తుంది. యువకుల యొక్క నేతృత్వము ఎల్లప్పుడూ దారితప్పించబడుతూనే వున్నది మరియు రాజకీయ పార్టీలు తమ తమ స్వార్థమునకై వారిని తమ ఆటబొమ్మలుగా తయారు చేసుకుంటున్నారు. మిషన్ యొక్క ప్రయత్నము ఏమన, భావసంవేదనలు కీలకముగా నడచు యువత, తమ ఆరాధ్య గురుదేవుల సందేశమును విని, దాని నిర్ధారణలను ప్రజల వద్దకు తీసికొని వెళ్ళుటకై పాటుపడుట. యువశక్తియే స్వతంత్ర సంగ్రామంలో మహత్వపాత్రను వహించినది. వర్తమానకాలమును అంతకన్నా తక్కువదిగా భావించక యేబది రెట్లు ముఖ్యమైనదిగా భావించవలెను. ఎందుకంటే అదే యువత తమ ప్రతిభా పరాక్రమములతో నూతన శతాబ్దపు ఆధారశిలను వేస్తుంది. 2020 లో ఈ యువకులే మొత్తం దేశం యొక్క రాజకీయమును, సమాజతంత్రమును పరిశోధించి ఆమూలాగ్రము మార్చాలి. విశ్వములోని అన్ని విశ్వవిద్యాలయములలో లేక ఉద్యోగ జగతిలో కూడా ఈ యువతయే మన "నూతన గాయత్రి"ని పరిచయము చేస్తుంది.

మన దేశములో పెద్ద పెద్ద చదువులు చాలా గలవు. కానీ, అవి ఇప్పుడుకూడ ప్రత్యేక చదువులు మరియు చాలా ఖర్చుతో కూడినవి. 'మేనేజ్‌మెంట్' ఆధారిత శిక్షణ ద్వారా ఎవరైనాసరే చదువుకుని నిర్వాహకులుగా, సి.ఈ.ఓ. గా అవ్వాలని, రాత్రికిరాత్రి పెద్ద పదవుల నాక్రమించి కోటీశ్వరులుగా అవ్వవలెనని ఆశించుచున్నారు. ఇది కొంతవరకూ వుచితమే! ఎందుకనగా చాలా రోజులనుండి మన దేశము ఆర్థికముగా వెనుకబడి వున్నది. కానీ దాని వలన ఒక అనుపాత అసంతులనము కలిగినది. మన దేశ ప్రముఖ సేనాపతి రాష్ట్రపతి యొక్క దిగులు కూడా ఇదియే! మనందరి విజ్ఞాన గొప్పదనము ఎందుకు రానురాను సన్నగిల్లుచున్నది? విజ్ఞానధారలు అనేకమున్నాకానీ, వాటిని చదువుచున్నవారి, చదివించేవారి సంఖ్య ఇప్పుడు తక్కువగుతూవున్నది. అది అంతరిక్షవిజ్ఞానము కావచ్చును, ఖగోళశాస్త్రము, విపణివిజ్ఞానము కావచ్చును, గణితము, వైద్యవిజ్ఞానము కావచ్చును. ఎక్కువ శాతము ప్రతిభ గల విద్యార్థులు డిగ్రీ సంపాదించి ఎం.బి.ఎ. లేక సాంకేతిక (టెక్నికల్) పరిజ్ఞానమునకు సంబంధించిన కోర్సులకు అధిక ప్రాముఖ్యత నిస్తున్నారు లేదా ఐ.ఎ.ఎస్. సివిల్, మేనేజ్‌మెంట్ కోర్సులకై ప్రాముఖ్యతనిచ్చి భ్రష్ట రాజనీతితో నడుపబడుచున్న తంత్రములోని ఒక భాగముగా తయారగుచున్నారు. ఇది ప్రతిభ యొక్క క్షీణత, దారి తప్పుటతో సమానము. కళాశాలలలో విజ్ఞానము నిదానముగా నశించుచున్నది. ఎక్కువ వేతనము లభించు చదువులకి ప్రాముఖ్యత ఇవ్వబడుతున్నది. వాటికై ప్రాకులాట పెరిగినది. జన చేతనని జాగృతము చేసి మొత్తం దేశ శిక్షణా జగత్తులో తిరిగి విజ్ఞానమును వెలిగించవలయును. విజ్ఞానక్షేత్రములో బలాఢ్యతయే సమస్త ప్రపంచంలో భారతదేశమును విశ్వస్థాయి మీద ఒక సశక్తమైన ఆధారమును ప్రసాదిస్తుంది.

దేవ సంస్కృతి విశ్వవిద్యాలయములో గత 6 సంవత్సరములలో ఒక క్రాంతివాదము చోటుచేసుకొని ఉదయించినది. దానికి ప్రతీకలుగా అనేక మహా విద్యాలయములు రాబోవు రెండు సంవత్సరములలో భారతదేశము మూలమూలలా స్థాపించబడతాయి. వాటిలోకూడ రాబోయేరోజులలో టెక్నికల్, పరిశోధనా వికాశముల ఆధారముగా శిక్షణీయబడవలయును. వీటి మాధ్యమంతో మనము ప్రజల అభిరుచిని మెరుగుపరిచి విజ్ఞానము వైపునకు, తదుపరి వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదము వైపునకూ మరల్చవచ్చును. రాబోవు 4 సంవత్సరములలో దేశంలో శిక్షాక్షేత్రంలో ఎటువంటి ఒక క్రాంతికారీ కార్యము రావలెనన్న, చదువులేని వారికి చదువు చెప్పి, శిక్షణని-విద్యతో కలిపి తమ కాళ్ళపై తాము నిలబడునటుల తయారు చేయవలయును. దానితోపాటు పెద్ద చదువులు, పెద్ద నౌకరీలపై ఆధారపడక, ఉచ్చస్తరీయ విజ్ఞానము యొక్క విభిన్న అక్షములపై

నడుచుచూ మరియు ఆ '**వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదము**', పరిశోధనాతంత్రము మాధ్యమంతో నడుచు విశ్వవిద్యాలయములలొ ఒక క్రాంతిని తేవలయును. రాష్ట్రవాదీ ఆలోచనావిధానము తీవ్రగతికి చేరవలెను. ఇదే జరిగినట్లయితే మనము ఒక బలమైన పునాదిని మన వికసించిన భారతమునకు ఉంచుకోగలము. రాబోయేరోజులలో దేశం యొక్క శిక్షా నీతి-నియమములను ప్రభావితం చేసి వాటి నిర్ధారణలో ఒక మహత్వపూర్ణ పాత్రను పోషించు స్థితికి చేరుటలో ఆశ్చర్యమేమీ లేదు. యువ సమ్మేళనముల నడవడిక, మార్గము మరియు దాని దిశ దీనిమీద కేంద్రీకరించినట్లయితే, ఈ అసంభవ మనిపించు కార్యమును కూడ సంభవము గావింపవచ్చును. కొంతమంది యువకులను ఇందుకొఱకు మనము సంపూర్ణ సమయదాన రూపంలో కూడా నియోగించవలసివుంటుంది.

రాబోయేరోజులలో విద్యాలయములలో, మహావిద్యాలయములలో సంస్కృతీ మండలములలో మరియు డివైన్ ఇండియా యూత్ అసోసియేషన్‌లను స్థాపించవలయును. వాటిద్వారా మనము భావనాత్మక నవనిర్మాణ విధానమునకు గతినివ్వగలము. కేవలము సుశిక్షితులేగాక సృజనశీల వ్యక్తిత్వ సంపన్నతలు కలిగిన సంపూర్ణ యువకుల నిర్మాణము మన ఉద్దేశ్యము. మహావిద్యాలయములలో తిరిగి యువకులు - సంఘర్షణలు-వ్యర్థపు పోట్లాటలు-అపరాధీకరణ-మత్తుమందులను వదిలి దేశంయొక్క రచనాత్మక పునరుద్ధరణా ప్రణాళికలను చేపట్టుదురు. అందరూ యోగ జీవితం యొక్క అంగములను తయారుచేయుదురు. వీర్యవంతులు-తేజస్సు స్థాయి గల నాయకుల లక్షణములు గలిగిన యువకులు 21 వ శతాబ్ద యుగ సైనికు లగుదురు. వారి ఆశయములు అప్పుడు ఆధ్యాత్మిక స్థాయిలో వుండగలవు. దేశంలోని ప్రజలలో సగంమంది నారీమణులు, అందులోను యువతులు-యువకులు ఈ యువ-ఉద్యమంతో కలసి తమ మిగిలిన మహిళల వెనుకబడినతనమును నిర్మూలించినచో దేశం యొక్క మూడొంతుల భాగము మన అధీనములోకి వచ్చునని మనము అంగీకరించవచ్చును.

## 3. భారతదేశ నలుమూలలనూ సాధనామయముగా తయారుచేయాలి

జీవనము సాధనామయమై, ఆధ్యాత్మిక పురుషార్థమై యుండినపుడే ఏకార్యమైననూ సఫలతని పొందును. భావసంవేదనలను సంస్కరింపజేసుకొని ఎప్పుడైతే జీవనసాధనకు గతి నిచ్చేటటువంటి సార్వభౌమ రాష్ట్రీయ సాధనా పద్ధతి వికసించునో, అప్పుడు సంప్రదాయములు, మత, ధర్మముల పేరిట విభజింపబడుచున్న ఈ దేశపు మొత్తము శక్తిని పునర్నిర్మాణమగుచున్న పావన ఉద్దేశ్యములో వినియోగింపవచ్చును.

1992 వ సంవత్సరములో పరమ వందనీయ మాతాజీ నేతృత్వములో ''**దేవ సంస్కృతీ దిగ్విజయ కార్యము**'' ప్రారంభమైనప్పుడు ప్రయాజ కార్యములో మొత్తము దేశం యొక్క గ్రామ-గ్రామములో భూమిపూజ మరియు అఖండజపము యొక్క కార్యక్రమము సాగింది. గాయత్రి మంత్రలేఖనము కూడా జోరుగా సాగినది. దీనివలన ఆధ్యాత్మిక వాతావరణము రూపుదిద్దుకొనుటలో సహాయం లభించింది మరియు మన అశ్వమేధ యాగములను చారిత్రాత్మక సంఘటనగా మలచుటకు మహత్వపూర్ణమైన సఫలత లభించినది. ఇప్పుడు రాష్ట్రమేధము చెయ్యవల్సిన సమయమొచ్చింది. దేశ మంతటిని గాయత్రి సాధనామయంగా చేయవలసియున్నది. మండల ప్రతిష్ఠాపన, దాని వికాసమునకు అందించు సహాయసహకారములను రాష్ట్రమంతటా పొందుటకై ముందుకు సాగినారు. ధర్మ ప్రధాన భారతదేశములో విభిన్న మతములు, సంప్రదాయములు, దేవాలయములు కలవు. అట్టి ప్రదేశములలో గాయత్రి యొక్క ప్రాణరక్షణ సిద్ధాంతమును పరిచయము చేయగలిగినచో ప్రజలలో అదృశ్య జాగృత కేంద్రములు వికసింపగలవు. అట్టి కేంద్రముల రూపంలో వాటిని వికసింపజేయగలిగితే, అప్పుడు ఒక పెద్ద ఆధ్యాత్మిక క్రాంతికి శుభారంభము కలుగును. ఇప్పుడుకూడా అందరూ తమ డప్పు తామే వాయించుకుంటూ రాగాలాపన చేస్తున్నారు.

ప్రాంతీయ భేదములను, సర్వవ్యాప్త భ్రాంతిని దూరము చేసి, జీవనము యజ్ఞమయమై, మర్మమును గ్రహించి, మనలో దైవత్వమును ఉదయింపచేయు క్రాంతిని రాబోయేరోజులలో తీసుకురావలయును. దేశం యొక్క మేధ విరాట్ ప్రయాజరూపంలో భారతదేశ నలుమూలలా సుసంస్కారముల సంచలనమును సృష్టించ వలయును. జనజాగృతి కొఱకై గాయత్రి తపోభూమి నుంచి విభిన్న భాషలలో ''మంత్రలేఖనము'' వ్రాయుటకు స్ఫూర్తి నందించి, గాయత్రి విజ్ఞాన సంబంధిత పుస్తకములను ప్రదర్శనశాలలు, తిరునాళ్ళ సహాయముతో లోకవ్యాప్తము చేయవలెను. ప్రతి వ్యక్తి తన మనోవాంఛాఫలసిద్ధికైగానీ, ఉచ్చస్థరీయ ఆధ్యాత్మిక తప పురుషార్థమునకై గానీ తన జీవితమును గాయత్రిమయముగా- యజ్ఞమయముగా చేసుకొనవలయును. తన మాధ్యమంగా తనవారిలోను, చుట్టుప్రక్కల వాతావరణమును కూడా ప్రచండ శక్తితో నింపవలయును.

గాయత్రీమయ వాతావరణ తయారీకై వివిధ భాషలలోకి గాయత్రీ సాధనకు సంబంధించి సులభతరం నుండి ఉచ్చస్థరీయమైన మార్గదర్శనము నిచ్చే సాహిత్యమునుకూడ హిందీనుండి వారివారి భాషలలోకి తర్జుమాజేసి ప్రచురింపవలసియున్నది మరియు మంచి వక్తల సహాయము ఎంతయో అవసరము. పరంపరగా వస్తున్న మాలలు, అనుష్ఠానములు చేయువారి సంఖ్యకన్నా గాయత్రితత్త్వమును అర్థము చేసుకొని జీవించువారి సంఖ్య పెంచుట, సద్బుద్ధి సామ్రాజ్యమును విస్తరింపజేయుట మన ఉద్దేశ్యము కావలయును. బుద్ధియందు వివేకము యొక్క వెలుగు ఉదయించినప్పుడు - సవితయొక్క స్వర్ణిమ కిరణ ధ్యానముల పరిణితితో నూతన ఉల్లాసభరిత వాతావరణము తయారగుటను మనము చూడగలము.

వసంత ఋతు ఆరంభముతోపాటు నలుదిక్కులూ పులకరింతలతో అలరారును. చలితో కలుగు మల్లెల మత్తు యౌవన రూపము దాల్చును. ఈ మార్పు జీవన సముదాయములలోనూ, ప్రకృతి యందునూ కానవచ్చును. గాయత్రి సాధన, గాయత్రిమయ జీవనమును ఈ సమయములో ప్రారంభించుట శుభకరము. రాబోయే 3 సంవత్సరములలో భారతదేశ నలుమూలలనూ సాధనామయము గావించుటయే 2008 వసంత ఋతు సందేశము. సామూహిక సాధనలో అమిత శక్తి గురించి మన ప్రతి కార్యకర్తకు తెలియును. ఇప్పుడు మార్చి నెలలో మనము చైత్ర నవరాత్రులు జరుపుకుంటాము, ఈ సందర్భముగా అందరూ కూడా ఈ రాబోవు మూడు సంవత్సరముల యొక్క 6 నవరాత్రులయొక్క 54 రోజులలాగే మన ప్రతిదినము యొక్క దినచర్య వుండవలయునని ప్రార్థన చేద్దాము. గురువుగారి వలె 80 సంవత్సరముల జీవన సాధన మనకు సంభవము కానప్పటికీ, అందు పదవ వంతైనా మన జీవితంలో దింపుకోగలుగుటలో సఫలీకృతులమవవచ్చును. గాయత్రీ మంత్రములో మహాశక్తి వున్నది. భావపూర్వకంగా గాయత్రీ మంత్రజపం నియమిత ధ్యానంతోపాటు ప్రతిదినము, నియమిత సమయములో కనీసము నాలుగు సంవత్సరములైనా చేయగలిగినచో అది లెక్కలేనన్ని ఫలితముల నిచ్చును. మనము కనుక 3 సంవత్సరములలో కనీసము పదిమంది క్రొత్త సాధకులను జోడించి వీరితో గాయత్రి సాహిత్య పఠనము, మంత్రలేఖనము జరిపించగలిగితే సాధకుల సమాజము మరింత పటిష్టమగును. మంత్రశక్తితో, శబ్దశక్తుల ప్రకంపనలతో సూక్ష్మజగత్తును సరిచేయవచ్చును. ఈనాడు మానవ జీవితము అరాచకత్వ చరమదశలో యున్నది. అనేకమంది అమాయకులు, నిరపరాధులు శిక్షింపబడుతున్నారు. నరపిశాచముల బుద్ధిని కేవలము సాధన యొక్క ప్రభావంతో మాత్రమే సవ్యమైన దిశలోకి మరల్చగలము. ''నిఠారి-నోఇడా'' వంటి సంఘటనలు అందరికి తెలిసినప్పుడు ఎన్నో అంతరాత్మలు ప్రభావితమైనవి. ఇటువంటి సంఘటనలు, వరకట్న బలిపీఠములపై కోడళ్ళ దహనములు ఎన్ని జరిగినవో, జరుగుచున్నవో! వీటిని ప్రత్యక్షముగానేగానీ, పరోక్ష ఉపాయంతో ఆపుట సాధ్యం కాదా? దీన్ని రూపుమాపుటకు మనమందరమూ కలిసి కృషి చేయాలి. మరియు సహస్రగాయత్రీ మంత్రజపం భావపూర్వకంగా ప్రతిదినము చేయుటకై సంకల్పించవలయును.

## భావ ఊర్జ యొక్క సువినియోగమే లక్ష్యము

కొలది రోజుల క్రితము ''చత్తీస్‌ఘడ్'' పరిజనులతో ఒక ప్రయోగమును చేయగలిగినాము. నేపాల్ నుంచి తిరుపతి వరకూ నివసిస్తున్న ఉగ్రవాదుల మనస్సును మంచి మార్గములోనికి మరల్చుటకు పరిజను లందరూ ప్రతిరోజు సాయంత్రము 7 గంటల నుంచి 7గంటల అయిదు నిమిషముల వరకు భావనాత్మక జపమును ఎక్కడి వారక్కడే ఆగి కేవలము అయిదుసార్లు ప్రార్థన చేసిన యెడల ఉద్భవించు సంయుక్త భావనాశక్తి బ్రహ్మాస్త్రము వలె ఉగ్రవాదుల బుద్ధిని మార్చుటలో దిగ్విజయముగా పనిచేయుచున్నది. అట్టి ప్రయోగమును మొత్తము భారతదేశ ప్రజలందరూ ఒక్క అయిదు నిమిషములు తాము చేయుచున్న పనులను ఆపి గాయత్రీ మంత్రోచ్చారణతో అందరికీ సద్బుద్ధి, సదాలోచన, ఉజ్జ్వల భవిష్యత్తునకై ప్రార్థన చేసినచో, కోట్ల ప్రజల అభ్యర్థన దేవతలకి నివేదించి నటుల దృఢముగా భావించినచో క్రూర వ్యక్తుల బుద్ధి మరలి మంచి కార్యములపై కేంద్రీకృతమవగలదు. గాయత్రీపరివారము బస్తర గ్రామములోని 150మంది పిల్లలకు (వీరి తల్లిదండ్రులు, కావలసిన వారందరూ ఉగ్రవాదములో చనిపోయిరి) వాత్సల్యవాటికలో ఆశ్రయము, మాతృప్రేమ, సమగ్రశిక్షణల నిచ్చు కార్యక్రమములు రాజనాందగ్రామము, రాయపూర మరియు ధమతరీ గ్రామములో ప్రారంభమైనవి. భవిష్యత్తులో ఈ కార్యములు విస్తృతమగుటకు అవకాశము చాలా కలదు.

## ధర్మధారణా వ్యాపించుగాక! గాయత్రీ యుగశక్తిగా అగుగాక!

గాయత్రీ ఆదిశక్తి, యుగశక్తి. గాయత్రీ మంత్రము అపౌరుషేయము. అందరూ అనగా అన్ని ధర్మసంప్రదాయములు, లింగ, జాతి భేదములను వదిలి ప్రతి వ్యక్తి గాయత్రి మంత్రమును జపములతో, మననముతో మరియు తమ ధ్యానఊర్జతో అంతరిక్ష ప్రవాహమును మార్చవచ్చును. క్రిందటి సంవత్సరము కోట్లమంది తమ ధార్మిక విశ్వాసంతో ప్రయాగలో అర్ధకుంభమేళా సందర్భములో కలిసినారు. అనేకమంది మండలాధిపతులు, జగద్గురువులు వరుసగా 40 రోజుల తమ ప్రవచనముల నందించినారు. అట్టి ఉద్భవఊర్జను సద్వినియోగపరచి సద్బుద్ధి విస్తారమునకై (కోరికల స్ఫూర్తికి మాత్రమే కాదు), ఏదైనా చేయుటకు సంకల్పించుట ద్వారా తమ జీవన సాధనకి మెరుగులుదిద్ది దేశ నిర్మాణముకొఱకై ప్రతిభను-శ్రమను ఉపయోగించిన పర్యావరణ క్రాంతి తీసికొచ్చుట మరియు అశిక్షితులను విద్యావంతులుగా చేయుట లాంటివి చేయవచ్చును. అలా చేసినట్లయితే పరిణామము చాలా విలక్షణముగాకూడా యుండును. ధర్మము యొక్క శక్తి అపారమైనది. ప్రజలకు అందు నమ్మక మున్నది అనుకున్నచో, ఎంతమంది మారారు? యుగనిర్మాణములో పాల్గొనుటకై తమను తాము తీర్చిదిద్దుకొన్నారు? ఎంతమంది వ్యక్తిగత సాధన ద్వారా మారుటకు సంకల్పించినారు, వ్యసనములను మరియు ఆడంబర వివాహముల బరువును విడనాడగలిగినారు? ధర్మము యొక్క పాలన ఇతరులకు చూపించుట వరకే పనిచేయుచున్నది. అంతర్ముఖముగా ధర్మమును ఆచరించుటలేదు !

గాయత్రి పరివారము 2010 వ సంవత్సరములో హరిద్వార్ యందు ఒక ఆదర్శ కుంభమేళను జరుపుటకు సంకల్పించినది మరియు దానికొరకు ఒక చక్కని ప్రణాళికను రచించినది. ఎందుకంటే 21 వ శతాబ్దం యొక్క ఈ మహత్వపూర్ణ ప్రథమ దశకములో వస్తున్న పూర్ణకుంభము తన పేరును సార్థకము చేసుకోవాలి. ఇది చారిత్రాత్మకము, సార్థకము అగును. ఎప్పటివరకైతే సాధన క్షేత్రములలో, ఆధ్యాత్మిక జగత్తులో క్రాంతి రాజాలదో, అప్పటివరకూ జనమానసము మారదు. మన అహంకారములు పరస్పర విభేదములతో భగవంతుని నుంచి మైళ్ళ దూరములో కొట్టుమిట్టాడుచుండును. ఇందువలన దీనిని సరిజేయుటకు భారతదేశములోని అన్ని మాండలికములలో మరియు ప్రాంతీయ భాషలలో ప్రచురితమైన గాయత్రీ సాహిత్యము, సాధనా పద్ధతి - పుస్తకములు, ఉపాసనను - ఆరాధన ద్వారా ఎంత సశక్తముగా తయారుచేయాలంటే, అలాంటి కొంత సాహిత్యమును ముద్రించి దానిద్వారా ఈనాడు జనులందరి మనస్సులను మథించగలగాలి. సమాజసేవ, జ్ఞాన సాహిత్యమును అందించి వారిని వివేకవంతులుగా జేయవలెను. నిరక్షరాశ్యులకు అర్థమగు విధానములను వారి భాషలోనే వినిపించి అవి వారి మస్తిష్కమునకు చేరు పద్ధతులను కనుగొనవలయును. అన్నిచోట్ల చిన్నచిన్న అఖండ జపముల ఏర్పాట్ల ద్వారా నిక్షిప్తమైన శక్తిని మేలుకొలపాలి.

భారతదేశము దేవభూమి. అవతారములు ఈ భూమిమీదే జన్మతీసుకుంటాయి. ఈ మట్టిలోని కణకణములో చేతన నిండియున్నది. చేయవలసినది కేవలము ఈ చేతనాశక్తిని మేలుకొలుపుటయే. శాంతికుంజ్, మథురల సాధనా సంఘములతో కలిసి రాబోవు మూడు సంవత్సరములలో చాలా కార్యములను చేయవలసియున్నది.

## యజ్ఞము ఒక ఉద్యమంగా మారాలి

గాయత్రి యజ్ఞము గాయత్రీ పరివారముచే 1945-46 నుంచి ఇప్పటివరకు అనేక స్థానములలో చేయడము జరిగినది. యజ్ఞము పరమార్థమునకై చేయు సర్వశ్రేష్ఠతమ కార్యరూపముగా పేర్కొనబడినది.

జీవితములో ప్రతి మలుపు యజ్ఞీయకర్మతో ముడిపడి యున్నది. కుండీల వంటి చిన్న యజ్ఞములనుంచి లక్షాపాతికవేల వేదికల దీపయజ్ఞముల వరకూ అసంఖ్యాక ప్రదేశములలో అనేకము జరిగినవి. ముందుముందు కూడా అనేకానేక చేతనా విస్తార యజ్ఞములు జరుగుతాయి, జరుగుచునే వుండును. కానీ, అట్టి యజ్ఞీయ ఊర్జ యొక్క సద్వినియోగపరచు తంత్రమును సిద్ధపరచ జాలకపోయినచో చేసిన శ్రమ అంతయూ వృధా యగును. ఈనాడు కావలసిన యజ్ఞ ప్రభావమును కనుక అందరికీ తెలిపి యజ్ఞీయ జీవనము జీవించు ఉత్సాహమును ప్రజలలో కలుగజేయగలిగితే లోకశిక్షణకై జరుపుచున్న యీ యజ్ఞములలో ప్రాణచేతన కలుగును. యజ్ఞము వలన ఆరోగ్యాభివృద్ధి, పరోక్షజగత్తు యొక్క పరిశోధన, వాతావరణ కాలుష్య నివారణ ఇవన్నియూ సరియే కానీ, అర్థంజేసుకోవలసినది ఏమన యజ్ఞము ఒక ఉద్యమము. జనసముదాయమును శ్రేష్ఠసంకల్పముతో కలుపు, దేవదక్షిణ ద్వారా దురలవాట్లను వదలి దైవత్వము వైపు మరల్చు ఉద్యమమునకు గతి నిచ్చి ఆ ఊర్జను సమాజ నిర్మాణ కార్యములలో ఉపయోగించుటకై జరుపు ప్రక్రియ. ఈ ఉద్దేశ్య సాధన, యజ్ఞ ప్రక్రియతో జోడించబడనంతవరకూ, ఉద్భవించిన శక్తి ఉపయోగరాహిత్యముతో నష్టమగుచునే యుండును. యజ్ఞ సఫలత, కేవలము ఎంతమంది వ్యక్తులు యజ్ఞమయ జీవనమునకై సిద్ధపడుదురో అట్టివారి సంఖ్యపై ఆధారపడును. గాయత్రీ పరిజనులు పద్ధతి, విధానములతో యజ్ఞములు చేయుదురు, ప్రతిగా ధనమును స్వీకరించరు బాగానే యున్నది, కానీ ఒకవేళ మనము శుష్కులము, చవక పురోహితులము అవలేదు కదా? ప్రజలకు యజ్ఞమర్మమును సరిగా తెలుపలేదేమో? మనము అందరము ఆత్మశోధన గావించుకొనవలెను. గురుదేవులయొక్క జీవితకాలంలోని చరమ ప్రయోగము "**సామూహిక దీపయజ్ఞము**" ను మరింత ఉద్ధృతము చేసి, దానిద్వారా జనించిన వాతావరణమును నవయుగ నిర్మాణమునకై తయారుగా వుంచవలయును. యజ్ఞ ఉద్యమము వ్యాప్తి ఉద్ధృతము గావించినప్పుడే మన శ్రమనూ, కోట్లమంది వ్యక్తుల శ్రద్ధనూ, రాబోవు ఖర్చులనూ సద్వినియోగపరచినట్లగును. ఈ విషయమై రాబోవు 4 సంవత్సరముల క్రాంతిపథమును నిర్ధారించవలసి యున్నది.

## 4. అందరికీ ఆరోగ్యము-యోగము మరియు ఆయుర్వేదముల వ్యాప్తి

రాను రాను ఆధునిక చికిత్సా పద్ధతిపై ఆధారపడుట అసమంజసముగా అగుపించుచున్నది. త్వరిత గతిని అనారోగ్య నివారణ అనే సూత్రముపై పనిచేయు ఈ చికిత్స ఖర్చుతో కూడినది మరియు జీవనశక్తిని నశింపజేయునది. అఖిల ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ. ఎచ్. వో) 2000 సంవత్సరములో 'అందరికి ఆరోగ్యం' అను పథకమును ప్రారంభించి అప్పుడే 7 సంవత్సరములు దాటినప్పటికీ, రోగుల, రోగముల, చికిత్సాలయముల, వైద్యుల సంఖ్య పెరుగుచునే యున్నది. నిశ్చయముగా దీనికి మూలము మారుతున్న జీవనశైలి, కృత్రిమ సాధనముల, ఆహార-పానీయముల విషయములోని వికృతులు మరియు మనోవైజ్ఞానిక కారణము. అయినప్పటికి మనము యే దేశ నాగరికులమో, అది విశ్వ మంతటికి యోగము మరియు ఆయుర్వేద క్రాంతిపథమును పరిచయము చేసినది అనే విషయమును మరచుచున్నాము. వైకల్పికచికిత్స యొక్క అనేక క్షేత్రముల సముదాయం మన దేశంలో పరిరక్షితమగుచునేయున్నది. ఆధ్యాత్మిక చికిత్సల జన్మభూమి మన భరతభూమి.

యోగము, ఆయుర్వేదము మరియు వైకల్పిక చికిత్సల విభిన్న ధారల మీద అత్యాధునిక పరిశోధనల ఆవశ్యకతను చాలామంది గుర్తించినదే. అయితే అఖిల విశ్వ గాయత్రీ పరివారము 2000 సంవత్సరములో ఈ పరిశోధన సంస్థ స్థాపనకు శ్రీకారము చుట్టినది. దీని ఆధారముగా మన వైకల్పిక మరియు గణాంక చికిత్సా విధానము కేవలము ఉపవైద్యశాఖగా, ప్రత్యామ్నాయ వైద్యవిధానముల వరకే పరిమితము గాక సమగ్రముగా ప్రసిద్ధి చెందును. 2010 వ సంవత్సరం వరకు ఈ సంస్థ యొక్క ప్రణాళిక, ఆకృతులు రూపుదిద్దుకొనే అవకాశ మున్నది కానీ 2009 నాటికే పని ఆరంభమగును. దేవ సంస్కృతి విశ్వవిద్యాలయంలోని విరాట్ ప్రాంగణములో సుమారు 25 ఎకరముల భూమిలో 135 కోట్ల పెట్టుబడితో ఈ సంస్థ నిర్మాణమగుచున్నది. దీని శంఖుస్థాపన రెండవ దీక్షాంత స్నాతకోత్సవంలో డిసెంబర్ 9 వ తారీకున మధ్యాహ్నము గౌరవనీయులైన రాష్ట్రపతి, ఉత్తరాఖండ్ యొక్క గవర్నర్ల సమక్షములో జరిగినది.

### యోగము, ఆయుర్వేదములు భారతదేశ ఆరోగ్యమునకు ముఖ్య ఆధారములు కాగలవు

క్రమశిక్షణతో కూడిన జీవనమే యోగము. ఈనాడు యోగాన్ని కేవలము ఆసనప్రాణాయామములుగా లేక కొన్ని ఆరోగ్యక్రియా పద్ధతులుగా మాత్రమే పరిగణించుచున్నారు. కానీ ఇది జీవనశైలిని తీర్చిదిద్దు మహత్తర అంశము. 'జీవితమంతా యోగము' అని శ్రీఅరవిందుల వారు సెలవిచ్చారు. మనము ఇట్టి సమగ్రయోగం మీద వైజ్ఞానికతను అనుసంధానము చేసి అందించిన, ఔషధ స్థానములో దీనిని జీవితంలో అందరూ ఆచరించవలయును. గత 6 సంవత్సరములలో యోగవిజ్ఞానము, యోగచికిత్సలలో ప్రవీణులైన ఎంతోమంది విద్యార్థిని-విద్యార్థులు దేవ సంస్కృతి విశ్వవిద్యాలయముల స్థాయి వరకు యువశక్తిలో జాగృతశక్తిని మేలుకొలిపినారు. వీరు "ప్రఖర యాగ పరిషత్" ను దేశమంతటా ప్రచారము చేసినారు.

ఈనాడు కొనుగోలుదారి (కంజ్యూమర్ మార్కెట్) సమాజములో జీవనశైలిలో తీవ్రవేగముతో పెరుగుతున్న రోగములు, ఒత్తిడి ఎంత పెద్ద ఎత్తులో యున్ననూ, వాటికి సమాధానము కేవలము మన ఋషులచే ప్రణీతమైన మన సంస్కృతి విజ్ఞానమును శరణుజొచ్చుట మాత్రమే. మానవుడు త్వరితగతిని రోగవిముక్తతకూ, ఆరోగ్యముగా కనిపించుటకు, శరీర సౌష్టవమునకూ కృత్రిమ సాధనములను వాడుచున్నాడు. నలువైపులా ఒక మానియా లాగ (జిమ్నాజియమ్) వ్యాయామశాలలు పెరుగుతున్నాయి, అందులో అశిక్షితులైన బోధకులు శరీరం నిర్మాణము

తెలియకుండానే స్టెరాయిడ్స్, ప్రొటీన్ల ద్వారా కృత్రిమ కండరములను పెంచుటకు వారికిస్తూ, శరీర సహజ నిర్మాణ సూత్రముల నెరుగక యువశక్తిని తప్పుదారి పట్టిస్తున్నారు. దీని ప్రభావము పూర్తిగా శరీరముపై వుండును. రెండవవైపు కొంతమంది జీవనము కేవలము ఒక గదికి, ఒక కుర్చీకి మరియు కంప్యూటర్ కే పరిమితమైపోయినది. దీనివలన ఉత్పాదన ఎంత పెరిగినా, రోగముల సంఖ్య అధికమై, చికిత్సలేని రోగములు చిన్నతనంలోనే సంక్రమిస్తున్నాయి. పోషకాహారమే లేనప్పుడు వ్యాయామము ఎందులకనీ, వాటితో ఆరోగ్యం ఎటుల సాధ్యమని మరొక అతివాదము.

యోగము, ఆయుర్వేదము లేక ఆహార-పానీయముల క్రాంతి వీటన్నింటికి సమాధానము ఇవ్వగలదు. వీటిని త్వరత్వరగా దేశమంతటా వ్యాపింపజేయవలయును. గత 4 సంవత్సరములుగా యోగవిజ్ఞాన క్రాంతి విస్ఫోటనం వలె ప్రాచుర్యము పొందినది. అయితే ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ. ప్రారంభ ఉత్సాహములో ఆసన, ప్రాణాయామములు అమితముగా చేసి, పిదప అనియమితమైనచో యెట్టి లాభము చేకూరదు. యోగమును జీవనాంగముగా తయారుచేయాలి. దీనికై నియమిత సమయములో, నిరంతర సాధన అనుదానిని అలవరచుకొనవలయును. దేవసంస్కృతి విశ్వవిద్యాలయ యోగవిభాగము శాంతికుంజ్ ఇ.ఎమ్.డి విభాగము ద్వారా ప్రారంభించబడబోవుచున్న ప్రయత్నాలు ఇప్పుడిప్పుడే ఆరంభమైన 'ప్రజ్ఞాచానల్' ద్వారా అది సాధ్యము కాగలదు. నిరంతర అభ్యాసము ద్వారా భారతదేశ మూలమూలల వరకు యోగాభ్యాసమును జీవనశైలిలో అంగముగా మలచుకొనుట, ప్రజ్ఞాయోగముల ద్వారా నిరంతరము శరీరమును, మనస్సును చురుకుగా తయారుజేసే అభ్యాసము, ప్రాణయామము ద్వారా ఓజస్సును పెంచవలసినదిగా కోరటమైనది. దేవ సంస్కృతి విశ్వవిద్యాలయ పట్టభద్రులైనవారు దేశములోని యువశక్తి, అధికారవర్గము, సామాజిక సంఘటనా ఉపాసన గృహముల ద్వారా లక్షలమందికి ఈ సందేశాన్ని చేర్చగలిగినారు. ఈ సంవత్సరం ఉన్నత, మహావిద్యాలయముల ఆరంభము, దూరవిద్యాబోధన ద్వారా విద్య ఆరంభించినమీదట యోగశిక్షితుల సమూహ ప్రవాహము కచ్చితముగా విభిన్న పక్ష-ఆసనములు, ప్రాణాయామములు, బంధనములు, ముద్రలు, క్రియలు, షట్కర్మలు మొదలగునవి జను లందరికీ అర్థమగుట మొదలిడును. ప్రతీ రోగమునకు ఉపచారమును యోగంద్వారా సూచింపగలరు. ఈ యోగవిద్య వ్యాధి నివారణయే గాక, వ్యాధినిరోధకము కూడా.

## ఆయుర్వేదము ప్రాణవిజ్ఞానము

ఆయుర్వేదము జీవనవిజ్ఞానము. వనమూలికా వైద్యమును అందరికీ తెలియబరచుటయే గురుదేవుల ముఖ్య ఉద్దేశ్యము. ఇందుకొరకు స్మృతి ఉపవనముల శృంఖలను పెంచుట అను ప్రేరణను అందరికి ఇవ్వాలి. కాంక్రీట్ సిమెంట్ భవంతులకు బదులుగా ఒకటి రెండు ఎకరములలో వనౌషధములను పెంచినచో, మనము ఆయుర్వేదమును కనుమరుగవకుండా కాపాడగలము. శాంతికుంజ్‌లోని ''గ్రహనక్షత్ర వాటిక'' నుంచి, విభిన్న ధర్మ గ్రంథములలో తెలిపిన క్రొత్త ఔషధ వనములను విద్యార్థుల అధ్యయనమునకై పెంచబడినవి. ముందు ముందు భారతదేశములో ఇలాంటివి కనీసము 500 స్థానములు భావి పీడితుల అధ్యయనమునకై తయారగును. చిన్న చిన్న కుండీలలో కూడా ఆరోగ్యరక్షణా కార్యక్రమమును నిర్వహింపవచ్చునని అందరికీ తెలియును. కానీ తమవంతు వచ్చేసరికి బద్ధకము ఆవహించును. ప్రాకృతిక జీవనశైలికి పునర్జీవముపోయు ఈ ఉద్యమమును ప్రోత్సహించి, ఉద్ధృతము గావింపవలెను.

ఆయుర్వేదములో అన్ని అసాధ్య రోగములకు, రాబోయే క్రొత్త రోగములకు కూడా చికిత్స గలదు. నాడీవిజ్ఞానము, జ్యోతిర్విజ్ఞానము, ప్రారబ్ధ మరియు సంస్కారవశమైన రోగములు వీటన్నిటితోపాటుగా,

ఆయుర్వేదముపై ఒక విస్తృత పరిశోధనాక్రమమును ఆరంభించనున్నది. అప్పుడు రోగ కారణములను నష్టపరచవచ్చును మరియు పీడితులకు ఉపశమనము నందించవచ్చును. ఆయుర్వేదముతోపాటు పంచకర్మ కూడా జోడింపబడినది మరియు యోగముకూడా పూర్తిస్థాయిలో దానియొక్క ఒక అవిభిన్న అంగముగా జోడింపబడియున్నది. ప్రాకృతిక చికిత్స, జంతువుల ఉపచారము, రేకి, అయస్కాంత చికిత్స, వర్ణచికిత్స మొదలగు ఉపచారములు ఈ పద్ధతిని సమగ్రముగా చేయుచున్నవి. దీనితోపాటు ''గో'' అనుసంధిత ఔషధములపై కూడ విస్తృత, విశేష శోధన గావించారు. వాటిని వైజ్ఞానిక పరిశోధనా ఆధారముగా తయారుచేసి ప్రతిష్ఠించవలయును. పసరువైద్యము నందు ధాతువుల ఉపయోగమునకై ముందు ప్రభుత్వ ప్రామాణికతను, అనుమతిని పొందవలయును. సరైన పద్ధతులలో వాటిని తయారుచేయని కారణమున ఈ వైద్యము నిషేధించబడినది. పసరువైద్యము, వనమూలికావైద్యముల ద్వంద్వము కచ్చితముగా సుఖవ్యాధులకి, క్యాన్సర్‌కు, ఎయిడ్స్‌కి మరియు వంశపారంపర్య రోగములకు నివారణను కనుగొనగలదు. మనయొక్క వికసించబడుతున్న వైకల్పికచికిత్సా అనుసంధాన సంస్థానమునందు యీ కార్యసాధన విశదరూపంలో జరుగును మరియు గురుదేవుల జన్మ శతాబ్దికి ముందుగా దీనిమీద ఒక కచ్చితమైన అభిప్రాయమునకు రాగలము.

## ఆహార విషయములో క్రాంతి

ఔషధముల, సహజ వనస్పతుల ద్వారా చేయు ఆహారవైద్యము, పోషకాహార విధానముల సులభీకరణములు ఈనాడు చాలా అవసరము. ఆర్గానిక్ ఫార్మింగ్ (రసాయనిక ఎరువులు ఉపయోగించని వ్యవసాయం) వలన పండిన పంటలు, కాయగూరలు, ఆకుకూరల వాడకమును దేశవ్యాప్తముగా చేయవలసియున్నది. రసాయనిక ఎరువుల ఉత్పాదనా నాణ్యత దిగజారుచున్నది మరియు ఇవి భూమిని నిస్సారము గావించుచున్నవి. యువతీయువకులు, జను లందరు కలిసి ఈ ఉద్యమమును ఒక ఉద్యోగముగా తలచి గ్రామగ్రామములలో అందరికి తెలియజేసి క్రాంతిని తీసుకురావాలి. పోషకాహారము, వ్యాయామములతో కూడిన క్రమజీవన పద్ధతి మెరుగుపడినచో 2011-2012 సంవత్సరమునకల్లా ఆరోగ్యమును అందరికీ లభ్యమయేటట్లు చేయగలము. ఆధ్యాత్మిక సాధకుల సఫలతలో ఈ ఆహారక్రాంతి మహత్తరపాత్రను పోషించగలదు.

## 5. స్వావలంబనమే ఆర్థిక స్వాతంత్ర్యము నిచ్చునది

మన దేశము వ్యవసాయ ప్రధాన దేశము. కానీ పద్ధతి ప్రకారముగా వ్యవసాయము చేయుట క్రమేణా తగ్గించుచూ దానిని కనుమరుగు గావించుచున్నారు. స్పెషల్ ఎకానమిక్ జోన్ వలన వ్యవసాయము కొంతమందికి మాత్రమే పరిమితమైనది. రైతులకు పంటకు తగిన గిట్టుబాటు ధర, వేతనము లభింపకపోవుటచే వారు వేరు ఉపాధులను, రంగములను ఆశ్రయించుచున్నారు. భూమి కొనుగోలు ధర ఆకాశము నంటుటచే కేవలము ధనవంతులు, అంతర్జాతీయ సంస్థలు వాటికి స్వాములైనారు. దీనివలన స్వంతభూమి అనునది లేక స్వావలంబన అనునది అంతమగుచున్నది. ఆర్థికసమస్యలు అధికమగుచున్నవి. కుటుంబ వ్యవస్థకు ఆధారమైన మాతృభూమిని అమ్మివేసినచో, ఆ ధనము దుర్వ్యసనములకు దోహదకారి యగును. అంతేకాక అప్పులు, పనిలేనితనము, ఖాళీసమయము తప్ప యింకేమి మిగలవు. రసాయన ఎరువుల ప్రాచుర్యము వలన భూమి నిస్సారమైన బంజరుభూమిగా మారుచున్నది. పంటల ఉత్పాదన కావలసినంతగా లేని కారణమున అప్పులబారిన పడిన రైతులు ఆత్మాహుతి గావించుకొనుచున్నారు. వీటన్నింటివలన పరిస్థితులు మరింత వికారముగా తయారగుచున్నవి.

వ్యవసాయ ఆధారిత స్వావలంబనము, చిన్న చిన్న కుటీర పరిశ్రమలు, గోవుల సహాయముతో ఆర్థిక స్వాతంత్ర్యము, నిత్యజీవితములో పనికివచ్చు వస్తువుల తయారీలకై చిన్న చిన్న యూనిట్స్ స్థాపనచే ఆర్థిక స్వతంత్రము రాగలదు. కమర్షియల్ ఉత్పాదనలను తయారుచేయు యంత్రముల తయారీని భారతదేశమంతటా వ్యాప్తి చేయాలి. వాటికి మంచి కొనుగోలు బజారు (డిమాండ్) కలదు. జాతీయ భూమండలీకరణముల పేరిట ఒకరిపై ఒకరు ఆర్థికముగా సంఘర్షణ జరుపవలయును. యోగము, ఆయుర్వేదములకు పనికివచ్చు అనేక వస్తుసముదాయములను గ్రామీణ స్వశక్తితో తయారుచేయవచ్చును మరియు ఈవిధముగా ఆరోగ్య, స్వావలంబ క్రాంతులను సమైక్యముగా ముందుకు నడిపించవచ్చును.

### యువశక్తి ముందుకు రావాలి

అగ్రణీయ నేతృత్వము వహించు యువతీయువకుల, తమ మండలముల, సమూహముల నిర్మాణ సమర్థత గలిగిన యువశక్తి అవసరము ఈనాడు చాలా గలదు. చెత్త నుండి ఎరువుల తయారీ, ఆవు మల, మూత్రముల నుండి కీటక సంహారముల ఎరువుల ఉత్పత్తి వంటి ఆధునిక, సమాజ ప్రయోజనా ఆలోచనలు కలిగిన యువత ముందుకు రావాలి. వారికి అవసరమగు ఆర్థిక పెట్టుబడికై అవసరమగు యంత్రాంగమును వికసింపజేయాలి. దేవ సంస్కృతీ విశ్వవిద్యాలయము యొక్క "గ్రామ సమృద్ధి- ఏర్పాట్ల" విభాగము, శాంతికుంజ్ యొక్క జోనల్ విభాగములు చక్కని మార్గదర్శకముగా నిలబడును. ఒక మండల స్థాపన కార్యక్రమము విజయవంతమైనచో, దానిని తిరిగి అనేక స్థానములలో సునాయాసముగా అమలుపరచవచ్చును.

షాపింగ్‌మాల్ సంస్కృతి, చైనా దేశమునుంచి చవక వస్తువుల దిగుమతి మనముందు ఒక సవాలును విసిరినవి. కానీ సహకారము ఆధారంగా, ప్రామాణికత సహాయంతో చేసిన ఈ దేశీయ ప్రయోగాలలో మంచి నేర్పుగలదు. ఈ పద్ధతిని అవలంబించినచో మన వ్యవసాయరంగమునకు కూడా రక్షణ లభ్యమగును. ఉత్పాదనలో ప్రాణతత్త్వము పెరుగును. ఇంటింటికి వెళ్ళి విక్రయించు పద్ధతి వలన క్రొత్త పద్ధతిలో

వినియోగదారులు అందుతారు. ఇలా అనేక ప్రతిపాదనలు గలవు. కేవలము ఆలోచనను కనుక వికసింపజేయ గలిగినచో, రాబోవు 4 సంవత్సరములలో దీనికొఱకై పూర్తి పరపతిసంఘముల, ఆధునిక కంప్యూటర్ల, ఇంటర్నెట్ల సహాయముతో సముచిత ప్రచారము చేయవచ్చును మఱియు ప్రజలలో స్వదేశీ-స్వశక్తత యొక్క ఆకర్షణను జాగృతము చేయవచ్చును.

# ఇకనైనా మేలుకొననిచో మహావినాశనము తథ్యము

## 6. సమయము యొక్క అత్యవసర కోరిక ప్రకృతి-పర్యావరణముల క్రాంతి

ప్రపంచమంతయూ"గ్లోబల్ వార్మింగ్" సమస్యను ఎదుర్కొనుచున్నది. పర్యావరణ ఉష్ణోగ్రత గత వంద సంవత్సరములలోనే ఒక డిగ్రీ సెల్సియస్ పెరిగినది. మంచు పర్వతములు కఱిగిపోవుచున్నవి, హిమాలయములు తరగుచున్నవి మఱియు వనములు కొట్టివేయబడుచున్నవి. అకాలవర్షములు, వడగళ్ళవానలు మరియు వాతావరణ నియమోల్లంఘన, ఋతుచక్రముల విపర్యత - సంపూర్ణ ప్రకృతిని మనోభ్రమ కలిగించుచున్నవి. అతిగా మంచు కుఱియుట, వడగళ్ళవానల వలన దేశం మొత్తంలో ముఖ్యంగా ఉత్తరభారతదేశములో కుఱిసిన విపరీత వర్షముల వలన ఎన్నో పంటలు నాశనమైనాయి. ఎన్నో రకముల వ్యాధుల వ్యాప్తి, ఋతుచక్ర అసంతులనము ఒక మహావినాశనమును మన ముందుంచబోవుచున్నవి. రాబోవు సంవత్సరములలో ఉష్ణోగ్రత మరింతగా పెరిగినచో ప్రతి దేశము వరదలలో మునుగుట లేక ఎండిపోయి కఱువు-కాటకములు పొడచూపుటయో నిశ్చయము. హిమాలయములు అతిగా కఱిగినచో, వరదలు సంభవించి సముద్రమట్టమును పెంచుటచే విశ్వమంతటా తీరప్రాంత పట్టణములు నీటిలో మునుగుటకు అవకాశము గలదు. 2050 వ సంవత్సరములో జరుగనున్న భయానక పరిస్థితులు బహుశా 2014 వ సంవత్సరములోపే జరుగుట కనిపించవచ్చును. 2007 వ సంవత్సరములో ఉన్న అధిక ఉష్ణోగ్రత గడచిన 40 సంవత్సరములలో ఎన్నడూ లేదు అని ఘోషింపబడినది. ఈ సంవత్సరం కూడా ఉత్తర మధ్య భారతదేశము నందు ఇది రికార్డుస్థాయిలో నమోదైనది.

### ప్రకృతిని విలాసవస్తువు వలె కాక మాతృమూర్తి వలె చూడవలయును

ప్రకృతిని తల్లి వలె గాక ఒక విలాసవస్తువువలె చూచి మనము దానికి ఎంతటి ఊహించని పరిస్థితిని తెచ్చామంటే ప్రకృతి వైపరిత్యములు మనకు ఏ క్షణంలో సంభవించునో తెలియదు. ఇది ఒక బాధాకరమైన పరిస్థితి. ప్రపంచ వాతావరణం త్వరితగతిని మారుచున్నది. దీనికి కారణము స్వయంగా మనమే! పెద్ద పెద్ద భవంతులను, ఎత్తైన అనేక అంతుస్థుల ఆకాశహర్మ్యములను నిర్మించి పట్టణముల విస్తీర్ణమును పెంచి, గ్రామములను సైతము పట్టణములుగా మార్చు ప్రయత్నము జరుగుచున్నది. నీరు, విద్యుత్తుల వంటి సామాన్యావసరములకు నోచుకొనని ప్రదేశములని కూడా పట్టణములుగా మార్చినచో, కల్మషము, కాలుష్యము మఱియు మురికికాలువలతో కూడిన మహానగరముల సంఖ్య పెరుగుచునే యుండును. విద్యుత్తు లేని చోట ఉద్యోగీకరణము ఎటుల వృద్ధియగును? దీనివలన భూమి ఉష్ణోగ్రత మరింత పెరుగును. మధ్యతరగతి వర్గమున నడమంత్రపుసిరి వలన విలాసవస్తువుల వాడుక అధికమైనది. కానీ వారి జీవనములో అసంతృప్తి, ఒత్తిడి, సంక్షోభము పెరుగుచూ కానవచ్చుచున్నది. ఇటువంటి ప్రగతి, సమృద్ధి ఎందులకు?

## పెరుగుతున్న చెత్తకుప్పలు మఱియు తరుగుతున్న ప్రకృతి సంపదలు

మన ఇళ్ళలో వస్తువులను తయారుచేయుటకై అనేక చెట్లను నఱికి కొండలనూ, గుట్టలనూ హరితహీనము గావించుచున్నారు. వాటిపై విహరించుట ఈనాడు సుఖదాయకము కాదు. వనమూలికలు-ఔషధములు క్రమేణా లుప్తమైపోతున్నవి. ప్లాస్టిక్, పాలిథిన్ సంచుల చెత్తకుప్పలు గుట్టలు-గుట్టలుగా మనకు స్వాగతమిచ్చును. మన దేశ ప్రస్తుత సమస్య యైన జనాభా పెరుగుదలతో పాటు పెరుగుచున్న పట్టణీకరణము, కల్మషము, చెత్తకుప్పలు మనపాలిట ఒక శాపమైనవి. గ్రామముల సమన్వయత, సౌందర్యము, సహజ వాతావరణము నశించిపోయినది. వ్యవసాయ ప్రధాన దేశముగా ప్రసిద్ధి చెందిన మన దేశ భూమి క్రమముగా నిస్సారమై, నశించుచున్నది. ఈనాడు మనము మేలుకొననిచో భావితరములకు ఎటువంటి భూమిని మిగిల్చెదమో తలుచుకొనినచో హృదయము బాధతో, భయముతో కంపించును. ఈ ప్రశ్న మనందరి ముందు వున్నది.'

## నీరు లేకపోతే జగమంతా శూన్యము

మనము ఎదుర్కొనుచున్న సమస్యలలో అతి పెద్ద సమస్య నీటి కొఱత. నీరు లేనిచో జీవించుట ఎటుల? ఎండిపోయిన బావులతో, కాలుష్యభరితమైన నదులతో, తరుగుచున్న సెలయేళ్ళతో భూగర్భ నీటిమట్టము రోజురోజుకి తరిగిపోవుచున్నది. ఇదికాక నీటి దుబారా మరో సమస్య. నీటి సంరక్షణ, వర్షపునీటితో వ్యవసాయము, విద్యుత్తు ఆదా చేయుట మొదలగునవి అలవరచుకొననిచో మన ప్రతి అడుగు భూమి వినాశనమునకు దారితీయును.

## మనమందరము కలసి ముందుకు సాగుదాము

అఖండజ్యోతి పరివారము, యుగ నిర్మాణ యోజనా, అఖిల విశ్వ గాయత్రీ పరివారము కలిసి ''జన జాగరూకత అభియాన్'' ను యుద్ధప్రాతిపదికపై నడుపవలెను. సంపూర్ణ దేశమునందు వర్షంయొక్క నీటిని నిలువ చేయుట, వృక్షములు నాటుట వంటి కార్యక్రమములను చేపట్టి పర్యావరణ పరిరక్షణ చేయవలెను. వృక్షములలో ఔషధములు వుండి, బహుద్దేశ్య సాధనకూ, భూమి యొక్క తరుగుదల నాపుటకూ అందరికి పనికొచ్చు వృక్షములు నాటుట శ్రేష్ఠమైన పని. వాటిని నాటుటయే కాక, మన పిల్లల వలె వాటిని పెంచి పెద్దచేయు బాధ్యతను స్వీకరించవలయును. జన్మదినము, వివాహదినము, పితృదినము మఱియు రక్షాబంధనముల సందర్భముగా 'వృక్షారోపణ' నను ఉద్ధృతము జేయు ఒక కార్యక్రమమును, మఱోటి యైన వృక్షములను కాపాడుట అను కార్యమునూ చేపట్టవలెను. ఇంటియందు వాడుకలో నీటి వృధాను తొలగించినచో నదుల, బావుల, సెలయేళ్ళ నీటిమట్టము పెరిగి నీటి సమస్య కొంతవరకూ తీరగలదు.

## "పర్యావరణ సంరక్షణ" చేద్దాం

పర్యావరణసంరక్షణతోపాటుగా వనభక్షణకు వ్యతిరేక కార్యక్రమములను మనము చేపట్టవలయును మఱియు ''చిప్కో'' వలనే గాంధీయవాదీ ఉద్యమమును త్వరితగతిన అభివృద్ధి జేయవలయును. ప్రతీ యువతీ, యువకునకు శిక్షణ నిచ్చి భూమిపై రాబోవు సమస్యలను ఎదుర్కొనుటకు సిద్ధముగా తయారు చేయవలయును. అట్టి సమస్యలను ఆదిలోనే త్రుంచివేయు సామర్థ్యమును పెంపొందించవలయును. పూజ,

ఉపాసనలు అవసరమే అయినా అంతకన్నా ముఖ్యమైనది, భూమి యొక్క పతనమును, నాశనమును ఆపి, దానిని రక్షించుట. సహజవనరుల దుబారా వాడుక తగ్గించి వసుధను విపత్తుల నుంచి కాపాడు కార్యక్రమములో బాధ్యతాయుత పాత్రను పోషించుటకు అందరూ ముందుకు రావలయును.

## చేయవలసిన కొన్ని ప్రయత్నములు

పెరుగుతున్న కల్మషము, కాలుష్యము మఱియు చెత్త వంటి సమస్యల నివారణ విషయములో అన్ని దేశములు తమ తమ వంతు ప్రయత్నములను చేయుచున్నవి. ధనిక దేశములు ఖర్చుతో కూడిన పద్ధతులను అవలంబించినాయి. దానిని అనుకరించుటకు మనకు సాధ్యపడకపోయిననూ కనీసము ఒక ప్రైవేటు సంస్థను స్థాపించి దాని ముఖ్య లక్ష్యముగా చెత్తను రెండు లేక మూడు భాగములుగా విభజించి తొలగించుట మరియు "డిగ్రేడబుల్" మఱియు "నాన్-డిగ్రేడబుల్" మరియు ఇతర ఈవిధమైన విభాగాలుగా చేసి విభజించి విసర్జించు ఒక తంత్రమును ప్రవేశపెట్టవలెను. దీనివలన రీసైక్లింగ్‌నకు ప్లాస్టిక్, పాలిథిన్‌ను వేరుచేసి కంపోస్ట్, ఆర్గానిక్ వ్యవసాయంలో పనికివచ్చు వ్యవసాయ ఎరువుల నిర్మాణము ఆ చెత్తతో చేయవచ్చును. దీనితో పొలములో బంగారం లాంటి పంటను పొందవచ్చును. మనము పాలిథిన్, ప్లాస్టిక్ సంచులను ఇతర అనేక వస్తువులను ఎక్కడపడితే అక్కడ విసిరేస్తున్నాము. ఈ మానసికస్థితి గనుక మారినట్లయితే రాబోవు 4 సంవత్సరములలో భారతభూమి స్వరూపము మార్పుచెంది కనిపించును. ప్రైవేట్ "ఆపదావాహిని" సంస్థలు ఈ పనిని విజయవంతముగా చేయడం కనిపిస్తున్నది.

## మన నదులు తిరిగి పవిత్రము కావాలి

గంగా, యమునా, బేత్వా, చంబల్ మఱియు కేన్, గోమతి, కృష్ణా, కావేరీ మొదలగు నదుల కాలుష్య వ్యాప్తిని నిరోధించుట అతి ముఖ్యమైనది. లేనిచో జీవమొసగు పుణ్యనదులు మురికికాలువలుగా తయారగును. ప్రభుత్వ సహాయమునకై వేచియుండి ఆలశ్యము గావింపక త్వరగా కాలుష్య నివారణా "భగీరథ" కార్యక్రమమును మొదలిడి, కర్మాగార రసాయనములతోనూ, క్రుళ్ళిన చెత్త-చెదారముతోనూ నదులలో కలియు కలుషితమైన పిల్లకాలువల విషయములో కూడా జాగ్రత్తచర్యలు తీసుకొనవలయును.

## సూర్య సాధన ద్వారా ప్రకృతి కవచ ప్రతిష్ఠాపన

సూర్యుడు మన ఆరాధ్య దైవము. ప్రాణరక్షణ జేయు గాయత్రీ కూడా సవితకు ప్రతిరూపమే! మనందరి ప్రాణములకు-ప్రేరణలకు మూలము కూడ సవితయే. సవితయే సూర్యుడు. పర్యావరణ శుద్ధికై, మొదట సూర్యుని ఆగ్రహమును శాంతింపజేసి, పెరుగుతున్న సూర్యకళంకములను తగ్గించి, అక్కడినుండి మిఱుమిట్లు గొల్పుతు వచ్చే సూర్యకిరణములను మధువిద్యా రూపంలో సముచితంగా పానము చేయు ప్రయత్నమును మనమందరము చేయగలము. "ఓజోనోస్ఫియర్" పలుచబడుట వలన ప్రచండ సూర్యశక్తి కిరణములకి గుఱిగుచున్నాము. సూర్యుడు ఈ జగతికి ఆత్మ వంటివాడు. సూర్యుని ఆగ్రహమునకు, ప్రకృతి యొక్క నిరసన జోడైనది. అయినోస్ఫియర్ పలుచబడుట ఒక కారణమైనా, ఆధ్యాత్మిక స్థాయీ ప్రయత్నము చేస్తూ, సౌరశక్తి సందోహమును మనమందరము ఆధ్యాత్మిక తేజస్సు రూపంలో గాయత్రీ సాధనతో చేయాలి. సూర్య భగవానుడు మనలను మనం చేసిన పాపములనుండి క్షమిస్తున్నాడు మరియు క్రమేణా మనయొక్క రక్షణ

కొరకు తయారుచేయబడిన కవచమును సుదృఢము చేసి ప్రసారితమగుచున్న అవాంఛిత ప్రభావములనుండి మనలను రక్షిస్తున్నాడు అను భావనతో సూర్యభగవానుని ప్రార్థించాలి. సూర్యశక్తి అతిమానసిక జ్యోతి వలె సద్బుద్ధితో కూడిన ఆలోచనలు ప్రసాదించుచున్నది. ఈ క్రమము రాబోవు పదునాలుగు సంవత్సరముల వరకూ నిరవధికముగా సాంప్రదాయముల, ధర్మముల భేదము గానక నడుపగలిగినచో నిశ్చయముగా ప్రకృతి ప్రకోపమును శాంతింపజేసి, వ్యతిరేకతను సానుకూలముగా సక్రమమునకై మరల్చవచ్చును.

## యువకులకు భావపూరిత ఆహ్వానము

యువశక్తికి ఒక నివేదన ! మీరందరూ "పర్యావరణవాహిని" "ఆపదాప్రబంధన్ వాహిని" కార్యక్రమములో పాల్గొని శిక్షణను పొందవలయును. గాయత్రీ పరివార ప్రతి యువ సమ్మేళనా సందర్భము నందునూ ఈ విషయమును గురించి విస్తారముగా తెలియజేయబడుచున్నది. యువశక్తి విశ్వమంతటిని, భరతభూమిని విపత్తుల నుండి, ఆపదల నుండి కాపాడగలదు. భూమిపై సస్యశ్యామలమైన శాలువాలను కప్పగలదు మఱియు పర్యావరణ సంతులనను తిరిగి తీసుకుని రాగలదు.

## 7. విద్యావ్యాప్తికై జరుగు ఆలోచనాక్రాంతి యుగపరివర్తన జరుపును

ఆలోచనాశక్తి చాలా ప్రబలమైనదని అంగీకరించబడినది. ప్రతి క్రాంతికీ వెన్నెముక శక్తివంతమైన ఆలోచనయే. సామ్యవాదము, సమాజవాదము, నాజీవాదము మఱియు కార్ల్‌మార్క్స్, రూసో, హిట్లర్ల సిద్ధాంతము లన్నింటి వ్యాప్తి కేవలము ఆలోచనా ప్రతిపాదన వలననే జరిగినది. నీత్సీ కూడా నాస్తికవాద ఆలోచనా విధానమును సాహిత్యము ద్వారా ప్రజలకు అందజేసినాడు. ఆలోచనతో క్రాంతి సంభవము. అది కాల ఒరవడిని మార్చివేయును. ఈనాడు పైన చెప్పిన ఏ సిద్ధాంతమునైననూ, వాదమునైననూ ప్రజల హృదయములలో చాలాకాలం నిలుపలేకపోవుటకు కారణము వాటి ప్రతిపాదన నైతికత, ఆధ్యాత్మికతల ఆధారముగా జరుగకపోవుటయే. అధాత్మ ప్రధాన ఆలోచనలు తమ యొక్క ప్రభావములను తప్పక చూపించితీరుతాయి. అట్టి ఆలోచనలకు మూల కారణమైన వ్యక్తి మౌనముగా యుండిననూ, తన లేఖిని నడుస్తున్నను లేక కఠోర తపస్సు యందు మునిగి యున్ననూ, అతని సిద్ధాంతములు తలుపులను బ్రద్దలుకొట్టుకొని బయటికొచ్చి ఒక క్రాంతిని తీసికొని రాగలవు. శ్రీ అరవింద మహర్షులు పాండిచ్చేరి చేరిన పిదప ఎక్కువగా జనసంపర్కము లోనికి రాలేదు. చివరి 25 సంవత్సరములలో వారిని కలిసిన వారిని వ్రేళ్ళపై లెక్కించవచ్చును. అయినప్పటికీ వారి క్రాంతికారి చేతన జనమానసములపై అమిత ప్రభావము చూపినది. వారి ఆలోచనల, సిద్ధాంతముల ప్రసక్తి ఈ 21 వ శతాబ్ది యొక్క ఈ పుణ్యవేళలో కూడా 1950 వ సంవత్సరములో వారి అంతిమయాత్ర సమయంలో జరిగినంత విస్తృతముగా జరుగుచున్నది.

### ఒక భాగీరథ పురుషార్థము

పరమపూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యులవారు తమ జీవిత మంతా ఎన్నియో క్రాంతికారీ సాహిత్య రచనలనూ, కఠోర తపస్సులనూ చేసినారు. తమ అమృతవాణిచే లక్షలమంది మస్తిష్కమును మథించినారు. ఆఖరి 7 సంవత్సరములు వారు కూడా మౌనసాధనలో నిమగ్నమైనారు. ఎక్కువ సమయమును ప్రజలతో గడుపలేదు. వారి సూక్ష్మీకరణ సాధన మెల్లిమెల్లిగా ఉద్ధృత రూపమును దాల్చినది. సావిత్రీ సాధనయూ బలపడసాగినది. దాని ఫలితముగా దేవ సంస్కృతి దిగ్విజయమునకు శ్రీకారము చుట్టబడినది. వారి ఆలోచనలు లక్షల, కోట్లమందికి చేరి వారిని ప్రభావితము చేసినాయి. మరియు (అందు ఎంతోమంది గురువుగారి దర్శన భాగ్యమునకు నోచుకోలేదు) వారి శిష్యుల సంఖ్య కోట్లు దాటినది. మఱియు వారి హిమాలయముల వంటి జీవనసారము 'క్రాంతిధర్మీ సాహిత్య' బీజరూపములో ప్రస్ఫుటితమైనది. ఈ 30 పుస్తకములను చదివిన ప్రతి పాఠకుడు తన ఆలోచనాసరళిని తీర్చిదిద్దుకొని ధన్యుడైనాడు. జీవితములోని ప్రతి విషయములోని విజ్ఞానమును లోతుగా అర్థము చేసికొని, వారు ఈ పుస్తకమాలను ఒక ఉపనిషత్తు శైలిలో రచించినారు, దీనితో ఒక పెద్ద వర్గము ప్రభావితమైనది.

### ఈనాటి ముఖ్య ఆవశ్యకత

ఆలోచనాసరళిలో మార్పు ఈనాటి ముఖ్య ఆవశ్యకత. గురుసత్తా యొక్క ఆలోచనలను విభిన్న భాషలలోకి అనువదించి ప్రజలందరికి అందుబాటులోనికి తీసుకురాగలిగిన ప్రయత్నముతో అది సాధ్యమగును.

ఈ మహత్తర ఆలోచనలను సంస్కృతి జ్ఞానపరీక్షలందునూ, విశ్వవిద్యాలయములందను-మహావిద్యాలయము లందునూ పాఠ్యక్రమములో సమ్మిళితము చేసి పూర్తి శిక్షా నీతికి ఒక క్రొత్త దిశను ఆపాదించవలయును. ఈ ప్రయత్నము ఆరంభించబడినది. చిన్నచిన్న 32 పుస్తకములను మరియు 40 పుటలుగల ఈ పుస్తకములను, 22 మరియు 18 ఈవిధంగా 40 పుస్తకములుగా పొందుపరచిన సెట్‌ను క్రాంతిధర్మీ సాహిత్యముతోపాటు, గాయత్రీ-యజ్ఞం-జీవన సాధన-మిషన్ ఒక ఉద్యమం వంటి పుస్తకములతో కలిపి ఒక 'పుస్తకమాల' ను తయారుచేయడమైనది. వాటిని విద్యాలయము-మహావిద్యాలయములకు చేర్చుటకై ప్రయత్నము మొదలైనది. 'రాష్ట్ర గౌరవము' అను పుస్తకము ఉత్తరప్రదేశ్ రాష్ట్రములో (బియే రెండవ సంవత్సర) పాఠ్యాంశముగా స్వీకరించడమైనది. పూజ్య గురుదేవుల పుస్తకములలో నుంచి జీవనకళ, యోగము మఱియు ఆరోగ్యము, వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదము, జీవన సమస్య-సమాధానములు అను అంశములు ప్రధానంగా గల పుస్తకములను పరిశోధించి, వాటిని ప్రాంతీయ పాఠ్యాంశములుగా చేర్చుట అను కష్టమైన ప్రయత్నములు జరుగుచున్నవి. అఖండజ్యోతి మరియు యుగనిర్మాణ యోజన పత్రికలను కూడ సద్విచారములను యువకులకు అందునటుల, అన్ని విశ్వవిద్యాలయములకూ, విద్యాలయములకు, మహావిద్యాలయములకూ పంపు భగీరథ ప్రణాళిక ఆరంభించబడుచున్నది. మనము కనుక కనీసము 10 శాతము (5కోట్లు) యువశక్తికి వీటిని చేర్చగలిగితే, ఆ దేవమానవుల సహాయముతో సమస్త ప్రజానీకమును మార్చవచ్చును.

## పుస్తక ప్రదర్శనశాలల సఫలత

విద్యావ్యాప్తి యుగము యొక్క ముఖ్య ఆవశ్యకత, చానల్ నెట్‌వర్క్ ద్వారా మనోరంజన కార్యక్రమముల చెడుసంస్కృతి, ఉపభోక్తములతో పాటుగా ఈ యుగంలో కూడ విలువైన శ్రేష్ఠసాహిత్యమునకూ ఇంకా ఆదరణ యున్నది. విద్యావ్యాప్తి, సాహిత్యమండలుల సంఖ్య పెరుగుటయే దీనికి నిదర్శనము. గాయత్రీ తపోభూమి, అఖండజ్యోతి సంస్థానము మఱియు శాంతికుంజ్ వాని ద్వారా సామూహిక సహాయముతో వాడవాడలా, పట్టణములలో పుస్తక ప్రదర్శనల సఫలీకృత ఏర్పాట్ల క్రమము ప్రణాళికాబద్ధమైనది. ఆగ్రా, మథురలలో ప్రదర్శన తరువాత అనేక ప్రదేశములలో ప్రదర్శనశాలలు విజయవంతమైనవి. ఆశించిన సంఖ్య కన్నా ఎక్కువ మంది పాఠకులు-దర్శకులు ఇక్కడికి వచ్చి తమ తమ అభిరుచుల ననుసరించి పుస్తకములను తీసికెళ్ళిరి. ఎక్కువ ధరకు కొనలేనివారు సాహిత్యమును చూచి, తిరిగి ఈసారి వచ్చినప్పుడు కొనవలెనని నిర్ణయించుకొని వెళ్ళిరి. ఈ ప్రదర్శనశాలలకు అధిక ప్రాచుర్యము లభించుటయే గాక, మరిన్ని స్థలములలో తిరిగి ఏర్పాట్లు చేయవలసినది అనే తమ కోరికను అనేకులు తెలియజేసినారు. చదివిన, చూచిన వారందరూ ప్రభావితులైనారు. ఈ శ్రేష్ఠమైన ఆలోచనల స్రవంతి విస్తారమునకు పుస్తక ప్రదర్శనశాలలు సరైన మాధ్యమములు.

## వివిధ భాషలలో సాహిత్య ప్రచురణ

ఈ కార్యక్రమమునకు చాలా అడ్డంకులు గలవు. పరమపూజ్య గురుదేవులు వ్రాసిన అగణిత లేఖనములను వివిధ భాషలలోకి అనువదించుటకు కావలసిన సమయమును, అనువాదకులను లెక్కించుట ఊహకందని విషయము. మఱియు అట్టి మహత్తర కార్యము సఫలీకృతమగుటకు సంవత్సరములు పట్టవచ్చును. 7 ఖండముల వాఙ్మయముల సారాంశము ప్రజలకు ఇంకా అందనేలేదు. గురుదేవుల బహు వ్రాతప్రతులు ఇంకనూ పుస్తక రూపము దాల్చలేదు. అంతియేగాక ఈ మహాగ్రంథముల, సంపుటముల

అనువాదము కనీసము భారతదేశ ప్రముఖ12 భాషలలో, ఆంగ్లముతోపాటు ముఖ్య విదేశీయ 8 భాషలలోను, భారతదేశపు విభిన్న భాషలలోనూ, కొండప్రాంత భాషలలోనూ, దేవనాగరీ లిపిలోనూ చేయవలసి వున్నది. దీనికై వివిధ భాషాప్రవీణులైన అనువాదకులకై అన్వేషణ జరుగుచున్నది. అనువాదకులు అనేకులు లభించినప్పటికీ అందు గురుదేవుల భావానువాదమును చేయగలవారు చాలా తక్కువ. అనువాదకులు గురుదేవుల హిందీ సాహిత్యముతో ఆత్మానుభూతినీ మఱియు భావసంవేదననూ చెందిన స్థాయి గలవారై వుండి, వారు తిరిగి వేరు భాషలలో అనువదించుటకు సమర్థులై యుండవలయును. దీనికై వేల సంఖ్యలో సమయదాతలు, అనువాదకులు అవసరము. ప్రచురణకు, వ్యాప్తికి కాగల ఖర్చుల నిమిత్తము, శాంతికుంజ్‌లో 'శ్రీ వేదమాత గాయత్రీ ట్రస్ట్' లో భాగముగా ఒక 'భాషాంతర ప్రకాశన నిధి' ని స్థాపించినారు. విద్యావ్యాప్తి పుణ్యము నాశించువారు తమ అనుదానమును పంపవచ్చును. (ఆదాయపన్ను మినహాయింపు కలదు.) మఱియు అట్టి ధనము కేవలము పుస్తకముల ప్రచురణ, వాటి వ్యాప్తికై మాత్రమే వెచ్చింపబడును.

## దైవిక సంపదలు ఇనుమడించవలయును

దేవ సంస్కృతి యొక్క వ్యాప్తి ఎప్పుడు సంభవ మంటే, కేవలము దానియొక్క నిర్ధారణలు, అనుకరణ ప్రసాదిత సుసంస్కారము, సంతోషము, సమృద్ధి తదితర లాభముల లబ్ధి సమాజమునకు అర్థమై, వాటిని పొందినపుడు మాత్రమే సాధ్యమగును. భగవద్గీతలో అసుర, దైవిక సంపదల (దైవాసురసంపద్విభాగయోగము-16) వర్ణన కలదు. ఈనాటి ఆధునిక భౌతికవాదీ జీవనమున అసురసంపద పెరిగిపోవుచున్నది. కపటము, పైపై మెఱుగులతో సమాజము, ప్రపంచము దిగజారిపోవుచున్నవి. దైవికసంపదలను జీవనములో అలవరచుకొను ప్రామాణికతను మనము అందించి, వారిని ప్రభావితులను చేయనిచో, అందరికి కనిపించునది, చూడబడుచున్నది మాత్రమే సత్య మని, వాస్తవ మని తలచెదరు. దైవికసంపదలను నిత్యజీవనక్రమములో దింపుకొనుట ఈ యుగంలో కూడా సాధ్యము. అలా ఆచరించినవారి జీవనములో శాంతి, ప్రగతి, సుఖము, సమృద్ధి మొదలగు అపార అమృతధారలు విరివిగా కుఱిసినవి. అందరూ కాకపోయినా, ఒక పెద్ద వర్గమువారు గాయత్రీ పరివార స్థాపకుల జీవన దర్శనముచే ప్రభావితులై ఆ దైవిక గుణములను జీవితంలో ఆచరణలోపెట్టి ఈనాడు సుఖముగా, సంస్కారవంతులుగా జీవించుచున్నారు. రోదించువారిని, కోరికల వలయములో చిక్కిన వారి ఆర్తనాదములను, అస్తవ్యస్థంగా జీవించువారిని ప్రతి ప్రాంతములోనూ చూడవచ్చును. వీరు వేర్వేరు తీర్థములలో, క్షేత్రములలో అనేకమంది స్వాముల, బాబాల, దేవతల నాశ్రయించి, కొలిచి, అక్కడ దోషము లున్నవని తుదకు వారినే తూలనాడి తమను మరింత దౌర్భాగ్యులుగా చిత్రించుకొని దుఃఖింతురు. కానీ దేవ సంస్కృతి జ్ఞాన చేతనా వ్యాప్తి ప్రదేశములలో సర్వతోముఖ ప్రగతి, ప్రసన్నత, సంపదలతో కూడిన సమున్నతులను దివ్యజ్యోతుల రూపంలో చూడవచ్చును. మనము అట్టి దీపకాంతులతో దేశమంతటా, ప్రపంచమంతటా దీపావళిని జరుపుకొనవలయును. త్వరలోనే మంచితనము ఒక అంటువ్యాధి వలె నలుదిశలా వ్యాపించుట మన మందరమూ చూడగలము. ఇప్పటివరకు ఇలానే జరిగినది, ఇకముందుకూడ శ్రేష్ఠతయే సమాజంలో ప్రముఖ స్థానమును కలిగివుండునని, అది తథ్యమని అందరూ నమ్మవలయును.

## వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదమే జీవించియుండును

విద్యావ్యాప్తి ఉద్యమము ద్వారా మనము ప్రజలకు సరైన మార్గదర్శనము నివ్వగలము. శిక్ష మరియు విద్యల సమ్మేళనముతో ప్రజల జీవనము పరిపూర్ణ మగును. శిక్ష - భౌతికమయితే, విద్య - ఆత్మికము. ఈ రెండింటి సమన్వయ ఆధారముగానే శిక్షానీతి ఆధారమును రూపొందించవలయును. అదియే సమాజ-దేశ ప్రగతిని సాధించగలదు. విజ్ఞానము యొక్క చరమతర వికాసమును గురించి మాట్లాడితే ప్రయోగముల శృంఖల కొనసాగాలి మరియు దానితోపాటు ఆధ్యాత్మిక విలువలను మానసములో ప్రతిష్ఠించవలయును. విజ్ఞానమునకు బుద్ధివాదమే గాక సరస సంవేదనలకై ఆధ్యాత్మిక సమావేశము కూడా చాలా అవసరము. గ్రుడ్డిపరుగులు తీయుచున్న విజ్ఞానమునకు మార్గము చూపు ఆధ్యాత్మికత అనే అంకుశము అవసరము. నీతి, నియమము, మర్యాద మఱియు భావసంవేదనల నామమే ఆధ్యాత్మికము. కర్మకాండ ప్రధాన ధర్మం యొక్క కళేవరము మాత్రమే ఈనాడు కేవలము నీడ వలె కనిపించుచున్నది. అందు ఆధ్యాత్మికత కొరవడినది. విజ్ఞానము యొక్క తర్కము, తథ్యము, ప్రామాణికతల భాషను అలవరచుకొని మనము ఆధ్యాత్మిక తంత్రమునకు కూడ వన్నె తేవలయును. వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదమే అన్ని ధర్మములను కలుపు వంతెన. అది 21 వ శతాబ్దపు దర్శనము నిచ్చును. ఈ విషయమును పాఠములలో-పారాయణలలో, శిక్షణను విద్యావిస్తార ప్రణాళిక అంతర్గతముగా మనము ముందు మన విద్యార్థుల హృదయాంగనములలో పదిలపరచుటకు, ఆ తర్వాత పాఠ్యాంశములలో సమావేశపరచు ప్రణాళిక కలదు. అది జరిగిననాడు అనేక ప్రశంసనీయ పరిణామములను గాంచగలము.

జగత్తు యందు పరివర్తన జరుగుతున్న మహాక్షణము లివి. రాబోవు 3 సంవత్సరములలో దేశము నలుమూలలలోనూ శిక్షితులనే గాక విద్యావంతులను తయారుచేయుటకై శ్రమించవలయును. ఇదే ఈ సమయ యుగధర్మము. దీనికొరకై ఉచ్చతమ పురుషార్థము చేయవలయును.

## 8. లోకరంజనముచే లోకకళ్యాణ క్రాంతి జరిగితీరుతుంది

### పూజ్య గురుదేవులు కళలకు ప్రాధ్యానత నిచ్చారు

పరమపూజ్య గురుదేవుల సమగ్రజీవితము లోకశిక్షణకు సమర్పించబడినది. వారు స్వయంగా ఒక సజీవ పుస్తకము వలె మనందరి మధ్యన జీవించినారు. ఆయన ఆలోచనలలో నిరంతరము మంథన జరుగుతూ వుండేది. సమయానుసారముగా ఆయన వాక్కు అనే మాధ్యమంతో ప్రవచనములు మరియు లేఖినియొక్క మాధ్యమంతో అది అఖండజ్యోతి, యుగనిర్మాణ యోజనా పత్రికలలో ప్రచురితమయ్యేది. 'ఎక్కడైతే శిక్షను లోకోపయోగము గావించి, తన ఈ భరతవర్షమును సంపూర్ణ అక్షరాస్యతతో, స్వశక్త స్వావలంబిని గావించవలెనో అక్కడ కళలకు కూడా అత్యంత ప్రాధాన్యత నివ్వవలసినది' అని తమ ఆవేదనను వ్యక్తము చేసినారు. కళల ప్రాముఖ్యతను తెలుపుతూ 'కళల ప్రభావము మానవులపై మాత్రమే వుండును, అందు భావనలను, సంవేదనలను కలిగించు, ఆలోచనాసరళిని సరిచేయు, సత్ప్రవృత్తులను అలవరచు, అభిరుచులకి దిశనొసగు అద్భుత శక్తి కలదు' అని నొక్కివక్కాణించారు. సంగీతము, గానము, అభినయము మఱియు చిత్రలేఖనము, సాహిత్యము, కవితల వంటి లలితకళల రూపములలో కళావికాసము జరుగును. వీటియందు మనోరంజనము, సౌందర్య ప్రవాహము, ఉల్లాసముల వంటి ఎన్ని తత్త్వములు గలవో తెలియదు. ఆ తత్త్వములు మానవత్వమును సమ్మోహితపరిచి సరిదిద్దుటతో ఆధ్యాత్మిక సామర్థ్యము సిద్ధించును. దేశముల, సంస్కృతుల ప్రగతికి, పతనమునకు కారణము కళాకారులే. వ్యక్తిని, సమాజమును పతనోన్ముఖంగా మార్చుటకు, వున్నత శిఖరములకు చేర్చుటకూ కళ ఒకసారి అమృతము వలె, మరోసారి విషము వలె ప్రభావము చూపించును. శిక్షను మించిన సామర్థ్యము కళ యందు కలదు. కళ తన ప్రభావము వెనువెంటనే చూపును. లోహమును కరిగించి దాన్ని పనికొచ్చే పదార్థంగా మార్చే అగ్ని వలె వ్యక్తి యొక్క మనోవృత్తుల రూపాంతరము గరుపు శక్తి కళలకు గలదు.

### గత ఇరువది సంవత్సరములలో జనించిన చెడుసంస్కృతి

ఈ విషయములు గురుదేవుల 'వీడ్కోలు సమయము' (1969-1971) యందలి సంపాదకీయము నుండి గ్రహించినవి. పరమపూజ్య గురుదేవుల సమయములో (1990 వరకు) వీడియో విజ్ఞానము మాత్రమే ప్రబలముగా వ్యాపించినది. కానీ తరువాత సమయంలో కేబుల్, డి.వి.డి., డి.టి.ఎచ్ వంటి నూతన సాంకేతిక పరికరముల క్రాంతి వచ్చినది గత 16-17 సంవత్సరములుగా చెడుసంస్కృతి ఎంత వేగంతో పెరిగిందంటే, అశ్లీల మనే విషము ఏవిధంగా వ్యాపించినదంటే, వాటిమీద ఆలోచనాపరుల వర్గం కూడా తమ ఆలోచనా, ఆవేదనా, నిరాశను వ్యక్తము చేయకపోవుట ప్రమాద పరిస్థితులకి చిహ్నము. సమాజ నైతికపతనమునకు అందరూ పరోక్షముగా బాధ్యులే. ఎందుకనగా మనము విరోధించుటకు ప్రయత్నము చేయుటలేదు. పరమపూజ్య గురుదేవుల 'లోకరంజనముచే లోకమంగళము' అను పిలుపును, నివేదననూ త్వరగా కార్యరూపంలోకి తేవలయును మఱియు దేశాభివృద్ధికి పాటుపడవలయును.

## సినిమా ఒక సమ్మోహన, కుచ్ఛిత, వికృత స్వభావములను ప్రజ్వలింపజేయు ప్రసారమాధ్యమము

గురుదేవులు సినిమా గురించి తమ అభిప్రాయమును ఇలా తెలిపినారు. సినిమారంగము ఈ యుగములో ఒక క్రొత్త 'గారడి' వలె వచ్చినది. అది కోమల స్వభావులైన యువకులను తన సమ్మోహనా శక్తితో గుప్పిటిలో బంధించినది. సంగీతసమ్మేళనములు, కవిసమ్మేళనములు, అభినయము మఱియు నృత్యము, నాటకము మొదలగు రంగములు కుదింపబడి చివరకు మరణాసన్నముగా తయారగుచున్నవి. సినిమాలు ఆదర్శవాద ఉత్కృష్టత, సమాజ నిర్మాణము, దాని సమస్యల సమాధానమునకై మఱియు విశ్వశాంతికై తోడ్పడినచో ఆరోగ్యకరమైన మనోరంజనంతోపాటు లోకమంగళ సంభావనలు కూడా జరుగునని ఆశించవచ్చును. కానీ 'మరేకో మారా షామ్ దార్' (చచ్చిన పామును ఇంకా చంపు విధము) వంటి దౌర్భాగ్యము ఇక్కడనూ అవతరించినది. వేయి సంవత్సరముల పరాధీనతకూ, వెనుకబడినతనమునకూ, పదభ్రష్టతకూ గురైన ప్రజలకు ఒక మంచి మార్గదర్శక మగునను ఆశను వమ్ముచేసి చలనచిత్రరంగము సమాజమును తప్పుదోవ పట్టిస్తున్నది. మంచి ఉత్తేజము, ప్రేరణల నిచ్చు ప్రసంగములు నామమాత్రమైననూ కనపడవు. కామము, అశ్లీలము, హింస మఱియు విశృంఖలత, పశుప్రవృత్తులను పెంచు అంశములు, ప్రసంగములు అధికముగా కానవచ్చును. వాటిని ఆనందించు, అభినందించు ప్రజలు ఎటు పయనించుచున్నారో సులభముగానే గ్రహించవచ్చును. దుష్ప్రవృత్తులు ఈ నవతరమును తుఫాను వలె రెచ్చగొట్టుచున్నవి. వీటి ఫలితము అవాంఛనీయ సంఘటనల రూపములో రాబోవు రోజులలో కానవచ్చును. దీనిని మన దౌర్భాగ్యముగా చెప్పవచ్చును. (గురుదేవులు వ్రాసిన పుస్తకములోనిది. 'వాఙ్మయ క్రమసంఖ్య 66, పుట. 4.55) ఈ వ్యాఖ్యానము 1981-82 సంవత్సరము నాటి మాట. దాని తర్వాత 25 సంవత్సరములు గడిచినవి మఱియు చలనచిత్రరంగము ఎచటినుండి ఎచటికి ప్రయాణించినదో అందరికి తెలిసినదే. పరిస్థితి చాలా శోచనీయముగా వున్నది. దేశం మొత్తంమీద చెడుసంస్కృతి గాలి వీస్తున్నది. ఈ దేశ సమస్య 'ఆకలి సమస్య' కాదని'చవకబారు మనోరంజనము' అని అనిపించుటలో అతిశయోక్తి లేదు.

## ఈనాటి ప్రసారమాధ్యమముల క్రొత్త అవతారము

చలనచిత్రరంగం యొక్క రెండవ అవతారమే మల్టిప్లెక్స్, పి.వి.ఆర్. మొదలగువాని రూపంలో వచ్చినది. క్రొత్తగా సంపన్నతను చవిచూచిన భారతదేశము, ధనమును విరివిగా ఖర్చుచేయుట మొదలిడినది, కష్టపడటమే కాక మనోరంజనమునకు కూడా సమయమును కేటాయించుచున్నది. కానీ విలువలేని, చవకబారు వినోద సూత్రములు గల చలనచిత్రములు అన్నిచోట్ల ఆవరించి వున్నవి. అప్పుడప్పుడు మంచి సినిమాలు కూడా వచ్చునను మాట ప్రక్కనుంచినచో, హాలివుడ్, బాలివుడ్ చలనచిత్రరంగములు శృంగార, హింసా ప్రధానమైనవి. అట్టివి కొంతవరకూ సమంజసమని సరిపెట్టుకున్ననూ, ఇప్పుడు హోమ్‌థియేటర్ల ఒరవడి మొదలైనది. ఇంటింటా టి.వి.లు ప్రొజెక్టర్ టి.వి.లలో 15-20 సంవత్సరముల వయస్సు గలిగినవారికై డి.వి.డి. లద్వారా సినిమాలు ఎప్పుడైనా, యేవిధంగానైననూ చూడగలుగు అవకాశము గత 15 సంవత్సరములుగా అందుబాటులోనికి వచ్చినది. వీటి ప్రభావము కోట్లమంది ప్రజలపై పడుచున్నది. చానల్స్ కూడ వందల సంఖ్యలో వచ్చినవి. కేబుల్, డి.టి. ఎచ్ ల ద్వారా ఈనాడు వార్తలలో సహితము అశ్లీలత, ధారావాహికలలో హాస్యనాటకములలో అశ్లీలత, చవకబారు పద్ధతులు అధికమైనవి. ధారావాహికలు కుటుంబమును విచ్ఛిన్నము గావించుచున్నవి. స్త్రీని కేవలము శృంగారమునకు ప్రతిరూపముగా చిత్రీకరించుచున్నారు. ఆమెను దుష్టురాలిగా, నీచురాలిగా

చూపించుచున్నారు. చిన్న చిన్న పిల్లల నృత్య పోటీలలో వారి హావ భావ ప్రకటనలను చూసి తల్లిదండ్రులు గర్వముగా, సంతోషముగా వారిని ప్రోత్సహించుచూ మఱియు పొగుడుతూ ఎలా వుండగలుగుచున్నారు? బాల్యవయస్సులోనే ఈ విధమైన వాతావరణమునకు గురైనవారు యౌవనవయస్కులైన తరువాత మాట ఏమిటి? వీరందరూ సమాజాన్ని ఎచ్చటకు తీసుకునిపోవుచున్నారు

## అన్నియు సమాప్తమైపోవుచున్నవి

రేడియోల స్థానమును ఎఫ్.ఎమ్ లు తీసుకుని రాత్రింబవళ్ళు సినిమాపాటలు, అర్థములేని లొల్లాయి పదముల ప్రసారము చేయుచున్నవి. సినిమా సంగీతము ఈనాడు 'యుగగాన' మయ్యింది. కవిసమ్మేళనములు కూడా హాస్యమునకు ప్రతీకలయి హాస్యాస్పదమగుచున్నవి. అంత్యాక్షరీ, నుక్కడ్ నాటకములు, నృత్య పోటీలు సమయముతోపాటుగా మారిపోయినవి. వాయిద్యముల ధ్వని కర్ణకఠోరముగా తయారైనది. నాటకరంగము కనుమరుగైనది. ఇదేవిధంగా మానవ అంత:కరణను ప్రకటించు కళ అథఃపాతాళమునకు త్రొక్కబడుచున్నచో, భారతీయ ఆదర్శముల పతనోన్ముఖ ప్రవాహమును ఆపువారెవరు?

## దిగజాఱుచున్న చిత్రకళ, ప్రదర్శనల స్థాయి

ఒకప్పుడు ప్రదర్శనలను ఏర్పాటు చేసేవారు, లోకసంగీత గానకచేరీలు కూడా జరిగెడివి. గ్రామ ప్రాంత అభివృద్ధి యోజనలను అందు ప్రకటించుట జరిగెడిది. కానీ ఈనాడు వాటిని ఎవరూ ఆదరించుటలేదు. అవి క్రమంగా కనుమరుగైనవి. మన దేవీ-దేవతల పటములు అపసవ్యమైన ప్రదేశములో వుంచబడుచున్నాయి. మున్ముందు మన దేవతల చిత్రములను కూడా అర్ధనగ్నంగా చిత్రీకరించుదురేమో! అందరూ మత్తులో మునిగి యున్నారేమో అనిపించుచున్నది. మనము కనీసము ఈ రంగములో మన ఆరాధ్యుల గౌరవమును, ప్రతిష్టను తిరిగి పరిచయం చేయవలసివున్నది లేక మనమందరంకూడా మారిపోయినామా? చిత్రకళ ప్రదర్శించబడుతున్న చిత్రకళా ప్రదర్శనశాలల్లో ఎంత అశ్లీలత దాగివున్నదో, నిజమైన కళ ఎన్నిపాళ్ళలో వున్నదో ఎవరైనా ఆలోచనాపరులు, సమాజవాదులు అక్కడికి వెళ్ళి తెలియజేయవచ్చును.

## మనమే అడుగు ముందుకు వేయవలయును

బ్యాంకుల వలనే కళలను కూడా జాతీయకరణము గావించి, శిక్ష మఱియు కళలను లోకనిర్మాణ దిశలలో ప్రయోగించినా ఎంతో మేలు జరుగును. కానీ ప్రభుత్వము నుంచి అట్టి పథకములనూ, చర్యలనూ ఆశించినచో అది జరుగని పని. మనము ప్రజల వివేకాన్ని విశ్వసించవలయును. మఱియు జనాభిప్రాయమును మేలుకొలపవలయును. మనము 'కళలను నీచమైనదిగా గాక - లోకమంగళమునకు, లోకనిర్మాణమునకు' అను నినాదము ఆధారంగా అందరినీ జాగృతము గావించిన, సమాజమును క్రమముగా మార్చవచ్చును. ఈనాటి యువశక్తికి మార్గదర్శనము మఱియు దిశ అవసరము. వారిని ఆదర్శవాదం వైపునకు మలచుటకొరకు టి.వి., చలనచిత్రములు, సత్సాహిత్యము మఱియు చానల్స్ వంటి ప్రసారమాధ్యమములతో మార్చి వున్నతులుగా తీర్చిదిద్దిన, దేశం యొక్క నడవడికను మార్చవచ్చునేమో?

## సృజనాత్మక గీతములు మరియు మార్గదర్శక ప్రదర్శనలు

గాయత్రీ పరివారము ఒక విలక్షణ అభియానమును ప్రారంభించినది. అది ఈనాడు చిన్న స్థాయిలో మొదలైనప్పటికిని త్వరలోనే ప్రాచుర్యమును సంపాదించగలదు. పాటలకు రచనాత్మకమైన దిశనిచ్చి, వాటిని చిత్రీకరించి, ఒక సురుచి విస్తారము లేక వాటి మాధ్యమం ద్వారా ఒక నూతన చేతనను విస్తరింపజేసినాము. దేశ నిర్మాణమును, దేశభక్తిని పెంచు ఆత్మనిర్మాణ ప్రేరణనల నిచ్చు సమారు 500 సృజనాత్మక పాటలను మిషన్ ద్వారా ప్రచురించుట జరిగినది. వీటితోపాటుగా నుక్కడ్ నాటకములను, ఏకపాత్రాభినయములను రచించి భారతదేశ నలుమూలలలో వాటిని అభినయింపజేయు ప్రణాళిక తయారుచేయబడినది. దేశమంతట 'లోకరంజనముతో లోకకళ్యాణము' అను యాత్రను చేయుటకై దేవ సంస్కృతీ విశ్వవిద్యాలయ విద్యార్థినీ, విద్యార్థులు ప్రయాణమైనారు. వీరు అచ్చటి ప్రాంతీయ కళాకారులతో కలిసి వారిని కూడా సృజనాత్మకముగా తయారుజేసి, పరివర్తనా కార్యక్రమమును ఉద్ధృతము చేయగలరు. గాయత్రీ పరివార ప్రదర్శనలను ప్రతి యజ్ఞ యోజనములో, పెద్ద సమ్మేళనములలో, కార్యాలయములలో జరుపుదురు. మఱియు అవి నిశ్చయముగా ప్రశంసలనందుకొనును. ఈ ఉద్యమమును వేగపరచి దేశమంతటా ప్రాంతీయ శాఖల సలహా సహాయములతో వాటిని ప్రవేశపెట్టవలయును. మంచి గాయకులు అచట యుగగానము చేసెదరు. ఆ ప్రదేశములలో సహజంగానే అధిక శ్రోతలుండుటచే మంచితనము అంటురోగము వలె నలుదిశలా వ్యాప్తి చెందగలదు.

## ఈ మహత్వపూర్ణ ఘట్టము అనివార్యము

వీడియో మఱియు సినిమా రంగములలో క్రాంతి కలుగకపోయినచో, 150 వేల కోట్ల (ప్రతి సంవత్సరమూ పదిరెట్లు పెరుగుచున్నది) పెట్టుబడిదారీ విధానమును ఎదుర్కొనుట అసంభవము. ఆదర్శవాదమును పెంచు వీడియో ఫిల్మ్‌లు, డి.వి.డి లు తయారుచేయవలయును. ఆనందమఠ్, షహీద్, ఆనంద్ వంటి చిత్రములను ప్రజలు అనేకమార్లు చూడగలిగినపుడు, సత్ప్రవృత్తిని కేంద్రముగ చేసుకొని తీసిన చిన్న చిన్న చిత్రములను తప్పక ఆదరించటపోవుటకు కారణమేమీ లేదు. వేరు వేరు చానల్స్ ద్వారా జరుగుతున్న ధర్మోపదేశములతో పాటుగా వ్యావహారిక అధ్యాత్మ సూత్రముల, విజ్ఞానమయ గమ్యముల ప్రతిపాదనతోపాటు చిత్రములను చిత్రీకరించగలిగినచో వాటిని చూచువారి సంఖ్య తక్కువగా వుండదు. ఇందు సఫలీకృతుల కథలు, ఎవరు ఎలా మారారో, సమాజములో ఎటుల మార్పు కలిగెనో, ఎటుల కలుగునో విపులముగా చూపవచ్చును. చేయవలసినది, చేయించవలసినది చాలా గలదు. స్లైడ్ ప్రొజెక్టర్లతో ప్రారంభమైననూ ఈనాడు అన్ని విశ్వవిద్యాలయములు చిన్న గ్రామముగా (గ్లోబల్ విలేజ్) కలిసినవి. ఇప్పుడు ప్రజల ప్రజ్ఞను వెలికి తీయుటకు వెనువెంటనే ఒక టి.వి. చానల్ చాలా అవసరము. దీన్ని సహజముగానే అందరూ అనుకరణ చేయుదురు. పెద్ద పెద్ద వ్యాపారస్తులు ఇందు పెట్టుబడి పెట్టుటకై ముందుకు రావలయును. ఈ కార్యము కూడా త్వరలోనే పూర్తియగును. ఇట్టి ఆశయసిద్ధికి గురుసత్తా ఆశీర్వాదము చాలా అవసరము. హిందీలో గానీ, ప్రాంతీయ భాషలలో గానీ చిన్న చిన్న సినిమాలను నిర్మించు యంత్రాంగ తయారీ, దానికి కావలసిన పెట్టుబడి దైవిక కృపచే దొరుకకపోదు. మనము 2011-2012 వ సంవత్సరమునకల్లా ప్రసార, ప్రచారమాధ్యమముల విషయములో క్రాంతిని తీసుకొనిరాగల సామర్థ్యమును కలిగియుండవలెను. దీనిపై భారతదేశ నూతన భవిష్యత్తు, దాని సశక్తత ఆధారపడి యున్నది.

# 9. వ్యసన విముక్తియే సృజనశీలతకు తొలిమెట్టు

## తెలివైనవారి మూర్ఖత

ఈనాడు సమాజముపై నలుదిక్కులనుంచి సంపదల వర్షము కురియుటచే సమృద్ధి కానవచ్చుచున్నది. ప్రజలు కష్టపడుటయే కాక, దేశ-విదేశీ స్థాయిలో 'నాలెడ్జ్ ఎకానమీ' యొక్క చక్రమును త్రిప్పుచున్నారు. జ్ఞానమే మూలకేంద్రముగా మధ్యమ వర్గము క్రమముగా సంపదల సమృద్ధిలో మునిగితేలుచున్నది. ధనికులు మరింత ధనికులై, బీదవారికి ప్రభుత్వ సహాయములు అందక మరింత బీదవారిగా మారుచున్నారు. వారి మధ్య వ్యత్యాసము ఒక తరుగని లోయ వలె పెరుగుచున్నది. నవధనాఢ్య మధ్యవర్గము వలన భారత దేశమునకు తళుకులు, వన్నెల సౌందర్యము చేకూరుట మొదలైనది. కానీ మానవుల దుర్బలతలు అట్టి సమృద్ధిని, వన్నెని కాపాడుకొనగలవా అనునది ప్రశ్నార్థకము? బుద్ధిమంతులము అని అనుకొనువారు దుర్వ్యసనముల మత్తులో తమ గొయ్యిని తామే త్రవ్వుకొని, అకృత్యములు చేయుచూ, అభక్ష్యము లారగిస్తూ, కూడనివి పానము చేయుచూ ఆ బలహీనతలలో కొట్టుకుపోవుచున్నారు.

## చెదపురుగుల వలె గుల్లచేయు వ్యసనములు

కొనుగోలుశక్తి పెరుగుకొలది దుబారాఖర్చులు, దుర్వ్యసనములు యినుమడించినవి. అందు ముఖ్యమైనది ఆత్మహత్యా సదృశమైన దుర్వ్యసనముల-మత్తు పదార్థముల సేవనము. విశేష రూపంతో యువత-యువతరం యొక్క మోజులో స్వయంగా తనని తాను నశింపజేసుకొనుట కూడ. శక్తివంతమైన యువత క్రమముగా వీటి గుప్పిటలో చిక్కి పీల్చి పిప్పి చేయబడుచున్నది. ఈ వ్యసనములు ప్రాణాంతకమే గాక, శరీరమును చెదపురుగుల వలె గుల్లజేసి, క్రమేణా జీవన శక్తిని నశింపజేసి మృత్యుముఖములోనికి నెట్టు మారణాయుధములు. వీటివలన ఆరోగ్య రక్షణకై ఖర్చు అధికమగుటయే కాక దేశ స్థాయిలో కార్యశూరత లోపించిన ఒక సమూహము అంగవిహీనముగా తయారగును. వ్యసనములలో అతి హానికరమైనది పొగాకు. ఏవిధమైన పొగాకు సేవనమైనా ప్రాణాంతకమే. దీనితోపాటు మద్యము, స్మాక్, ఎస్టెసీ, హెరాయిన్, మాన్డ్రెక్స్ లేక ఔషధముల రూపంలో చలామణిలో వున్న ఇతరములైనా ఎంతటి ప్రాణాంతక దుర్వ్యసనములంటే, అవి శరీరాన్ని గుల్లచేసి వదులుతాయి. ఒకచేత సంపాదించినదంతయూ రెండవచేతితో దురలవాట్లకు వెచ్చించినచో పెద్దస్థాయిలో నష్టము కలుగుటతప్ప ఏమి మిగులును?

## దేవాలయములను అపవిత్రము చేయవద్దు

మానవీయ శరీరమే ఒక దేవాలయము. దీనికి సంబంధించి శ్రీమద్భగవద్గీతలో ఇలా చెప్పబడివున్నది. ' ఇది నవద్వారములు గలిగిన ఆధ్యాత్మిక రాజధాని, అందులో పరమాత్మ స్వయంగా విరాజమానమై వుంటాడు -నవద్వారే పురే దేహి అన్నారు అందుకే. జిహ్వాచాపల్యమునకు వశమై అభక్ష్యములైనవాటిని భక్షించుట పవిత్రదేవాలయమును అవమానపరచుటయేగదా! ఇష్టదైవమందిరమున అపవిత్రపదార్థములు నిషేధమైనటులే

శరీరమందిరమును అపవిత్రముగావించు భక్షణను విసర్జించవలయును. స్వయంగా భగవానుడే జీవనశక్తి రూపమున మనయందు నివశించును. మన శరీర నిర్మాత, ఇష్టదైవము యొక్క అంశ మనయందుండిన, అట్టి పరమాత్మతో పరాచికములు అపరాధము కాదా?

పొగాకు ఒక విషపదార్థము. దీనిని కేవలము ఔషధముల తయారీలోనే వుపయోగించెడివారు. పూర్వకాలమున హుక్కా సామాజిక స్థోమతకు, సమృద్ధికి చిహ్నముగా వుండెడిది. అట్టి హుక్కా ఈనాడు క్రొత్త రూపమును దాల్చినది. 'సైబర్ కేఫ్, కాఫీ హౌస్'ల వలె, హుక్కాకేఫ్‌లు వచ్చినవి! పొగాకు నములుట, వాసన జూచుట, దంతములు, చిగుళ్ళపై మలుముట, బీడి, సిగరెట్ రూపంలో ధూమపానం చేయుట, కిళ్ళీల యందు జరదా రూపంలో సేవించుట, గుట్కా మొదలగు అలవాట్లను ప్రతి సమాజమునందు విసర్జించవలయును. ఇవి మానవ దౌర్బల్యములు. వీటికి అలవాటుపడిన ప్రతివొక్కరి శరీరమును వ్యసనములు వశపరచుకొని నష్టపరచి, చివరకు కబళించివేయును. వాటిని సేవించు, విసర్జించు నిర్ణయాత్మకశక్తిని మనము కోల్పోవుటచే మత్తుపదార్థముల తపన అట్టి బాధ్యతను స్వీకరించును. ఈనాడు పాఠశాలకు వెళ్ళు చిన్నచిన్న విద్యార్థులు, నాగరిక రైతులు మఱియు సినీ నాయకులను అనుకరించు యువత, సిగార్‌ని త్రాగుట సమృద్ధి చిహ్నముగా చిత్రీకరించిన కార్పొరేట్ జగతి మఱియు కిళ్ళీ- జరదాలకు అలవాటుపడిన వారందరూ పొగాకునకు బానిసలైనారు. క్యాన్సర్ లాంటి అతి ప్రాణాంతకమైన మరియు అసాధ్యమైన రోగములు పొగాకు త్రాగుటవలననే వస్తున్నాయని అందరకు తెలుసు. ఈ విషయము తెలిసికూడా ప్రజలు ఈ విషమును ఎందుకు త్రాగుతున్నారో అర్థం కావడం లేదు.'ఆరోగ్యమునకు హానికరము' అను చట్ట హెచ్చరిక వీరికి అర్థం కాదా? చట్టవిరుద్ధముగా దీనిని ఏల ప్రకటించరాదు? ఎందుకు ప్రజలు తమ శరీరములను గుల్లగా మార్చు ఈ విషమును విడనాడలేరు? ఎందుకు మేలుకొనరు? ''ప్యాసివ్ స్మోకింగ్'' వలన ఇతరులు కూడా నష్టపోవుచున్నారని ధూమపానము చేయువారు గ్రహించవలయును. క్షణిక ఉత్తేజము యొక్క పరిణామాలు ఎంతటి విషరోగములకు దారితీయునో అందరికీ తెలిసినదే!!

## ప్రపంచ యుద్ధాలలో మరణించినవారి సంఖ్య మద్యపానముచే మరణించినవారి సంఖ్యకన్నా తక్కువ

పొగాకు తరువాత అతి విషపూరితమైనది మద్యము. పరపతి గలవారి విందులలో, డిస్కోటెక్‌లలో జరుగు మద్యపానము ఆ మత్తును అధికము గావించు హెరాఇన్, స్మాక్, చరస్ మఱియు ఇతర నూతన ఆవిష్కరణలు గైకొనుట కూడా ఆరోగ్య నష్ట కారకమేకాక ప్రమాదకరమైనవికూడ. గత 5 సంవత్సరములలో మద్యపాన సేవనము అధికమైనది. భారతదేశం, నైజీరియా, పాకిస్తాన్ మఱియు మన పొరుగు ఇతర దేశములకు 'డ్రగ్ ట్రాఫిక్' యొక్క ఒక పెద్ద కేంద్రము తయారైనది. గంజా, చరస్‌ల వాడుక చిన్న నగరముల, గ్రామముల వరకు ప్రాకినది, మాత్రల రూపములో అధిక శక్తి నిచ్చు ఔషధముల వాడుకతో మన దేశ నాగరికులు తప్పుదోవలు త్రొక్కుచున్నారు. పట్టణములలో మద్యపానము లేని విందులు, వివాహములు కానరావు. దీనిని ప్రతిష్ఠా చిహ్నముగా భావించుచున్నారు. దీనివలన మధ్య తరగతి కుటుంబముల యందు విస్కీ, రమ్, బీరు మఱియు వోడ్కా, రెడ్, వైన్స్‌ల వాడుక అత్యంత వేగంగా పెరిగినది. మద్యమును ఇతర మత్తుపదార్థములతో కలిపి త్రాగుట మరింతగా హానికరము. ఎన్ని కుటుంబములు నాశనమైనవో, ఎంతమంది స్త్రీలు మన కొండ ప్రాంతములలో విధవలైనారో తెలిసిననూ, మన మింకనూ మత్తులో మునిగియే యున్నాము. ఇంగ్లాడ్ దేశ పూర్వ ప్రధానమంత్రి ఒకరు మద్యపానము పై ఇలా వ్యాఖ్యానించారు. 'ప్రపంచ యుద్ధములలో ఇతర చిన్న

చిన్న యుద్ధములు, కరువు కాటకములు, ప్లేగు వ్యాధి అన్నీ కలిసి చేయు నష్టము కన్నా మద్యము వలన కలుగు నష్టము ఎన్నో రెట్లు అధికము'.

## గాయత్రీ పరివారము యొక్క ప్రముఖ ఉద్యమము

గాయత్రీ పరివారము మత్తుపదార్థములను సమూలంగా నాశనము జేయుటకై వ్యసనముక్తి అను ఉద్యమమును సంఘర్షాత్మక ఉద్యమ రూపములో ప్రారంభించినది. అన్ని దేశములలో ఎన్నో సంస్థలు ఈ విషయముపై తమ ఆలోచనలకు కార్యరూపము నిచ్చుచున్నవి. కానీ మన దేశము ఇంకనూ మేలుకొనవలసి వున్నది. భారతదేశము వంటి శుద్ధ శాఖాహారి మఱియు ఆధ్యాత్మప్రధాన దేశము నందు విజృంభించు ఇట్టి సమస్యను ఒక అపాయమునకు సంకేతముగా, హెచ్చరికగా తలంచవలయును. ప్రత్యేకించి ప్రజల కొనుగోలుశక్తి అభివృద్ధి చెందు ఈ దశలో మరింత జాగురూకత వహించవలయును.

ఆదాయము నంతయూ వ్యసనములకు వెచ్చించిన ఏమి మిగులును? అందుకై 'వ్యసనముల నుండి విముక్తి, సృజనలో పాలుపంచుకొనుట' అను నినాదమును లోకశిక్షణా రూపమున, లోకవ్యాప్తికై సరియైన ప్రచారసాధనములను ఉపయోగించుటకై దేశ మంతటా ఒక ఉద్యమము ప్రారంభించబడినది. మత్తుకు అలవాటుపడుట ఒక తీయని విషము వంటిది. సమయం చేజారక మునుపే త్వరగా వీటినుంచి విముక్తులవగల్గినచో 21 వ శతాబ్దంలో భారతదేశం విశ్వమందు మహాశక్తిగా ఉద్భవించుననుటలో ఎట్టి సంశయంలేదు.

## ర్యాలీలను నిర్వహించి, ప్రదర్శనలను జరుపవలయును

లోకశిక్షణను విజయవంతము గావించుటకు ప్రదర్శనలు, స్లైడ్‌షోలు, విజ్ఞాపనచిత్రములను నెట్‌వర్క్ ద్వారా అందరికీ అందుబాటులో వుంచుట చాలా అవసరము. నగరములో ర్యాలీలను నిర్వహించి, 'మత్తు' యొక్క నాశనమునకు ప్రతీకగా వాటి దిష్టిబొమ్మలను తయారుజేసి తగులబెట్టవలయును. ప్రదర్శనల యందు ఉత్తేజము లేనిచో ప్రజాస్పందన అసంభవము. సమాజ ఆరోగ్యమునకూ, దేశసశక్తతకూ ఇది చాలా అవసరము. ప్రతి ప్రదర్శనలోనూ, యజ్ఞవాటికలోనూ, సమ్మేళనములోనూ, మఱియు కుంభమేళాల యందునూ మత్తును సమూలముగా నాశనము జేయు ప్రదర్శనలను నిర్వహించవలయును. శాంతికుంజ్ -హరిద్వార్ మార్గదర్శకము నందు విస్తృతరూపంలో ఒక ప్రదర్శనను తయారుజేయటమైనది. దీనిని ప్రతి సమావేశమునకు ముందు ఒక విస్తృత ప్రదర్శనరూపంలో అందుబాటులో వుంచటమైనది. ఇది ప్రతి సమావేశమునందూ అందుబాటులో వుంచబడును. ప్రతి కార్యాలయ, కార్యకర్తల సమ్మేళన, యజ్ఞ ఏర్పాట్ల యందు మత్తుపదార్థములను వ్యతిరేకించు ర్యాలీలను ఒక కార్యక్రమరూపంలో స్వీకరించి జనజాగృతిగావించు ప్రయాస చేయాలి. ఇట్టి ర్యాలీలు విజయవంతమగుట తథ్యము. విభిన్న ధర్మముల సంఘములు, జాతీయ సంఘములు ఇతర సంస్థలు కూడ దీనిని మనతోపాటుగా గానీ లేక ప్రత్యేకముగాగానీ నిర్వహించగలిగితే తప్పక దాని ప్రభావము విస్తృతముగా కనిపించును. విప్లవనాదములు, సత్యాగ్రహ ఉద్యమం ద్వారా, మద్యమును తయారుచేయు, విక్రయించు స్థలములో తమ నిరసననూ, వ్యతిరేకతనూ తెలిపి ప్రదర్శనలను జరిపిన అనేక దేశములు చాలా ఉత్తేజిత, ప్రేరణాపూర్వక ఉదాహరణలుగా నిలిచాయి. చట్టము లెన్ని చేసిననూ, ప్రజలు మేలుకొననిచో ఆ చట్టము హాస్యాస్పదమగును.

## దేవదక్షిణ 'మత్తుపదార్థ నిర్మూలనా' చికిత్సాలయము

గాయత్రీ పరివార్ ప్రదర్శనలు, సిడీలు, డివిడీల యందు దంతవైద్యులు, కేన్సర్ నిపుణులు మఱియు ఇతర విభిన్న వైద్యశాస్త్ర విజ్ఞానవంతులు తమ అభిరుచిని తెలిపి, వాటియందలి విషయములను ధ్రువీకరించినారు. దానివలన వీటి ప్రామాణికత మరింతగా దృఢపడినది. వ్యసనములను విడనాడినవారికి కలిగిన ఆరోగ్య, ఇతర లాభములను విజయవంతమైన కథనముల రూపమున మనము తెలియజేయవలయును. దీనివలన అనేకులకు మత్తుపదార్థములను వదిలివేయుటలో ప్రేరణనూ, మనోబలమునూ కలుగజేయవచ్చును. '**ఆల్కహాల్ ఎనానిమస్**' లాంటి సంస్థలు ఈ విషయంలో గొప్ప పనిని చేయుచున్నవి. ఆ రీతిలోనే ప్రతీ శక్తిపీఠమునందు ఒక నిర్మూలనా చికిత్సాలయమును నిర్వహించవచ్చును. అప్పుడు 'ఆరోగ్య సంరక్షణ' మఱియు 'మత్తుపదార్థముల నిర్మూలన' అనే రెండు విధముల క్రాంతులు సంభవమగును. గాయత్రీ పరివార్ యజ్ఞములలో దేవదక్షిణను గ్రహించు ఆనవాయితీ గలదు. లక్షల, కోట్లమంది సాధకులు మత్తుపదార్థములను, మాంసాహారమును కూడ దేవదక్షిణగా సమర్పించి శాశ్వతముగా వాటిని వదిలివేసి దేవత్వభరిత, ఆనందకర జీవనమును జీవించుచున్నారు. ఈ విషయమును కూడా మన పరివార్ కార్యకర్తలు ప్రజలకు తెలియజేయ వలయును.

## సగ భారతమును మత్తు పదార్థములనుంచి విముక్తులను గావించాలి

సమృద్ధితోపాటు వచ్చిన మత్తుపదార్థముల శాపమునుండి సమయము చేజారక మునుపే విమోచనము పొందగలిగినచో అట్టి సమృద్ధిని సదుపయోగము గావింపవచ్చును. ముఖ్య అవసరములైన లోకశిక్షణ, జనజాగృతిల లాభనష్టములను విజ్ఞానసమ్మతమైన పద్ధతిలో తెలియజేయుట, భగవంతుని పరివార మను స్ఫూర్తి నిచ్చుట వలన అట్టి వ్యసనముల బానిసత్వము నుంచి విముక్తి కలుగజేయగలము. గురుదేవుల శతాబ్దీవర్షమున కైనా భారతదేశంలో కనీసము సగభాగమైనను మత్తుపదార్థములను విడనాడుట సాధ్యమగునా? దీనిని ఒక ఉద్యమరూపంలో చేపట్టి మనమందరమూ కలిసికట్టుగా ఇతర సంస్థలతో కలిసి పనిచేసిన ఈ కార్యమును విజయవంతము చేయగలము.

## 10. సమాజ పరివర్తన జరుగనిదే 'విచారక్రాంతి' సంపూర్ణమవదు

మన సమాజము వివిధ అంశములపై విభజింపబడినది. ఉచ్చ, నీచ, అస్పృస్యతా భేదములు, సామాజిక ఒత్తిడి మొదటినుంచీ కలవు. కానీ అరువది సంవత్సరముల స్వతంత్ర భారతములో వర్గభేదములు మరెన్నో రూపములలో తలెత్తినవి. దీనికి కారణము శిక్షా (చదువు) విభాగము నందు కొఱత, వర్తమాన రాజనీతిక ప్రతిపాదనలు (ఆంగ్లేయుల వారసత్వము) మఱియు సామాజిక ఉద్యమాల ద్వార నూతన సమాజ నిర్మాణమును ఉపేక్షించుట మొదలగునవి. ఏ దేశ నిర్మాణ మైనా అందలి నాగరికుల మానసిక, భావనాత్మక పృష్ఠభూమిపై ఆధారపడి యుండును. సమాజ హితము కాని పద్ధతుల, ఆనవాయితీల వాతావరణమునందు నికృష్టవ్యక్తులే పుత్పన్న మగుదురు. మనము సమాజ వాతావరణములో గణనీయమైన మార్పు తేగలిగినచో, మానవ మానసము లందు మహిమాన్విత సంస్కారముల ముద్రపడును. ఈనాటి అస్తవ్యస్థ సమాజమునకు మనమందరమూ కారణము. దీనికై ప్రభుత్వమును నిందించుట సమంజసము కాదు. ఎందుకంటే మనలో ఈనాటి యుగసంధి సమయంలో ఉండవల్సిన దేశసమైక్యత, దేశాభివృద్ధి వంటి భావనలు కలుగలేదు. పటిష్ట, వినూత్న భావి సమాజ నిర్మాణము జరిగినచో దేశము ఏకత్రితమై, సమైక్యతతో శక్తివంత మగును. అందులకై కొన్ని ముఖ్య కార్యక్రమములకు అధిక ప్రాముఖ్యత నీయవలయును.

### విష సమానమైన కుల విభజన

కులాధారిత విభజన అత్యంత విషాదకరమైన విషయము మఱియు ఈనాటి ప్రముఖ చర్చానీయాంశం. పూర్వకాలమున జాతి విభజన జన్మనుబట్టికాక, గుణము, కర్మ(చేతలు)ల ఆధారముగా జరిగెడిది. జన్మతః అందరూ శూద్రులే! కానీ నేటి సమాజము, రాజనీతి కేవలము కులమునకు ప్రాధాన్యత నీయుచున్నది. ఆ విషయము అన్ని గ్రామములు, పట్టణములు మఱియు యంత్రాంగంకూడా సమర్థించుచున్నాయి. రాజకీయ నాయకుల కులాధారిత సమాజములలో వారి కులంవారినే అభ్యర్థులుగా ఎన్నికలలో నిలబెట్టుట, వారినే గెలిపించుట జరుగుచున్నది. ఇట్టి లోకతంత్రము దేశ హితము గాదు. గ్రామాధికారులను, సర్పంచులనూ కులప్రాతిపదికపై ఎన్నుకొనుటచే గ్రామ సమైక్యత, సామరస్యము దెబ్బతినుచున్నవి. అధికారముతో కూడిన రాజనీతి పూర్తిగా కులము, వంశములకు ప్రతీకగా, వీటి ఆధారముపై నడచుచున్నది. ఎన్నికలలో నిలబడు అభ్యర్థుల వ్యక్తిగత సమర్థత, నీతి,-నిజాయితీలకు ఎట్టి ప్రాధాన్యత ఈయబడుటలేదు.

### ఈ అగ్నిని చల్లార్చుట ఎట్లు?

కుల ప్రతిపాదిత 'కోటా' (రిజర్వేషన్) అను బడబాగ్ని యందు దహింపబడుతున్న మన దేశము, అవివేకదృష్టితో గైకొనిన ప్రతి నిర్ణయ పరిణామమునూ ఈనాడు ఎదుర్కొనుచున్నది. ఈ కోటాల కేటాయింపు వెనుకబడినవారికి, ఆర్థికస్థోమత లేనివారికీ కేటాయించిన సమాజాభివృద్ధికి అవకాశముండెడిది. దళితవర్గం అని పిలువబడే సమూహమునకు ఈనాడు అన్ని అవసరములు తీరుతున్నాయి, ఇది ఆనందించవల్సిన విషయమే, వారికి కొన్ని లాభములు కూడ కలుగుతున్నాయి, కానీ దళితవర్గమునకై నిర్ణయించబడిన ఈ కోటా పద్ధతి సమంజసమైననూ, దాని ఫలితముగా సమాజము, దేశము విభజింపబడుట కచ్చితముగా

సమర్థనీయము గాదు. ఇది ఒక ఉన్మాద గృహ కలహములకు దారితీయుచున్నది. దీనికి వ్యతిరేకముగా ఈనాటికి వివిధ ప్రదేశములలో అగ్రకులస్తుల బావుల నీటిని దళితులు వాడరాదని, దళితుల పెళ్ళి వూరేగింపులు తమ ఇళ్ళ ముందు జరుపరాదని వారి ఆటవికచట్టప్రకార నివేదన అమలులో వున్నది. కులాంతర వివాహములు ఇరువురినీ శిక్షార్హులను జేయుచున్నవి. మనము 21 వ శతాబ్దములో జీవిస్తున్నామా! మనసు విసిగి వేసారి, బాధతో దీనికి సమాధానమును వెతుకుచున్నది. పరమపూజ్య గురుదేవులు అన్ని జాతులవారినీ, కులములవారినీ, వర్గములవారినీ ఏకత్రితపరచి అఖిల విశ్వ గాయత్రీ పరివారమును స్థాపించినారు. అందు సభ్యు లందరూ బ్రాహ్మణత్వమును స్వీకరించి ప్రజ్జ్వలిత ఎజ్ఞిటి కాగడా సంరక్షణలో ముందుకు సాగుచున్నారు. పూజ్యవరుల క్రాంతి సార్వజనీనమై, భారతవ్యాప్తి చెందవలసిన అవసరమున్నది. ఈనాటి మన జనసంఖ్యలో అభివృద్ధిలో కేవలము 3 లేక 4 శాతము కన్నా తక్కు మాత్రమే సఫలతను పొందినాము. గురువుగారి ఆలోచనలకు సన్నిహితులై జ్ఞానయజ్ఞం విచారక్రాంతి యొక్క అంగమైనప్పటికి, యువతీయువకుల వివాహములు ఒక కులములోనే, తమ జాతిలోనే జరుగుచున్నవి. అక్కడక్కడ వర్ణాంతర, కులాంతర వివాహములు జరిగినా అవి అంత పెద్ద సంఖ్యలో కానరావు! ముందుగా పదవీ, ఇంటిపేర్లను రూపుమాపే క్రాంతి జరగాలి. మనము ఋషుల పేర్లతో గుర్తింపబడాలి. పరస్పర కులముల వివాహముల నంగీకరించు క్రాంతి వచ్చిననాడు యుగఋషి యొక్క స్వప్నము నిజమగును. అట్టి సత్ప్రవర్తననూ, అంశములనూ దేశమంతటా అమలుపరచవచ్చును.

## లింగభేదము మరియు బాలికల శిశుహత్యలు

ఆడమగ తారతమ్య భేదము(లింగభేదము) ఒక పెద్ద సమస్య, దేశ స్థాయిలో ఈ విషయమై జాగ్రత్తలు తీసుకుని, అందరినీ మేలుకొలిపిననూ నరనారీ నిష్పత్తిలో వ్యత్యాసము పెరుగుతూనేవున్నది. ఆడపిల్లలు భ్రూణహత్యకు గురగుటే దీనికి కారణము. గాయత్రీ పరివార్ ద్వారా మగపిల్లవాడు వంశోద్ధారకుడను భ్రాంతిని తొలగించుటకు దేశవ్యాప్తముగా ఒక ఉద్యమము నడుపబడుతున్నది. ఇతర ఆధ్యాత్మిక ప్రవక్తలు, సామాజిక సంఘములు మరియు పరిస్థితి సరిగా అర్థము చేసుకొనువారు తమ శక్తిని, సమయమును దీనిని రూపుమాపుటకు వినియోగించిన ఈ కళంకము నుండి విముక్తి పొందగలము. అత్యంత ఆధునిక నగరమైన ఛండీఘడ్ యందు కూడా నరనారీ నివృత్తి 1000/750 యుండినచో, చదువుకున్నవారు కూడా ఈ విషయము నందు అంతే వెనుకబడి వున్నారని చెప్పవచ్చును. దీనికి వ్యతిరేకముగా ర్యాలీలను నిర్వహించి, ఇంటర్నెట్, ప్రచారసాధనముల, ప్రసారసాధనముల, ప్రదర్శనల, ప్రచురణ సహాయములతో అందరికి తెలియజేసి, దోషులకు కఠిన శిక్షను వేయగలిగిన నాడు పరిస్థితిలో మార్పు గమనించగలుగుతాము.

## ఆడంబర వివాహములు మరియు వరకట్న పిశాచము

నవనిర్మిత సమాజమున ఆర్థిక వర్గభేదము అత్యంత బాధాకరమైనది. సమాజములో స్థోమతకు మించిన ఆర్భాట, ఆడంబర వివాహములు వరకట్న రుసుమును నిర్ణయించుచున్నవి. అనవసర, దుబారా ఖర్చులు చేసినవారు సమాజములో పెద్దమనుషులుగా చలామణౌతున్నారు. ధనమును వెదజల్లుచూ జరుగు అట్టి వివాహములు ప్రజలను దరిద్రులుగా మార్చి, వారిని అవినీతిమార్గము ననుసరించుటకు ప్రేరేపించుచున్నవి. డెబ్బది సంవత్సరముల క్రితమే గురుదేవులు ఈ సత్యమును తెలియబరచినారు.

ఈనాటికి వరకట్న సాంప్రదాయము సమాజ ప్రగతిబాటకు అడ్డుపడుచున్నది. సంపదలతో పాటు ఆడంబరములు, అధిక కట్నము, కట్నము పేరిట దహింపబడు ఆడపడుచుల సంఖ్య పెరుగుచున్నవి. గాయత్రీ పరివారము ఆదర్శ వివాహముల ఉద్యమమును స్థాపించి శాంతికుంజ్, గాయత్రీ తపోభూమి, విభిన్న శక్తిపీఠములలో వివాహమునకు కేవలము 5 రూపాయల ఖర్చుతో, రెండు లక్షలకు పైగా వివాహములను జరిపించినది. కానీ ఈ సంఖ్య సముద్రములో ఒక నీటి బిందువు వంటిది. సమాజమున ఆదర్శ, నిరాడంబర, నిశ్శుల్క వివాహముల వాతావరణమును యువశక్తి తమ సంఘర్షాత్మక ఉద్యమం ద్వారా సిద్ధింపజేయగలదు.

## సాంప్రదాయ భేదములు

మన దేశమున గల వివిధ సాంప్రదాయముల భేదముచే మనము కేవలము 'హిందూ, ముస్లిమ్ భాయ్-భాయ్' మాత్రమే గాక మరెన్నో జాతుల మిశ్రితమై వున్నామని అనిపించును. దేశ సమైక్యతకు ఈ సాంప్రదాయ వర్గీకరణము భంగకరము. ఎవరి ఉపాసనా పద్ధతి వారికి యున్ననూ రాష్ట్రములోని వారందరి శిక్షా, జ్ఞానములను పెంచుటలో అందరూ ఏకమై శ్రమించవచ్చును. 'అందరికీ సద్బుద్ధి, అందరికీ ఉజ్జ్వల భవిషత్తు' అను గాయత్రీమంత్ర ప్రార్థనను ఒక సార్వభౌమిక ప్రార్థనగా రూపొందించవచ్చును. ఒకవేళ మంత్రంపై భావభేదము లుండినచో ఆ విషయమై అందరూ కలిసి ఒక అభిప్రాయమునకు రావచ్చును. సాంప్రదాయముల పేరిట ఉగ్రవాదము సృష్టించుట దేశమునకు రాచపుండు వంటిది. దీనిని అందరూ కలిసి వ్యతిరేకించు యుద్ధము చేయవలయును. మరియు దేశ మందిర సంస్కృతీ ప్రధాన విలువలు కాపాడబడవలయును. భిక్షకై బ్రతుకు జనసమూహము మరో సమస్య. ధర్మము పేరిట వీరిని పోషించుట జరుగుతున్నది. ఎందుకూ పనికిరానివారు, పని చేయనివారు, దమ్మిడీకి కొఱగానివారు, అపరాధులు, దేశవిరోధులు, బద్ధకస్తులు ఇందు కలిసి దేశమునకు కళంకము నాపాదించుచున్నారు. ఒకవైపు ప్రపంచ విస్తారమైన విప్రో, ఇన్ఫోసిస్, ఐ.ఐ.ఎమ్.ల వంటి మహాసంస్థల ఆవిష్కరణలు ప్రతి క్షేత్రములోనూ ప్రగతి సాధించుచూ మిస్సైల్ టెక్నాలజీని కాచివడపోసి అంతరిక్ష జ్ఞానధారలను పంచుతు-పంచుకొంటున్న భారతదేశము, మరోవైపు బిచ్చమెత్తుకొని జీవించువారి సమూహము. ఈ కళంకమును, దరిద్రతనూ రూపుమాపవలయును.

## అశ్లీలతా గరళము

అశ్లీలతా వృక్షమును అందరమూ కలసి సమూలముగా నాశనము జేయవలయును. ఇది అపరాధములకు జన్మనిచ్చునది. మరియు మహిళలపై, యువతులపై అత్యాచారముల రూపమున అవతరించుచున్నది. దీనికి గురైనవారు తమ మానమును, గుర్తింపును కోల్పోవుచున్నారు. అశ్లీలత ఇంటర్నెట్, కేబుల్, టి.వి., నెట్వర్క్, రహదారిపై హూర్డింగులు, గోడలపై అతికించు పోస్టర్లు మొదలగు వాటిద్వారా విచ్చలవిడిగా, విరివిగా లభ్యమగుటచే అది మన సమాజ నైతికతను దెబ్బతీయుచున్నది. దీనిని ఎదిరించు ఆలోచనా, స్ఫూర్తి ఎందుకు ఎవరికి కలుగుట లేదు అనునది ప్రశ్నార్థకము. పెరుగుతున్న బలాత్కారములు, ఇళ్ళయందు మహిళలపై హింసాకాండలు మరియు శృంగారమునకు చెందిన అపరాధములకు కారణము ఈ అశ్లీలతా ప్రదర్శనలే. ఇవన్నీ దినపత్రికలలో, పడకగదులలో రోజు ప్రత్యక్షమగును. దీనిని వ్యతిరేకించు నటుల వారి మానసమును తీర్చిదిద్దవలయును.

## చెత్త-చెదారములు దేశమునకు కళంకము

విదేశీ పర్యాటకులు మన దేశమును దర్శింప వెనుకంజవేయుటకు కారణము మన దేశ సామాజిక కళంకమైన పెరుగుతున్న 'చెత్త'. ప్రముఖ 5 పర్యాటక స్థలముల జాబితాలో మన దేశము ఈనాటికి గలదు. ఎక్కడపడితే అక్కడ, ఏదిపడితే అది మన ఇష్టానుసారము పారవేస్తాము. అరటి తొక్కలను బస్సుల కిటికీలనుంచి పడవేస్తాము, దానిమీద కాలుజాఱిపడినవారి నడుము విరుగుతుంది అని తెలిసినా ఇలానే చేస్తున్నాము. పాలిథిన్ కవర్లతో, ప్లాస్టిక్ సీసాలతో మన వీథు లన్నియు అందవిహీనముగా, దుర్గంధభరితమై నగర వాకిళ్ళలో స్వాగతము పలుకుతున్నాయి. స్వచ్ఛతలేని ప్రదేశమున సభ్యత, సమృద్ధి కానరావు. ఈ విషయమై అందరినీ జాగృతపరచి తాముగానీ, ఇతరులుగానీ ఈ తప్పును తిరిగి చేయకుండునటుల తెలియజెప్పవలయును. మన దేశమును స్వచ్ఛముగా, శుద్ధిగా వుంచగలిగిననాడు, సామూహిక శ్రమదాన ప్రవృత్తిని చేజారనీయని రోజు గ్రామములు, పట్టణములు, వాడలు ఆరోగ్యకర వాతావరణముతో జీవించుటకు, ఇతరులు దర్శించుటకూ అర్హము లగును.

## అందరికి ఆమోదయోగ్యమైన అవైజ్ఞానిక నడవడిక

అంధవిశ్వాసము, మూఢనమ్మకములు, చమత్కారవాదము, జ్యోతిష్యముల పేరిట జరుగుతున్న దోపిడి, భాగ్యవాదము, శాంతించని ఆత్మలపై ప్రచురితమగు వార్తలు మన దేశ ప్రగతికి అడ్డంకులు. మన దేశంలో చదువుకున్నవారుసైతము ఈ విషయమున వెనుకబడిపోవుట అర్థంగాని విషయము. ఈనాటి విజ్ఞాన యుగమున టి.ఆర్.పి ఆధారముతో ఇవి అమ్ముడుపోవుచున్నవి. టి.వి. చానల్స్ వీటికి మరింత ప్రాచుర్యమును కలిగించుచున్నవి. ఇది తలచుకుంటే తల తిరుగుతున్నది. ఆశ్చర్యకరమైన, జీర్ణము కాని విషయమేమన, ఒకవైపు ఐటి రంగమునందు అభివృద్ధి మరియు ఆర్థిక సమృద్ధి, మరోవైపు విభిన్న గ్రహముల మందిరములలో శాంతిపఠనములు చేయుట, పూజలు, నైవేద్యములు సమర్పించుట, అనేకరకములైన అనుకరణములు చేయుట జరుగుతున్నది.

## ఒక సంగ్రామము అవసరము

సమాజ అసమానతలను ఎదుర్కొనుటకు, కళంకములను దూరము జేయుటకు మనుష్యులను సంఘటితపరచి ఉద్యమమును నడుపవలయును. నైతిక ఆధారముగ సామాజిక క్రాంతి తేవలయును. ఇది మహా సమరము. రాబోవు మూడు సంవత్సరములలో మనము ఈ ఉద్యమమును ఉద్ధృతము గావించి ఒకటొకటిగా సమాజ సమస్యలను దూరము జేయవలయును. వైజ్ఞానిక సమ్మతమైన, ఆధ్యాత్మికపరమైన చింతన, ఆధ్యాత్మిక మానవతావాదము, ఆలోచనాసరళి యందు క్రాంతి మొదలగు సద్గుణములు, సదాలోచనలు మన దేశ సమైక్యతను, సంస్కృతిని కాపాడి భారతదేశమును విశ్వమున జగద్గురువుగా పునః ప్రతిష్ఠించగలవు.

## 11. సంస్కృతీ పరిశోధన మఱియు వ్యాపకత్వం యొక్క విరాట్ కల్పన

పరమపూజ్య గురుదేవుల యావజ్జీవితము నందు స్థాపించిన వాటిలో అగ్రతాంబూలము 'వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదము' నకు చెందును. ఆధ్యాత్మిక మానవతావాద సిద్ధాంత ఆధారముగా 21 వ శతాబ్దమును స్థాపించవలయును. పూర్వకాలము నుంచీ వారు విజ్ఞానము మఱియు అధ్యాత్మము ఒకదానితో మరోటి పూరకమని చెప్పారు. వారి ఉద్దేశ్య మేమనగా, విజ్ఞానము ద్వారా స్వచ్ఛమైన ఆధ్మాత్మిక ప్రతిపాదనలు, ఆధ్మాత్మిక తంత్రము ద్వారా వైజ్ఞానిక ఆవిష్కరణములను సమాజమునకు ఒసగు క్రమము సమాజమునకు సర్వాంగపూర్ణ ప్రగతిని చేకూర్చగలదు. విజ్ఞానము, అధ్యాత్మము పరస్పర అన్యోన్యములు, సహయోగములు, సంపూర్ణము. అవి ఒకే నాణెము యొక్క రెండు ముఖములు. విజ్ఞానము ఉన్నతమైనది ఆత్మవిజ్ఞానము, పరమాత్మ యొక్క విజ్ఞానమే ఆధ్యాత్మము!! ఈ సిద్ధాంతమును కీలకముగా జేసుకొని ధర్మమును నిర్వచించినచో అది అందరికీ సమ్మతమై, సార్వజనీనమై, చిరకాలము నిలిచి యుండగలదు. ఇందువలన వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదమును మన ఆలోచనలకు పునాదిగా, ఒక అంగముగా గ్రహించుట అనివార్యము. ఆ దృష్టికోణంతోనే ఈనాటి విలాస, భోగవాది యుగము నందలి అగణిత సమస్యలను పరిష్కరించగలము.

### విజ్ఞానము యొక్క పేరు 'ఆత్మిక' మగును

పరమపూజ్య గురుదేవులు తమ 'పరివర్తన యొక్క మహాక్షణములు' అను క్రాంతిధర్మీ సాహిత్యమున ఇలా తెలిపినారు.

**'ఆదర్శాల క్రమశిక్షణను స్వీకరించని కారణంగా భౌతికవిజ్ఞానంయొక్క ఉపయోగం మరియు యదార్థత వినాశకారి పరిణామాన్ని ఉత్పన్నము చేస్తున్నది. ఆధ్యాత్మకత కూడా సూదిబెజ్జంలోంచి ఒంటె దూరిన విధానాన్ని అవలంబించినందున అసలుది ఉండవలసిన చోట నకిలీది వచ్చికూర్చోవడంవలన దాని ప్రామాణికత, ఉపయోగితలో ప్రమాదమొచ్చిపడింది. (పుట సంఖ్య 19)**

మరి దీనికి సమాధానము ఏమిటి ? జవాబుని వారిలా వ్రాశారు.

**భౌతికవిజ్ఞానాన్ని ఆధ్యాత్మి తత్త్వజ్ఞానంతో కలిపివేయాలి. మరియు ఆధ్యాత్మవాదంయొక్క స్వరూపం ఏవిధంగా ఉండాలంటే దీనిని ప్రత్యక్షవాదంయొక్క గీటుఱాయిమీదకూడా సరియైనది అని అనిపించగలగాలి.**

మఱియు విశ్వభవితవ్యమును వివరిస్తూ ఇలా తెలిపినారు.

**'విజ్ఞానము సదా జీవించియుండును. కానీ దాని వ్యవహారిక నామము 'భౌతిక విజ్ఞానము' గాక ఆధ్యాత్మిక విజ్ఞానము' గా మారును. అట్టి విజ్ఞానము నలవరుచుకొనినచో ఈనాటి సకల సమస్యలకూ పరిష్కారము లభింపగలదు' (పేజీ 39) .**

### అఖండజ్యోతి మఱియు బ్రహ్మవర్చస్ పరిశోధన

వైజ్ఞానిక ఆధ్యాత్మవాద ప్రతిపాదనకు 'అఖండజ్యోతి' మాసపత్రిక తన ప్రచురణలకి మూల ఆధారంగా గ్రహించి, 1967 నుండి గత 40 సంవత్సరములుగా అట్టి ప్రతిపాదనను మరింత దృఢపరిచి, నిరూపించుచున్నది. నూతన విజ్ఞాన ఆవిష్కరణలతో అలంకరింపబడిన ఈనాటి ప్రపంచమున మనం వ్యావహారిక ఆధ్యాత్మికతను ఎలా అలవరచుకొనవలయును? అను విషయ మార్గదర్శనమును సరైన పద్ధతిలో - అఖండజ్యోతి ప్రచురించుచున్నది. 1979 వ సంవత్సరములో సప్తసరోవర్, హరిద్వార్ క్షేత్రమునందు శాంతికుంజ్ వద్ద స్థాపించిన

'బ్రహ్మవర్చస్ పరిశోధనా సంస్థ' యొక్క ముఖ్య ఉద్దేశ్యము, ఆత్మబలసంపన్నత గలిగిన మహామానవుల నవతరము ఉదయించి, తమ జీవనము నందలి విజ్ఞానము మరియు అధ్యాత్మముల సమన్వయాత్మక ప్రతిపాదనలను అందరికీ ఉపదేశించవలయును. ఈ లక్ష్యమునకై ఒక మహా గ్రంథాలయము, నూతన పరికరములతో ఒక ప్రయోగశాల నిర్మించబడినవి. తర్కము, తథ్యము ప్రామాణికతల ఆధారముగా అధ్యాత్మ ప్రధాన సంపూర్ణ జీవనమును సిద్ధింపజేయవలయును. అట్టి జీవనము వ్యావహారికము, లాభకరము మఱియు విజ్ఞానపర నిదర్శనలతో ప్రామాణికంకూడ గావింపవచ్చును. వేదాంత అనుసంధిత మాధ్యమముతో బ్రాహ్మిచేతన నుంచి భౌతిక ప్రపంచము, భౌతికజీవన మనుగడ వరకూ, జ్యోతిర్విజ్ఞానము నుండి మానవశరీర నిర్మాణము వరకూ అన్ని రంగముల పరిశోధనా స్థాయిలో సారాంశములకు పుస్తక రూప మీయబడినది. వీటివలన జనజాగృతి త్వరితముగా విస్తరించినది. మఱిము సమారు 80,000 కంటే ఎక్కువ ప్రయోగములను జరిపి మహత్తర పరిణామములను పొందగలిగినాము.

## ఇప్పుడు పాఠ్యాంశములలో ఆధ్మాత్మిక విజ్ఞాన సమావేశము

విశ్వమంతయూ ఈనాడు ఆధ్యాత్మము మఱియు విజ్ఞానముల సమన్వయము మీద పనులు నడుచుచున్నవి. మన దేవ సంస్కృతి విశ్వవిద్యాలయము 2002 వ సంవత్సరములో ప్రారంభమై నవతరమునందు వైజ్ఞానికదృష్టిని, ఆధ్యాత్మిక జీవనశైలిలో జీవించు స్ఫూర్తిని కలుగజేయు క్షేత్రమునందు క్రియాశీలమైన పనిని తన చేతులలోకి తీసుకున్నది. గత సంవత్సరము నుంచీ వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదమును 11 అధ్యాయములుగా (మార్యూల్స్) సమకూర్చబడి ప్రతి పాఠ్యక్రమమునందు చేర్చబడటమైనది. దీనివలన ప్రతి విద్యారంగము నందలి విద్యార్థుల ఆలోచనలలో, జీవన వ్యవహారము నందున, భవిష్యత్తుపట్ల వారి దృష్టికోణము మారుతుంది. మరియు శిక్షాజగతియందు ఒక క్రాంతి ఉదయించగలదు. దీనితో విద్యార్థుల ఆలోచనలు, రచనాత్మకమగునట్లు శిక్షణ ఇయ్యబడుతుంది. యోగము, ఆయుర్వేదము, కర్మకాండ, ఉపాసనా విజ్ఞానము, మానవ చికిత్స, సంస్కృతి మొదలగు రంగముల యందు క్రమముగా అమలుజేయబడును. పట్టభద్రులైనవారు తమ విద్యను జీవితములో ఆచరించి, సమగ్ర వ్యక్తిత్వముతో, ధార్మిక ఉన్మాద ముక్తులై, దేశనిర్మాణ, అభివృద్ధి సమాలోచనలతో, అధిక ఆత్మవిశ్వాసము గలిగి స్వావలంబులై వుందురు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు ఒక అభినవ విశ్వమును తయారుజేయగలరు. ఇందువలన మెల్లిగా అన్ని విశ్వవిద్యాలయముల యందునూ రాబోవు మహావిద్యాలయముల యందునూ ఈ శిక్షణను గరుపుట అనివార్యమై, కీలకమగును.

## జర్మనీ సంస్థలతో ఒప్పందము

జర్మనీ దేశమునందలి ఒక ప్రతిష్ఠాత్మక సంస్థ అయినటువంటి 'అంతరాష్ట్రీయ వైదిక విజ్ఞాన సంస్థ' (ఐ.ఐ.వి.ఎస్) తో దేవ సంస్కృతి విశ్వవిద్యాలయం ఒక మహత్తర పరస్పర ఒప్పందమును కుదుర్చుకొనినది. ఇరు సంస్థలు సమైక్యముగా ఆధ్యాత్మికతకు సంబంధించిన ప్రయోగములు జరిపి, ప్రయోగ ఫలితములను విశ్వము నందు వ్యాపింపజేయుదురు. ఇందు యోగవిజ్ఞానము, వైదికకర్మలు, ఆధ్యాత్మిక తత్త్వజ్ఞానముల సనాతన సత్యములను చాలా పెద్ద స్థాయిలో వైజ్ఞానిక సమ్మతము గావించి వాటి వ్యాప్తికై అనుసంధించెదరు. ఒక పెద్ద ఆధునిక యంత్రముల సహాయంతో అంతరాష్ట్రీయ స్థాయి పత్రికలు, పరిశోధనా గ్రంథములతో కూడిన ఒక తరగతి దేవ సంస్కృతి విశ్వవిద్యాలయము నందు వైజ్ఞానిక ఆధ్యాత్మిక విభాగ రూపంలో స్థాపించబడినది. ఈ తరగతి యొక్క చట్టానుసార ప్రారంభము ఒక నూతన విధానమును అనుసంధించినది.

ఇది జర్మనీ, భారతదేశం మరియు ఇతర దేశములు'ఆన్‌లైన్'( ఒకదానితో ఒకటి ఎట్టి సమయములోనైననూ సంప్రదించ వచ్చును.)తో అనుసంధానించబడివుండును. అన్ని విశ్వవిద్యాలయములకు ఇందు 'ఎవరెంటిషిప్' ఇవ్వబడును. పరిశోధనా ఫలితముతో విజ్ఞానసమ్మత నిశ్చయాలతో అందరూ లాభము పొందుదురు. సంస్కృతి వ్యాప్తిరంగము నందు ఇది ఒక అత్యంత మహత్వపూర్ణ కార్యము! త్వరలో మరిన్ని దేశములతో ఒప్పందము కుదుర్చుకొని ఈ శాఖ కార్యశూరత మరింత ఉద్ధృతము కాగలదు.

## పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రము

దేవ సంస్కృతి విశ్వవిద్యాలయ ప్రాంగణము నందు 'పరిశోధనా మరియు అభివృద్ధి' (రిసర్చ్ ఎండ్ డెవలప్‌మెంట్) అను విశాల భవనము 'బ్రహ్మవర్చస్ సంస్థాన్' యొక్క వికసితరూపంలోనే నిర్మించబడును. దీని నిర్మాణమును వసంతఋతువు తరువాత ఆరంభించనున్నాము. ఇందు భారతీయ చికిత్సా పద్ధతులు, యోగము, ఆయుర్వేదము, వైకల్పిక చికిత్సల వలన కలుగు లాభములను విశ్వమునకు అందజేయు ప్రయత్నము, వైజ్ఞానిక ఆధారముల పాశ్చాత్య శైలిపై అధ్యయనము జరుగును. సమారు 15 ఎకరములలో తయారగు ఈ 4 అంతస్తుల భవనము నందు ఆధునిక విజ్ఞాన సహాయముతో చికిత్సా, జ్యోతిర్విజ్ఞానము, బ్రహ్మాండము, వాతావరణమునకు సంబంధించిన భవన నిర్మాణముల వంటి సమస్త భారతీయ పద్ధతులను ఆచరించుచు, ప్రయోగించు కార్యములు పెద్ద ఎత్తున జరుగును. ఇందులో స్వస్తిక్ ఆకారముతో ఉన్న అనేక అంతర్భాగములన్నీ కలసి ఒక విశాల భవన నిర్మాణ రూపుదాల్చును. ఇది కౌశల్యమునకు ఒక అభినవ ఉదాహరణ యగును. ఇందు అదృశ్య-దృశ్య ఊర్జా కిరణముల ప్రయోగములు భారీయెత్తున జరుగును.

## బహుముఖ పరిశోధనాతంత్రము

ఈ సంబంధంగా వైజ్ఞానికులంతా వాస్తుశిల్పకారులతో కలిసి 3 సమావేశాలు నిర్వహించి అందరు కల్సి ఒక నిర్ణయము చేసినారు. భవనము యొక్క మ్యాప్, దానికి మూలాధారమైన ఒక రేఖాచిత్రం తయారైనది. ఇక్కడ 150 పడకలు గల ఒక వైద్యాలయమును ప్రారంభించుచున్నాము. నర్సింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాల, ఫిజియోథెరపి ఇన్‌స్టిట్యూట్ మొదలగునవి దానితో కల్సివుండును. సంస్కార ప్రారబ్ధాల ఆధారంగా రోగులకు చికిత్స చేయబడును. తర్వాత విశ్లేషించిన రోగులపై ప్రయోగములు జరిపి, వాటికి సమాధానముల నీయగలరు. ముందు ముందు దీనిని ఒక భారతీయ చికిత్సా పద్ధతి ననుసరించు విశ్వవిద్యాలయ స్థాయి నందు స్థాపించుటకు మనసు ఉఱ్ఱూతలూగుచున్నది. దీనివలన పరిశోధనా మరియు చికిత్సల లాభము లోకమునకు అందగలదు. ముఖ్యముగా ఈ సంస్థ యోగము, ఆయుర్వేదము, ప్రాకృతిక చికిత్స, రేకీ మొదలగు సంపూర్ణ ఆధ్యాత్మిక చికిత్సా పద్ధతుల ఆధారముతో పనిచేయును. దానితోపాటుగా విభిన్న సంస్కృతి విధానములను, యజ్ఞ విజ్ఞానమును, శబ్దశక్తి, మంత్రవిజ్ఞానములపై కూడ పరిశోధనా ప్రయత్నము జరుగును. ఈ సంస్థను 2012 వ సంవత్సరమునకల్లా పూర్తిచేయవలెనని సంకల్పము గలదు. పరిశోధన మరియు అభివృద్ధికేంద్ర నిర్మాణ అనంతరము, అది భారతదేశమునందే గాక విశ్వమునందు ప్రత్యేకమైన, అతి పెద్దదైన, ఏకైక స్థానమును పొంది, దేశవిదేశములలో, అనేక శాఖలతో (ప్రస్తుత పటిష్ఠ వైద్య విశ్వవిద్యాలయమునందు, ప్రఖ్యాత పరిశోధనా సంస్థయందు) అభివృద్ధి చెందగలదు.

## సంస్కృతి ప్రపంచ వ్యాప్తము గావలెను.

పై రెండు ఉద్దేశ్యములతో పాటుగా అంతర్గతంగా సంస్కృతి వ్యాప్తికై భారతదేశమునందలి అన్ని సాంస్కృతిక, వైజ్ఞానిక క్రాంతులతో జోడయిన సంస్థల సహాయముతో సంస్కృతి విలువలను సంపూర్ణముగా, ప్రామాణికతతో, విజ్ఞానసమ్మతముగా చర్చించి, తర్వాత ప్రపంచ విస్తారము గావింపవలయునను కోరిక కలదు. ఇందు ధార్మిక ఆధ్యాత్మిక, వనౌషధ చికిత్సల యొక్క ప్రధానమైన పద్ధతులను కూడా విశ్వవిద్యాలయముల యందు వికసింపజేసి ప్రపంచవ్యాప్తి చేయవలెనను ఆకాంక్ష కలదు. భారతీయ ఆధ్యాత్మికమును ఈనాడు వ్యక్తిగత స్థాయి నందు మాత్రమే విశ్వమునకు అందించినాము. కానీ మన సమగ్రమైన సర్వవిధానములను సరైన రూపములో సమైక్య ప్రయాసతో ముందుగా పాశ్చాత్య చీకటిమత్తునందు మునిగిన భారతదేశము నందు, తరువాత ప్రపంచ మంతయూ వ్యాపింపజేయవలయును. దీనికై ఆపరెంటిస్షిప్ ఏర్పాట్ల విధానము యొక్క యంత్రాంగమును వికసింపజేయవలయును. విభిన్న ధర్మముల, భాషల శిక్షణ నిచ్చుట దీనితోపాటు జరుగును. సుమారు 6 ముఖ్య ధర్మములు, 50 భారత మరియు విశ్వము యొక్క భాషలు ఎంపిక జేయడమైనది. అందు పూజ్యవరుల ప్రముఖ 40 పుస్తకములను కూడ 2011 వ సంవత్సరమునకల్లా అనువదించి విశ్వమున మూలమూలలా అందరికీ అందుబాటులోకి తేవలయును. ఈ సంస్కృతి వ్యాప్తితోపాటుగా విద్యావ్యాప్తి ప్రక్రియ రూపుదిద్దుకొని ముందుకుసాగును.

## దేవ సంస్కృతి విశ్వవిద్యాలయ పరిశోధనా వ్యాప్తి ప్రక్రియ

ఈనాడు 80 మందికి పైగా విద్యార్థినీ-విద్యార్థులు విశ్వవిద్యాలయము నందు విభిన్న విషయములపై పరిశోధన జరుపుచున్నారు. 2005 వ సంవత్సరములో ప్రారంభమైన ఈ కార్యము వేగము పుంజుకొన్నది.

ప్రతి పరిశోధనా అంశం ప్రత్యేకమైనది మరియు అద్భుతమైనది. అవి సమాజమునకు ఒక మహత్వపూర్ణ వరములు. అందరూ కార్యోన్ముఖులై అందు మునిగి వున్నారు. 'ఎడబ్ల్యూజిపి. ఆర్గ్' యొక్క వెబ్‌సైట్ పై దేవ సంస్కృతి విశ్వవిద్యాలయ లింక్ పై క్లిక్ చేసినచో ఈ విషయములను చూడవచ్చును. పరిశోధనా శాఖ విద్యార్థులు తమ పరిశోధనలో పాల్గొనుటకై అన్ని దేశముల ప్రఖ్యాత విశ్వవిద్యాలయములకూ, పరిశోధనా సంస్థలకూ ఆహ్వానమును పంపినారు. ఈ ప్రయాస వలన మన జ్ఞానయజ్ఞము విశ్వవిఖ్యాతమగును. అఖిల భారతములో మరియు విశ్వమునందు జరుగు పరిశోధనా ప్రయోగములకు క్రొత్త దిశ కానవచ్చును. నామమాత్రపు (పిఎచ్.డి) డాక్టరేట్ పొందుటకు, తమ యోగ్యతను పెంచుటకూ అనేకులు సామాజిక, రాష్ట్రీయ, విశ్వహితములు గాని విషయములపై తమ వ్యాఖ్యానములను వ్రాసి పట్టభద్రులగుచున్నారు. (డాక్టరేట్) సంస్కృతి వ్యాప్తి ప్రక్రియ యందు, దేవ సంస్కృతి విశ్వవిద్యాలయము యొక్క పరిశోధనా మరియు అభివృద్ధి (ఆర్.డి) యొక్క ప్రామాణికతను చాటిచెప్పే ధారను జోడించవలయును. దీనివలన అనేక సమాజ సమస్యలకు పరిష్కారమును కనుగొని వైజ్ఞానిక ఆధ్యాత్మవాదమునుకూడ విశ్వప్రఖ్యాతము గావించవలయును. పరిశోధనల ఫలితములు మరియు విద్యార్థుల మేధస్సు యెన్నో సుప్రయోజనములకు ఉపయోగపడును. ప్రస్తుత అన్ని ఉద్దేశ్యములను రెండు విడతలలో 2011-2012 మరియు 2012-2015 సంవత్సరముల యందు అమలుపరచుటకై

విభజించబడినవి. ఈ జ్ఞాన క్రాంతి పూజ్యగురువరుల యుగనిర్మాణ యోజనకు సంపూర్ణతనిచ్చి సత్యయుగమును తిరిగి తీసుకురాగలదనియూ, జ్ఞాన ప్రధాన సమాజమును నిర్మించగలదనియూ, విశ్వము నందు ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే ధర్మము అను నమ్మకము నిజమగునని ఆశిస్తున్నాము.

# 12. పరిశ్రమల యందు ఆధ్యాత్మిక క్రాంతి రావలయును

## కార్పొరేట్ ఎక్సెలెన్స్ యొక్క కార్యశాలల సహాయముతో కార్యదక్షతా అభివృద్ధి

పరమపూజ్య గురుదేవులు 'మహాకాల్ ఔర్ ఉన్సే యుగ్ పరివర్తన్ ప్రక్రియ' అను పుస్తకమున ఇలా తెలిపినారు. 'ప్రతిభావంతు లందరూ రాబోయేరోజులలో యుగనిర్మాణ యోజనలో జోడింపబడుదురు. వారిని వారి ప్రతిభానుసారము ఏడు వర్గములుగా విభజించుట జరిగినది. (భావనాశీలురు, సాహిత్యకారులు, కళాకారులు, ధనవంతులైన అభిజాత్యులు, వైజ్ఞానికులు, చట్టయంత్రాంగము మఱియు ప్రతిభగలవారు). గాయత్రీ పరివారము నందు వీరి యొక్క వివిధ వర్గములు వేరు వేరు రూపములలో పనిచేయుచున్నవి. ఈనాటివరకు మా ఉద్యమము దేశ ఆర్థిక వికాశమునకు తోడ్పడువారితో, పరిశ్రమల జగతితో కేవలము ఉపచారములకై జోడింపబడినది. పరమపూజ్య గురుదేవులు ఆధ్యాత్మిక సామ్యవాద స్థాపకులు. వారు ఒక విలక్షణ ప్రయోగరూపములో ప్రజలను తమతమ వంతు సహాయమును సమగ్ర తంత్ర నిర్మాణమునకు అందించవలసినదిగా కోరినారు. రోజుకు 10 పైసలు అంశదానముగా ప్రారంభించి ప్రతిరోజు ఒక రూపాయి లేక ఒకరోజు సంపాదనను సేకరించు 'అంశదాన జ్ఞానఘట్' సహాయముతో ఈ అపూర్వ మహత్కార్యమును నిర్వహించుట అవతార పురుషులైన పరమపూజ్య గురుదేవులకే సంభవము. వారు ఇలా వ్రాసేవారు. 'సమాజమునుంచి పొందిన బుద్ధికుశలతా ఆధారముగా కూడబెట్టిన సంపదల యంద ఒకే ఒక దోషము గలదు! అది ఏమన అట్టి ధనము వ్యక్తిగత వికాశమునకై, అహంకారాభివృద్ధికై, కూడబెట్టుటకు మరియు దాని లాభము కేవలము పుత్రులకు, పౌత్రులకు మాత్రమే చెందునటుల జరుగుట''. అది నిశ్చయముగా నిందించదగినది. దీనిని మార్చవలయును! సమాజమునందు ఆర్థిక సమానత్వము కలిగిన యుగము సమీపించనున్నది. దానికి పూర్వమే శ్రీమంతులు తమ నడవడికను మార్చుకొనినచో వారికి శ్రేయస్కరము.

## దారితప్పిన అభిజాత్య (జన్మతః శ్రేష్ఠులు) వర్గము

ఇప్పుడు కాలము మారుచున్నది. సామాజిక కట్టుబాట్లు లేనిచోట మానవ మనగడ లేదను విషయము ప్రజ లందరికీ అర్థమైనది. వందలకొలది గృహపరిశ్రమలు సామాజిక అవసరములను తీర్చుటకై స్థాపించబడుచున్నవి. అందు ఇతరుల మన్ననకై కొన్ని, మరికొన్ని బీదవారికి ఆశాజనకముగా యున్నవి. కుటీర పరిశ్రమలు, కంప్యూటర్ రంగము, ప్రభుత్వ సంస్థలు అన్నియూ ఈనాడు ఒక పెద్ద సమస్యను ఎదుర్కొనుచున్నవి. అది వారి ఉద్యోగ నిర్వహణ యందు ఒత్తిడి, అంతఃకలహములు, ఆత్మహత్యలు, జీవనశైలి యందు ఆడంబరత మరియు కార్యదక్షతలో లేమి. ఏ మార్పు లేని, నీరసమైన ఉద్యోగాలు ఆరోగ్యకరములు గావు. ఇందు లక్ష్యము కేవలము ధన సంపాదన! దీనికై వారమున ఏడురోజులు, 24 గంటల వెట్టిచాకిరికి సమ్మతమై, ఒక స్థలములో, ఒకే కుర్చీ యందు కదలకుండా కంప్యూటర్ల ముందు

తమ అశక్తిని తెలియబరచినారు.



కాలము గడుపుటకు సిద్ధపడుచున్నారు. అంతేకాక లక్ష్యపూర్తికై ప్రాథమిక అవసరములను సైతము పక్కనబెట్టి పనిచేయుటకు (వర్కహాలిక్) అంగీకరించినారు. ఈవిధమైన ఉద్యోగ జగతి పరిణామమును కాల్ సెంటర్సు, 'బీ పీవో' 'ఎమ్. ఎన్. సీ' లతో సహా చిన్న, పెద్ద పరిశ్రమల అధిపతు లందరూ అనుభవించుచున్నారు. అట్టి ధనము యొక్క ఉపయోగమును తెలుసుకొనుటకు పూర్వము మనము గ్రహించవలసినది ఏమన, ధనార్జన మాధ్యమము ఏమిటి? దాని జీవన మెట్టిది ? దేనికై చేయుచున్నాము? దిశ ఏమి, లక్ష్య మేమిటి? మరియు భావి జీవనక్రమము ఎటుల నిర్ధారితమైనది? అను విషయములను లోతుగా అర్థము చేసుకొనవలయును.

## శీఘ్రగతిని పొందిన ఆర్థిక వికాసము

గడచిన మూడు సంవత్సరములలో కంప్యూటర్ రంగము (పరిశ్రమల సూచిక) తోపాటుగా, ప్రబంధక (ఏర్పాట్ల) రంగం, రాజ్యపరిపాలనారంగం మరియు విజ్ఞానం యొక్క విభిన్న రంగాలలో వచ్చిన మార్పులు, అందరికి ఆమోదయోగ్యమైన వికాశముల కారణమున భారతదేశ రూపురేఖలు మారిపోయినవి. సూచనా, సాంకేతిక రంగముల యందు క్రాంతి వలన అసంఖ్యాక సంస్థలు స్థాపించబడినవి. ఇంజనీర్లకు, మేనేజర్లకు, కంప్యూటర్ నిపుణులకూ మరియు శ్రామికవర్గము నందలి వ్యక్తులకు ఉద్యోగములు లభించుట మొదలైనది. ఆంగ్ల భాష మాధ్యమముగా విశ్వము ఒక విశ్వగ్రామముగా మారినది. రాకపోకలు సులభమై, వీసా అనుమతి ప్రక్రియలలో మార్పుల కారణమున భారతీయ ప్రతిభ అన్ని దేశముల యందు తన విజయపతాకమును ఎగురవేసినది.(బి.పి.వో) బిజినెస్ ప్రమోషన్ ఔట్ సోర్సింగ్ వలన అనేక ఉద్యోగములు భారతదేశమున వెలసినవి. భారతదేశమున నివశించుచూ, ప్రపంచ విలాసములను అనుభవించుచూ, అధిక వేతనములను పొందుచూ అప్పుడప్పుడు విదేశీయానము చేయుచూ మన అభిజాత్యవర్గము అస్తవ్యస్థమైన జీవనముతో సర్వదా పని ఒత్తిడితో తన విరామమును కోల్పోయినది. ఈ ప్రతిభాశాలుర వర్గము విశ్వమార్కెట్ నందు ఒక భాగమైనది. ఈ సత్యమును వారు గ్రహించుట లేదు. తీవ్రగతిన స్థాపించబడుతున్న మాల్స్, మల్టీప్లెక్స్‌లు, రిటైల్ స్టోర్స్ వీరిని ఇంకనూ ప్రేరేపించి, ఉన్మత్తులని చేయుచున్నవి. ఇంటి యందు సుఖసాధనములు పెరుగుట చూచుటకు కనులపండుగగా వున్ననూ, వారు ఈ సంబరములో ఏమి కోల్పోవుచున్నారో వారికి తెలియుటలేదు. సర్వస్వము కోల్పోయిన పిదప మేల్కొనుట బుద్ధిమంతుల లక్షణము గాదు.

## కార్యక్షేత్రములందు ఆధ్యాత్మికత, దాని అనివార్యతనూ తెలియజేయుచున్నాము

ఈనాడు కార్పోరేట్ జగతి యందు, గృహపరిశ్రముల కార్యక్షేత్రముల యందు ఆధ్యాత్మికత (స్పిరిచ్యుయాలిటీ యెట్ వర్క్‌ప్లేస్) కార్యదక్షత (కార్పోరేట్ వర్క్ ఎక్సలెన్స్) మరియు సామాజిక కట్టుబాట్ల (సి.ఎస్ ఆర్) అను విషయములపై చర్చలు జరుగుచున్నవి. గత మూడు సంవత్సరములుగా జరిగిన మార్పులు, మెల్లమెల్లగా అన్ని పరిశ్రమల నాయకులకూ లాభకరములై, అభినందనీయములైనవి. ప్రతికార్యకర్త దృష్టి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యముల వైపు మళ్ళినది. కొద్దిశాతంమంది లాభదాయక సమాజము

యొక్క రచనాత్మక కార్యక్రమములు చేపట్టి, గ్రామములను దత్తత తీసుకొని వాటిని అక్కడ అమలుపరచాలి. అఖిల విశ్వ గాయత్రీ పరివారము తన యువశక్తి (యూథ్ గ్రూప్స్ ) ద్వారా కొన్ని రోజుల క్రితము ముంబై (ఫిబ్రవరి 2006) వడోదర(ఫిబ్రవరి2007) మరియు బెంగుళూరు(ఆగష్టు 2007) లో ఈ 3 నగరములలో మూడు కార్యశాలలను (వర్క్‌షాప్) నిర్వహించి పవర్‌పాయంట్ సహాయముతో, పెద్ద పెద్ద తెరలపై ఒక వేయిమందికి పైగా మేనేజర్ల స్థాయికి చెందినవారికి జీవన పద్ధతి, యోగము, ధ్యానము, సమాజ సేవలపై అంశదానము మరియు సమయదానములపై శిక్షణా కార్యక్రమము నిర్వహించబడినది. దాని పరిణామముగా ఒక కార్యక్రమము నుంచి మరో సమాజోపకార కార్యక్రమము చోటుజేసుకున్నది. అనేకమంది ఆధ్యాత్మిక మంత్రచికిత్స, రేకీ, యోగచికిత్స, హెర్బల్‌హీలింగ్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, రహస్యమంతనములు మొదలగు విషయములపై తమ ఆసక్తిని తెలియబరచినారు.

## పదునాలుగు- మహానగరములలో యువసమూహ కార్యప్రణాళిక అమలు

గాయత్రీ పరివార్ యూథ్ గ్రూప్, అఖిల విశ్వ గాయత్రీ పరివార్ యొక్క యువ టెక్నీషియన్ల సమూహము ఎగ్జిక్యూటివ్‌లతో, మేనేజర్లతో కలిసి ఆవిర్భవించినది. వీరి ఎంపిక జాతీయ యువజాగరణా ఉద్యమమునకై ప్రాంతీయ యువవ్యవస్థ నిర్మాణముతో పాటుగా, కేంద్రము యొక్క మార్గదర్శనమునకై జరిగినది. వీరు ప్రస్తుతము ముంబాయి, వడోదర, సూరత్, బెంగళూరు, పూనె, ఢిల్లి- ఎన్ సి ఆర్ యందు తమ దైవికకార్యములలో సఫలతను పొందినారు. రాబోవు రోజులలో చెన్నై, హైదరాబాద్, కొల్‌కత్తా, లక్నో, లుథియానా, జైపూర్, అహ్మదాబాద్ మరియు నాగపూర్ లందు కూడా ఈ కార్యక్రమముల శాఖలు విస్తరించును. ప్రస్తుతం ఈ 14 స్థలములందు వర్క్‌షాప్ ప్రదర్శనల ద్వారా పూర్తి దేశమున క్రాంతికారీ అభియానమును నడిపించు ఆలోచన గలదు. అన్ని ప్రదేశముల యందు బీజారోపణ జరిగిపోయినది. క్రమముగా వర్క్‌షాపులు నిర్వహించి, యువశక్తికి శిక్షణ నిచ్చుటకై దేవ సంస్కృతీ విశ్వవిద్యాలయము నందు అధ్యాపకులను భర్తీ చేయుచున్నాము. శిక్షణా భాగముగా నగరములోని సఫలీకృత కార్యక్రమములలో రచనాత్మకతను పెంచుట మరియు ఆధ్యాత్మికతకు వలయు ముఖ్య గుణములను పెంచుట జరుగును. దీనియొక్క అతి పెద్ద సాఫల్యత మేమన, ధనవంతుల, వైజ్ఞానికబృంద అధికారుల సహకారము యుగ నిర్మాణ యోజన యొక్క శతసూత్ర కార్యక్రమమునకు అందగలదు మరియు ఆ ఆధ్యాత్మిక వికాశము వలన వారు దేశమాత యొక్క ఆరాధన చేయగలరు. ఆరోగ్యముగా చురుకుగా తయారగుటయేగాక, కుటుంబము సంస్కారవంతమై తమ సమృద్ధిని సరియై రీతిలో ఉపయోగించి సమాతాస్వరూపు లగుదురు.

## శుభారంభము మన ఇంటి నుండి మొదలుపెడదాము

దక్షత యొక్క వాస్తవిక ఆరంభము మన ఇంటి యందు మొదలగును. ఇంటి యజమాని తన నెలసరి ఆదాయమును, ఖర్చును సమన్వయములో వుంచుటకై ప్రణాళికబద్ధముగా ఇంటి సభ్యుల అవసరాలను చూసుకొనును. ధర్మపత్ని ఇంటిపని, పిల్లల పెంపకము వారి బాధ్యతలను స్వీకరించును. యజమాని స్వయంగా బయటి పనులలో రాత్రింబవళ్ళు పనిచేస్తూనే తన సమృద్ధికి ఉపాయమును వెతుక్కుంటాడు. భగవద్గీత యందు చెప్పబడినటుల కార్యాలయము, పరివారముల బాధ్యతలను

సమన్వయపరిచి, అందరూ ఎవరి బాధ్యతలను వారు నిర్వర్తించినపుడే 'కర్మయోగ' సాఫల్యము లభించును. ముఖ్యంగా స్త్రీకి. ఈనాడు ఇది జరుగుట కష్టమగుచున్నది. ఈ కర్మయోగ అనుకరణను ముందుగా మన ఇంటి యందు దింపుకొని పిదప కార్యాలయమున, పరిశ్రమల యందు, కర్మాగారములయందు ఆచరణలోకి తెచ్చినచో వాటి యొక్క శక్తి, ప్రతిష్ట పెరుగును. వ్యాధిగ్రస్తులై, కోరికలకు బలియై, క్రోధముతో, చిరాకుతో కూడిన వ్యక్తి దేశ ఆరోగ్యమునకు, సమృద్ధికి ప్రతిబంధకమగుటయే గాక పతన, పరాభవములను ఎదుర్కొనును. రాబోవు 3 సంవత్సరములలో ఆత్మనిర్మాణముచే ఆరోగ్య పరివారము, పారిశ్రామిక సంఘముల నవనిర్మాణము, సమాజ నిర్మాణము, యుగ నిర్మాణముల పంచవిధముల క్రియా పద్ధతిని అమలుజేసి పరిణామమును పొందవలెనని మా అభిలాష ! దీనివలన మన దేశము, విశ్వమునందు ఒక మహా శక్తిగా ఉద్భవించుననుటలో ఇసుమంతయూ సందేహము లేదు.

## సమాజమునకై ధన వినియోగము

ఉద్యోగస్తుల, పారిశ్రామికవేత్తల ధనము మనకు అవసరములేనప్పటికీ, యుగ పరివర్తనను అభివృద్ధిజేయు ప్రచారాత్మక, రచనాత్మక కార్యక్రమములలో వారి పెట్టుబడి వుండితీరవలయును! అది వారు వ్యాపన దృక్పథముతో చేయవచ్చును. సాహిత్య ప్రచురణ, ప్రసార మాధ్యమ పునరుద్ధరణ, ఆరోగ్యకర మనోరంజనము కొరకు సభ్యతాపూర్వక చిత్రముల అభినయ వర్గ నిర్మాణము, చిత్రప్రదర్శనము, పుస్తక ప్రదర్శనలు, మురికివాడల దత్తత, పర్యావరణరక్షణ కై వృక్షములను కాపాడుట మరియు నారీ స్వావలంబన కోసము కుటీరపరిశ్రమల అమలు, యువశక్తికి అవసరమైన లఘుపరిశ్రమల నిర్వహణ మరియు అట్టి కార్యప్రణాళికల గతిని పెంచుట మొదలగు సమాజాభివృద్ధి కార్యక్రమములకు ధనశక్తి అవసరమౌతుంది. వైకల్పికశిక్షణా తంత్రము మరియు ఆరోగ్యాభివృద్ధి యంత్రాంగమునకై ధన మవసరము. దేశమును రాజకీయనాయకులు పీల్చి పిప్పి చేయుచున్నారు. క్రొత్త జమిందారులనీ నిలబెట్టినారు. మనకు ప్రభుత్వేతర కార్యక్రమములపై మాత్రమే ఆశగలదు. స్వకార్య నిర్వహణ కవసరమగు ధనమును పారిశ్రామికవేత్తలు సమకూర్చగలరు. వారిని ఇందుకై ప్రేరేపించి, స్ఫూర్తిని కలుగజేసి, ఆధ్యాత్మికతను వారికి పరిచయము జేయడమైనది. దీనివలన వారి సమృద్ధికి ఏవిధమైన లోటు కలుగకపోగా మరింత ఇనుమడించును, అంతియే గాక వారి కార్యదక్షత కూడా మెరుగుపడును. ఆర్థికముగా వెనుకబడిన రంగములలో ప్రగతి, దేశ సమగ్రవికాశము కానవచ్చును. ఈ మహాయజ్ఞమున అందరూ పాలుపంచుకొనవలయును. దీనికి యజ్ఞకర్తలు మీరే !

# శతాబ్ది సమారోహమునకై కొన్ని స్మరణీయ కార్యములు

ఒక నిస్పృహ కర్మయోగి, బ్రాహ్మణ జీవనము గరిపిన గాయత్రీ వరపుత్రుడు, సాధకుడు, వేదమూర్తి తపోనిష్ఠుని జీవిత సారమును, సందేశమును జనుల వద్దకు చేర్చుటకు శతవిధముల ప్రయత్నించిననూ తక్కువగా అనిపించును. ఆయన జీవితము లేక మిషన్ (ఆశయము)ఒకదానికొకటి విడదీయరానివిగా అల్లుకుపోయినవి. అంటే వాటిని ఎట్టిపరిస్థితులలోనూ ఎక్కడా వేరు చెయ్యలేము. 24 గంటలలోని ప్రతి నిముషమును వారు యుగ నిర్మాణమునకై జీవించినారు. జీవితాంతము ఏ పురుషార్థములో లగ్నమైవున్నారంటే, వ్యక్తిని మార్చుటకు సాధనజేసినారు, కఠోర తపస్సు జేసినారు. యుగ నిర్మాణమునకై వ్యక్తి-కుటుంబ-సమాజముల త్రివిధ ప్రక్రియలను శుద్ధి గావించుటకై విచారక్రాంతి (ఆలోచన యందు మార్పు) జ్ఞానయజ్ఞమును నిర్వహించినారు. వారి జీవనములో ఇతరులకు తెలియని అద్భుతమైన, రహస్యమైన పక్షము గలదు! వారి శరీరమున జగజ్జనని నివాసముండును. అనేక శక్తుల నిక్షిప్త శరీర మది! ప్రతివొక్కరికి ఇది సజీవాద్భుతము.

ఈ వసంతఋతువు తరువాయి శతాబ్ద సంవత్సరమునకు 1000 దినములు మాత్రమే గలవు. చేరవలసిన గమ్యముతో పోల్చినచో ఇది అతి తక్కువ సమయము. చూస్తూచూస్తూ వుండగానే అవి గడిచిపోతాయి. కావున ఈ మహత్కార్యమును ఈనాడే, ఇప్పుడే ఈ క్షణమునుంచి మనము ప్రారంభించవలయును. మన మహానాయకుల ఆలోచనలకు కార్యరూపము నీయవలయును.

1. నారీ జాగరణ: 100 సంవత్సరములు :- భావసంవేదనల ప్రతిమూర్తి యొక్క సశక్తీకరణము, బాలికల శిశుహత్యా నిషేధము, కట్నకానుకలు లేని వివాహములు, ఆదర్శవివాహముల పరంపర.

2. యువ చేతనా జాగరణ : 54 కోట్లమంది యువకులను కలిగిన మన దేశమునకు వారి నేతృత్వ బాధ్యతను స్వీకరించగలిగిన వారికి మార్గదర్శనము కలుగజేసినచో స్వావలంబన, ఆరోగ్యము, శిక్ష మొదలగు విషయములపై వారి దృష్టి మరల్చి, వారికి నేతృత్వ శిక్షణ నిచ్చినచో 2015 వ సంవత్సరమునకల్లా దేశము యొక్క దిశను, గతిని మార్చవచ్చును.

3. సాధనా క్రాంతిని భారతదేశ మూలమూలలకు చేర్చవలయును: - ఏ ఉద్యమమైననూ కేవలము సాధన ఆధారముగా మాత్రమే సఫలమౌతుంది. యుగ నిర్మాణమున పాల్గొననివారిని లేదా మనతో జతకలుపువారిని మనము అధ్యాత్మము యొక్క మూలమర్మమైన 'జీవన సాధన' తో కలుపవలెను. ఈ పదము ధర్మము, సంప్రదాయము, జాతి, వర్గము మొదలగు భేదములకు దూరముగా యుండును. భారతదేశ నలుమూలలనూ సాధనామయము జేయవలయును. ఇది మన ఉద్యమము యొక్క మూలాధారము.

4. యజ్ఞమయ జీవనమును ఒక ఉద్యమముగా మార్చెదము : - జీవనము ఒక యజ్ఞము మరియు సమాజ సేవ! యజ్ఞమును పర్యావరణశుద్ధికై, ప్రచండ జీవన సాధనకై, దేశమాత సేవకొరకు మన ఆహుతు లిచ్చుటకై చేయవలెను. విభూతులను సద్వినియోగము చేయవలెను.

5. అందరికి ఆరోగ్యము, యోగము-ఆయుర్వేదముల వ్యాప్తి : - ఒక సమగ్ర చికిత్సల యొక్క పరిశోధన మరియు అనుసంధానము, అది సామాన్యవ్యక్తులకు సైతము లభ్యమగుట! యోగము, ఆయుర్వేదముల ద్వారా ఆధునిక చికిత్సా పద్ధతిని ఆధారముగా జేసుకుని ఒక సమగ్ర క్రాంతి ! పరిశోధనా మరియు అభివృద్ధి శాఖ స్థాపన (2007 విజయదశమినాడు శంఖుస్థాపన) దేవ సంస్కృతీ విశ్వవిద్యాలయ ప్రాంగణమున ప్రారంభమైనది.

6. ఆర్థిక స్వావలంబనము, స్వదేశీ, గో-వుత్పాదనల ద్వారా గోరక్షణ :- మన వ్యవసాయ ప్రధాన దేశమున వైకల్పిక జీవనభృతిని చూపి, రైతుల ఆత్మహత్యల కారణములను నశింపజేయుట! రైతులకు భూమండలీకరణము నుంచి రక్షణ! గో వంశ రక్షణ! యువకులకు ఉద్యోగావకాశములు!

7. పర్యావరణ రక్షణకై మేలుకొలుపు : (గ్లోబల్ వార్మింగ్) విశ్వ తాపమాన గరిమ వలన సంభవించు ప్రకోపముల బారినుంచి తప్పించుకొనుటకై రక్షణా కార్యక్రమములలో భాగము పంచుకొనుట, వాతావరణ రక్షణ, నీటితో మాత్రమే (ఎరువుల నిషేధము) వ్యవసాయము, మొక్కలను నాటుట, పెంచుట, చెత్త-కాలుష్య నివారణ, పుణ్యనదుల పునఃప్రతిష్ఠచే వాటిని తిరిగి ప్రాణదాతలుగా మార్చుట.

8. విద్యావ్యాప్తి సహాయముతో యుగపరివర్తన:- ఆలోచనాసరళిని పతన మార్గమునుంచి తప్పించుటకు ప్రజ లందరికి సద్‌జ్ఞాన ప్రాప్తి మరియు అందుబాటు. (పూజ్యవరుల 3200 పుస్తకములు, అమృతవాణి, సూక్తుల సందేశము, పత్రములు) ఆలోచనల ద్వారా మరియు భాషానువాద ప్రచురణల ద్వారా దేశ వ్యాప్తి, విశ్వవ్యాప్తి గావించుట! ముందుగా 40 పుస్తకములను 32 భాషలలోకి అనువదించి అందరికీ అందించుట. పుస్తకశాలల నిర్వహణ.

9. లోకరంజనముచే లోకకళ్యాణ క్రాంతి :- సంస్కృతీ భ్రష్టతను వ్యతిరేకించుట! విధేయపూర్వక, ఆరోగ్యకర వినోదముల నందించుట! ప్రేరణా గీతములు, ప్రదర్శనల వీడియోలు, చానళ్ళ ద్వారా మిషన్ యొక్క ఆదర్శములను, ఆలోచనలను శక్తివంతముగా వ్యాప్తి చేయుట.

10. వ్యసనములనుండి విముక్తి-సృజనక్రాంతి. ప్రమాదకరమైన మత్తుపదార్థములు, పొగాకు, మత్తు మొదలగు వ్యసనములనుండి దేశమును రక్షించుట. దీనికొరకు ప్రదర్శనలు, ర్యాలీలు, దేవదక్షిణలు మొదలగువానిని ఉపయోగించుకొనవలయును.

11. సామాజిక సామరస్య క్రాంతి :- వర్గ, జాతి, లింగ, ఉచ్చ, నీచ భేదములనుంచి సమాజమునకు విముక్తి! దేశ పటిష్టతకూ, సమైక్యతకూ ఉపయోగపడు కార్యక్రమములు చేపట్టుట! అశ్లీలతా, అస్వచ్ఛతల నుంచి దూరము.

12. దేవ సంస్కృతీ పరిశోధనా వ్యాప్తి ద్వారా వైజ్ఞానిక ఆధ్యాత్మికతను స్థాపించుట:- యావద్భారతదేశమున మరియు ప్రపంచమున ఈ పరిశోధనా సువినియోగము, గ్రంథసంకలనము, వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదమును అందరికి అందించుట ! దేవ సంస్కృతీ విశ్వవిద్యాలయము ద్వారా జరుగు కార్యక్రమములను విశ్వవ్యాప్తి గావించుట ! ఒకే సంస్కృతీ - ఒకే విశ్వమను భావనను వికసింపజేయుట!

13. కార్పోరేట్ ప్రపంచము నందు యువతను కార్యశాలల యందు నియమించుట :- భారతమును విశ్వమునందు ఆర్థిక మహాశక్తిగా తయారుజేయుట! దానికొరకై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, అన్య సాంకేతిక రంగములందు పనిజేయుచున్న యువకులను ఏకత్రితపరచి సమూహ నిర్మాణము (జి పి వై జి)చేయుట! వారి కార్యశాలల ద్వార విశ్వ మహారథులను ఆధ్యాత్మిక చేతనతో కలుపుట.

14. శ్రీమంతుల, అభిజాత్యుల, ధనిక వ్యాపార వర్గముల సామాజిక బాధ్యతలను నిర్ణయించి (సి ఎస్ ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) వాటిని సేవా, సాక్షరత వ్యాప్తి, చెత్తాచెదార నిర్మూలన, యోగ ఉద్యమ వ్యాప్తి, యువకులకు ఉద్యోగావకాశములను కల్పించుటలో వినియోగించుట! మహా విద్యాలయములు, ప్రాథమిక పాఠశాలల నుంచి మాధ్యమిక విద్యాలయముల వరకూ వాటి ఆదాయము నుంచి ఒక భాగమును యుగపరివర్తన యోజన యందు వినియోగించుట!

## ఈనాటి వరకూ సాధించినవి

ఇది ఒక విస్తార అంచనా మాత్రమే! ఇందు మార్గదర్శకులూ, అనుయాయులూ అందరూ కలరు. శతాబ్ద సంవత్సర రూపురేఖలను తయారుజేయు, ఏకవర్ష ప్రణాళికకు ఇంకనూ రూపునీయ లేదు. ఈమధ్య మన ఉద్యమము క్రమముగా శక్తివంతమైనది. శాంతికుంజ్‌లో వ్యవస్థాభివృద్ధి, విభిన్న క్షేత్ర కేంద్రములందు మరియు 11 ఉపక్షేత్రముల యందును (జోనల్, సబ్ జోనల్ సెంటర్స్) సుమారుగా 108 కేంద్ర-ఉపకేంద్రముల మాధ్యమ సహాయముతో సమస్త భారత గ్రామగ్రామముల వరకు తన ఉనికిని, శాఖోపశాఖల వలె వ్యాపింపజేసింది! మిగిలిన స్థలముల యందు వ్యాపింపజేయుటకై నవంబర్ నుండి 2007 నుండి 2008 వరకు 24,000 ప్రత్యేక కార్యక్రమముల సహాయముతో రణనీతిని తయారుజేసినాము! భారతీయ సంస్కృతీ జ్ఞాన పరీక్ష, సంస్కృతీ శిక్షణ, నారీజాగరణ మరియు ప్రజ్ఞామండల శిక్షణల శృంఖల అనవతరముగా సాగుచున్నవి. పుస్తక ప్రదర్శనలు దేశ నలుమూలలా జరుగుచున్నవి. దేశం మొత్తమ్మీద 108 కి పైగా సాహిత్య విస్తార బృందప్రక్రియలు తయారైనవి. శాంతికుంజ్‌లో నిరవధిక సాధనా, కార్యకర్తల శిక్షణా జరుగుచున్నవి. పలు ప్రాంతముల నూతన వ్యక్తులు ఇందు పాల్గొనుచున్నారు. దేవ సంస్కృతీ విశ్వవిద్యాలయము తన చరమ ప్రగతి సోపానములను అధిరోహించుచున్నది. నూతన విషయముల, అధ్యాపకుల, విద్యాలయ విభాగముల స్థాపనతోపాటుగా దూరప్రాంతములవారికి ఇంటి నుండి విద్య గరుపుటకై యంత్రాంగము (దూరవిద్యాబోధన) ప్రారంభమైనది. రాబోవు 5 సంవత్సరములలో భారతదేశము నందే గాక విశ్వమునందు తక్షశిల, నలందా విశ్వవిద్యాలయముల స్థాయిలో విశ్వవిద్యాలయములు స్థాపించబడుటకు ఈ అన్ని విషయములు నిరంతర కార్యప్రగతి సాధిస్తూ ముందుకు సాగుతున్నవి.

## ఇంకనూ సాధించవలసినది

1. సాధనా సూత్రముల ఆధారముగా సకల వ్యవస్థలనూ-సాంప్రదాయములనూ ఒక్క త్రాటిపైకి తేవలయును. ఆధ్యాత్మ మర్మమును తెలిపి వారిని యుగ నిర్మాణము నందు తమ వంతు కార్యమును నిర్వహించు నటుల స్ఫూర్తిని కలుగజేయవలయును. దేశ ధర్మం పట్ల వారిలో జాగరూకత తేవలయును. జీవన సాధన యొక్క వ్యావహారిక సూత్రములను వారి ముందుంచవలయును.

2. దీపయజ్ఞముల ద్వారా సామాన్య మానవు లందరూ అనేక ఉద్యమ సంబంధిత కార్యక్రమముల యందు పాల్గొనవలయును. అందరి జీవితమును యజ్ఞమయము చేయుటకై అవసరమగు శిక్షణ నీయవలయును. దీపముల, అగరబత్తిల సమక్షమున, వాటి సాక్షిగా అందరికీ సమృద్ధి కలుగజేయుటలో, సంస్కారవంతమైన దేశమును తయారుజేయుటలో భాగస్వామ్య సంకల్పము.

3. నిరుద్యోగులనూ, విద్యార్థులనూ మన మిషన్ యందు జోడించుటకై యువకులు సకల క్షేత్రముల ఉద్యమముల యందు పాల్గొనవలయును. యువమండల నిర్మాణం, జిల్లా స్థాయిలో యువచేతనా శిబిరమును స్థాపించుట, ప్రాంతీయ యువ శిబిరముల యందు ప్రగతి సమీక్ష, విదేశీవాసులైన యువకులతో మండల నిర్మాణము.

4. మహిళా మండలులను, ప్రజ్ఞామండలములను శక్తివంతము గావించుట, వీటిని ఆర్థికశక్తి గలిగిన ఆధ్యాత్మిక ఉద్యమములుగా తీర్చిదిద్దవలయును. వారి కార్యక్రమముల ద్వారా సంస్కార ప్రధాన, స్వావలంబ ప్రధాన కార్యక్రమముల యందు శిక్షణ నీయవలయును. కట్నము, అశ్లీలతా నివారణా సంబంధిత బాధ్యత స్వీకరణ.

5. ఆపదలలో సంరక్షణా ఏర్పాట్లు, పర్యావరణ రక్షణ, మత్తుపదార్థముల వ్యతిరేకత మొదలగు వాటియందు శిక్షణ, వాటి బాధ్యతా నిర్వహణ! ర్యాలీ, సహాయనిరాకరణ ఉద్యమములు, ప్రదర్శనల సహాయముతో భారతదేశమును 2015 వ సంత్సరమునకల్లా పూర్తి వ్యసనముక్తము గావించుట.

6. శతాబ్ది సమారోహముల యందు పాల్గొనువారు కనీస సాధన, చెట్లు నాటుట, సంవత్సరమున కొకసారి శాంతికుంజ్ యందు శిక్షణ గైకొనుట, తమ వంతు బాధ్యతను సఫలముగా, ప్రణాళికాబద్ధముగా నిర్వహించుట కొరకు తత్సంబంధిత శిక్షణాశిబిరములలో పాల్గొనుట.

7. పరమపూజ్య గురుదేవుల సాహిత్యము ప్రజ లందరికీ జేరవలయును. కనీసము 10 పుస్తకములైనా ప్రతి ఇంటా వుండవలయును. 40 క్రాంతిధర్మీ సాహిత్య పుస్తకములను, ఇతర భాషలలోకి అనువదించి అందరితో చదివించవలయును. అనువాదముల భాషాంతర ప్రచురణలకై వలయు నిధుల సేకరణకై భావనాశీలురకు ఆహ్వానము! చేతిసంచి యందు గ్రంథాలయము (ఝోలా పుస్తకాలయ్), జ్ఞానరథము, ప్రజ్ఞావాహనముల క్రమము అన్ని జిల్లాలయందునూ జరుగవలయును. కనీస లక్ష్యము, దానిని సాధించుటకు ఒక సక్రియ ప్రణాళికను తయారుగా వుంచుకోవలయును.

8. ఉద్యమ దృష్టిలో ఏయే ప్రదేశములకు మన ఆధ్మాత్మిక, ఆలోచనల ఉద్యమము చేరలేదో, ఎందుకు చేరలేదో, ఎలా చేరునో ఈ విషయములలో కార్యశాలల(వర్క్ షాప్) యందు మార్గదర్శనము నీయబడును. తమ జిల్లాను 'సమన్వయ సమితి' గా తయారుజేసి ఈ కార్యమునకు పూనుకొనవలయును. నిష్క్రియంగా పడివున్న ప్రతి ప్రజ్ఞామండలి, చరణపీఠము, శక్తిపీఠము తమ వంతు బాధ్యతలను సఫలీకృతముగా పూర్తిజేయుటకు కార్యప్రణాళికను తయారుచేసి కేంద్రమునకు పంపవలయును.

9. ప్రతిజిల్లా, ఒక గ్రామమును దత్తత తీసుకొని దానిని ఆదర్శగ్రామము లేక ఆదర్శపేటగా తీర్చిదిద్దవలయును. గుర్తుంచుకోవలసిన విషయమేమన, అచట మిషన్ యొక్క ప్రతి ప్రణాళికనూ అమలుపరచవలయును.

10. కేవలము నీరు, సూర్యరశ్మితో ఎరువులు లేని పంటలు పండించుట మన ఇంటినుంచి ప్రారంభించెదము. పెద్దల స్మృతిచిహ్నముగా చెట్లను నాటుట, ప్రతి జిల్లాలోనూ ఒక మురికివాడను దత్తత తీసుకొని దానిని సంస్కారవంతముగా, స్వచ్ఛతకు మారుపేరుగా రూపుదిద్దవలయును. అచ్చట నిరక్ష్యరాస్యతను తొలగించు ప్రణాళికను తయారుచేయవలయును.

11. వైకల్పికఊర్జారంగమున నూతన ప్రయోగములకై సమ్మతించవలయును. నీరు, విద్యుత్తులను వాడి పొదుపు చేయవలయును. మన ఇళ్ళను వాతావరణమునకు అనుకూలముగా వుంచవలయును. మనము సజీవ చైతన్యముల వలె 21 వ శతాబ్ద సమాజ నమూనాగా ఆవిర్భవించవలయును.

12. అశ్లీలత మరియు మనోరంజన సాధనములతో జరుగుతున్న సమాజ హానిని నిరోధించి, మట్టుపెట్టుటకై ఒక సక్రియ ఉద్యమమును నడుపవలయును! ప్రజలను జాగృతము చేయవలయును. అశ్లీల (పోస్టర్ల)ప్రదర్శన పటములు, ప్రకటనా పత్రములను ప్రతినెలా తగులబెట్టవలయును. వాయిద్యములతో ర్యాలీలు, జానపదనాటకములు, ప్రేరణాగీతములు లోకమంగళ రూపమున కనిపించవలయును. దీనికై ప్రతి స్థలమునందు శిక్షణ నీయవలయును.

# శతాబ్దీ సంవత్సరమునకు ముందు మూడు సంవత్సరాలలో ముప్పది సంవత్సరములకు సరిపడు కార్యసఫలతను సాధించవలెను

## 2008 వ సంవత్సర కార్యప్రణాళికను చక్కగా అర్థము చేసుకొని కార్యోన్ముఖులు గావలయును

### ఎంత సమయము మిగిలినది

ఈ వసంతపంచమి ఫిబ్రవరి 12 నుండి ప్రారంభమై, ఫిబ్రవరి 2012 వరకూ కేవలము ------- *(ఇక్కడ కౌంట్‌డౌన్ చదివినరోజుకు చేసుకోవాలి)* రోజుల వ్యవధి గలదు. రాబోవు 3 సంవత్సరములోని ప్రతి సంవత్సరములలోని ప్రతి క్షణము ప్రతివొక్కరికీ, విశ్వమానవతకీ మహిమాన్వితమైనది. 30 సంవత్సరములలో చేయగలిగిన కార్యమును కేవలము 3 సంవత్సరములలో చేయవలయును. ఈ మహత్కార్యము, వీరలంఘనము విశ్వ ఆధ్యాత్మికతకు ఒక క్రొత్త దిశ నాపాదించును. యుగ పరివర్తన ఎట్లు జరుగును అనేదానికి మార్గదర్శకమగును. ప్రజల యందు ఆశావాదము ఉదయించును. ఇందు అందరి సహకారము, సక్రియత అనివార్యము. అన్ని వర్గముల ప్రతిభపై ఆపేక్ష గలదు. ఈ దిశయందు సక్రియ సంఘటనల భాగస్వామ్యము అవసరము మరియు ప్రతి వ్యక్తి యందలి ప్రతిభ విస్ఫోటకము వలె బహిర్గతమవవలయును. తన పరివర్తనతో పాటుగా ఇతరులను సన్మార్గులను జేయుటకై తమని తాము ఉన్నతులుగా తీర్చిదిద్దుకొనుటకు సిద్ధపడవలయును.

### ఆరంభమెటుల జేయవలెను?

1. పరమపూజ్య గురుదేవుల గురించి అందరికీ తెలియజేయవలెనని, వారి నడవడిక, సాధన, తపస్సు, స్థాపనల గురించి విస్తారముగా చెప్పవలయు ననే నా అభిలాష సహజము, కానీ మనయందు ఆ గురువు లక్షణములు, వారి ఆలోచనలు, వారి నడవడిక ముందుగా కనిపించవలయును. వారి సిద్ధాంతములు మన ఆచరణలో కనిపించవలయును. గురుదేవుల సహచరులు, వారితో పనిజేసిన మన శ్రేష్ఠపరిజనులు ఈనాడు కార్యకర్తలుగా యున్నారు. వారు ఈ పదవీబాధ్యతలను వీడలేకపోవుచున్నారు. వారు భావితరముల వారికి ఈ పదవీబాధ్యతలను అప్పజెప్పి, తమను మరింత ఉన్నత స్థానములకై అర్హులను గావింప ప్రయత్నము జేయవలయును. ఈనాడు ప్రాముఖ్యత లేని, నిరువుగప్పిన నిప్పు వంటి ప్రతిభావంతులని బయల్పరచ వలయును. వారు మన (మిషన్) ఉద్యమమునకు మూలస్తంభములు మరియు పునాదిఱాళ్ళ వంటివారు. రాబోవు రోజులలో ప్రతి స్థలమున వారి సన్మాన సభలు జరుగును. గురుదేవుల సహచరులు తమ అనుభూతు లందలి గురుదేవుల స్వరూపమును అందరికీ చూపించవలెను. వారు పదవీ విముక్తులు గాకపోయినచో ఈ మహత్కార్యములో పాలుపంచుకొనజాలరు. 2008 వ సంవత్సరములో వారందరూ పదవీ విముక్తులై, పరిపక్వ, నూతనతరము పై బాధ్యతను మోపి, వారికి మార్గదర్శనము చేయుటతోపాటు తమను వారికి

సంరక్షకులుగా భావించవలయును. వివాదముల సమయమున శాంతివహింపవలయును. గురుదేవుల సూక్ష్మ సన్నిధి యందు అందరూ కలిసి ఒక ఆదర్శ పరివార స్వరూపమును తమ తమ ప్రాంతముల యందు స్థాపించవలయును. దీనివలన సక్రియ ప్రణాళికలకు వ్యావహారిక రూపునీయవచ్చును. మరియు ప్రజల గౌరవమునకు అర్హులగుదురు. సాక్షాత్తు భగవంతునితో కలిసి జీవించినవారిని దర్శించి, వారి అనుభూతులను పంచుకుని, వారి ఆశీస్సులతో ధన్యులగుటకై ప్రజలు ఉత్తేజితులూగుదురు. దానివలన మన ఉద్యమము మరింత శక్తివంతమై, ఉద్ధృతమగును.

## ప్రతి ఇంటికీ, ప్రతి గ్రామమునకు మన ఉద్యమము చేరవలెను

2. 108 క్షేత్రములుగా, ఉపక్షేత్రములుగా మన సైన్యము, సత్తా విభజింపబడి ప్రతి గ్రామము నందలి ప్రతి ఇంటికీ మన ఉద్యమమును జేర్చుటకు శాంతికుంజ్ నందు శిక్షణ మరియు మార్గదర్శనము ఇవ్వబడుచున్నది. దీనికి మొదటిమెట్టుగా 21,000 విద్యావ్యాప్తి కేంద్రములను ఈ 2008 వ సంవత్సరమున ప్రారంభించుచున్నాము. 2007 నవంబర్ 25న అగ్రదూతలు పలుప్రాంతములకు శిక్షణ నీయుటకు బయలుదేరినారు. వీరందరూ కలిసి మార్చి 2008 కల్లా 24,000 ఆయోజనములను, 2,50,000 మంది ప్రజలను మేలుకొలుపు కార్యమును పూర్తిజేయుదురు. లక్ష్య మేమనగా 2010 లొ 1,50,000 సంవత్సరమున కల్లా ప్రతి గృహమూ ఈ యుగనిర్మాణ గంగ యందు మునకలేయవలెను. ఈ కార్యమును పూర్తిజేయుటకు అనేకమంది స్వయంసేవకులు, సమయదాన మిచ్చినవారు, 36 రూప్యముల ధర గల పుస్తకమాలను ప్రజల కందజేయవలెనని మా ఆశయము. భాషాంతర అనువాదములు వేగముగా జరుగుచున్నవి. మరియు 2010 వ సంవత్సరమునకు ముందుగా 32 భాషలలో గురుసత్తా యొక్క ఆలోచనలను, వారి సిద్ధాంత సారాంశములను 40 పుస్తకముల రూపములో ప్రతి ఇంటికి చేర్చవలయును. దీనికై అనువాదకుల, శ్రీమంతుల, భావనాశీలుర అవసరము అధిక సంఖ్యలో గలదు. తమ సౌజన్యముతో తమ ప్రియతముల జ్ఞాపకచిహ్నము ఈ కార్యమును విజయవంతము చేయుటకు వలయు 'భాషాంతర నిధి' ని స్థాపించవలయును.

3) విద్యావ్యాప్తి సకల సమస్యలకూ సమాధాన మీయగలదు. దీనికై వలయు పెద్ద ప్రణాళిక సిద్ధమైనది. అనేకమంది ప్రతిభావంతుల సహాయముతో ఈకార్యమును సాధించవచ్చును. విదేశీ భాషలలో, ఆంగ్లమున, 14 ప్రాంతీయభాషలలో, క్షేత్రీయభాషలలో, భోజ్‌పురి, అవధీ, నిమాడీ, మాల్వీ, మార్వాడీ, హరియాణాలలో వాటిని చదివి వినిపించు కార్యక్రమము చేపట్టవలయును. ఈ పుస్తకముల 'ఆడియో బుక్' (పఠనమును రికార్డ్ జేయుట) కూడా చేయవచ్చును. వీటన్నిటికీ వలయు సాధనముల అవసరము చాలా వుంటుంది.

4) కొన్ని సమస్యలను చాలా వేగంగా యుద్ధప్రాతిపదికపై పరిష్కరించవలయును. అందు కొన్ని..

అ) గ్లోబల్ వార్మింగ్ (పరిమితిని అధిగమించుచున్న భూమండల ఉష్ణోగ్రత) : దీనినుంచి ప్రపంచమును కాపాడుటకు కేవలము నీటితో వ్యవసాయము, మొక్కలు నాటుట, పర్యావరణ వాహిని, అగ్నిహోత్ర ఉద్యమము, గో సంరక్షణ మరియు ప్రతి స్థలమునా స్మృతి వాటికల స్థాపన.

ఆ) సంస్కృతీ భ్రష్టత నివారణ: ఆరోగ్యకర మనోరంజనము, దేశభక్తి ప్రధాన ఉల్లాస కార్యక్రమములు, అశ్లీలతా విరోధ అభియానము, పోటీ ప్రదర్శనలు, భూమండలీకరణల గురించి అందరికి వివరణ!

ఇ) 2011 వ సంవత్సరమున కల్లా వ్యసన విముక్తికై సంకల్పము: దీనికై యువశక్తి, నారీశక్తుల సహాయముతో ఉద్యమము చేపట్టి ప్రభుత్వముపై ఒత్తిడి కలుగజేసి వ్యసనముల వలన కలుగు నష్టములను ఉదాహరణపూర్వకముగా అందరికీ తెలియజేయుటకు ఒక సక్రియ నాగరిక-నేతృత్వకర్తల సంఘమును స్థాపించవలయును.

ఈ) శిక్షారంగమున (చదువు) ఒక పరివర్తనా క్రాంతి! చదువును వ్యాపారముగా మార్చిన వైఖరిని ప్రజ లందరికి అర్థమగునటుల తెలుపుటకు, వారిని జాగృతము జేయటకు ప్రజల, కార్పోరేట్ ప్రముఖుల సహకారము! శిక్షను విద్యతో కలిపి నైతికవిలువల ఆధారముగా ప్రతిఒక్కరు విద్య గరుపుటకై సులభీకరణము! సమాజమును జ్ఞానవంతము చేయుటకై విద్యాలయములు, మహావిద్యాలయముల (సంస్కృతీ జ్ఞానపరీక్ష, సంస్కృతీ జ్ఞానప్రదర్శన, శిక్షణాకేంద్రము, సంస్కృతీమండలము) ద్వారా 'దియా' (డి ఐ వై ఎ) ఉద్యమమును వ్యాపింపజేయుట.

ఉ) శిశు హత్యల శాపమునుంచి 2011-2012 సంవత్సరమునకల్లా ఉద్యమ సహాయముతో విమోచన.

ఊ) అందరికీ ఆరోగ్యము: దేశవ్యాప్తముగా ఆరోగ్యరక్షణకై 'ఆరోగ్య సంరక్షకుల' సమూహమును తయారుచేయుట, యోగము, ఆయుర్వేదము, వైకల్పిక చికిత్సల ద్వారా అందరికీ ఆరోగ్యము! శిక్షణ తీసుకుంటున్న ఒక దళమును దేవసంస్కృతి విశ్వవిద్యాలయము తయారుజేయుచున్నది. దీని ప్రారంభము ఉత్తరాఖండ్ నందు జరుగును. 2012-2012 వ సంవత్సరములో పరిశోధన మరియు చికిత్సా సదుపాయము సిద్ధమై, అచ్చటనుంచి విశ్వ ఆరోగ్యమునకు ఒక క్రొత్త దిశ చూపించబడును.

5) ఏ కార్యము మొట్టమొదట? ఏది తరువాత? అను వ్యర్థ ఆలోచనమాని, ఆలసింపక ప్రణాళికకు కార్యరూపము నివ్వవలయును. మన మిషను యందలి ఏడు ఉద్యమాల గురించి అందరికీ తెలియును. సాధనాపూర్వక ఉద్యమము మన ఆధారము. జీవనసాధన ప్రఖరమైనచో అట్టి ఆధ్యాత్మిక ఆధారముతో మిగిలిన ఆరు ఉద్యమములు విజయవంతమగును. శిక్ష, ఆరోగ్యము, స్వావలంబనము, పర్యావరణము, నారీ జాగరణ, చెడును నిర్మూలించుట, వ్యసనముక్తి 2008 వ సంవత్సరమునకల్లా కనీసము రెండు-మూడు ఉద్యమములను మొదలిడవలయును. వాటి కార్యక్షేత్రమును నిర్ధారించి, మన లక్ష్యమును సాధించ వలయును. అన్ని రంగముల యందు ఈ ప్రణాళిక కార్యరూపమును ధరించుట అనివార్యము

6) యువసమ్మేళనములు, కార్పోరేట్ నైపుణ్యం గల కార్యశాల(వర్క్‌షాప్)లు పలుచోట్ల ఏర్పాటు చేయబడినవి. దీనివలన అనేక లాభములు గలవు! అధిక మహత్వమైనది 'అనుయాజ్'(ఫాలోవర్స్, త్యాగనిరతులు). తరువాత పలుప్రాంతములలో యువమండలములు, ప్రణాళికలు, కార్యతంత్రములు స్వాలంబనా పద్ధతులు సిద్ధముగావించుకొనవలయును. ఉద్యమము ఉద్ధృతమగుటకు వ్యూహరచన, సామాజిక బాధ్యత, గమ్య సాధనకై ప్రణాళిక, గమ్యములు సిద్ధపరచుకొనినచో నిశ్చయముగా మన అస్థిత్వమును ఋజువుజేసుకొనవచ్చును.

7) మన వెబ్‌సైట్ ''ఎడబ్లూజిపి. ఒఆర్‌జి'' యందు 1940 నుండి 2004 వరకు ప్రచురితమైన అఖండజ్యోతి, ఇతర ప్రచురణలు అందరికి అందుబాటులో గలవు. ఇది అతి ప్రముఖ మాధ్యమము.

అందరూ దీని లాభమును పొందుటకై వారికి ఈ వెబ్ సైట్ గురించి తెలియజేసి, వారిలో ఉత్సాహమును, ఉత్కంఠతనూ ప్రేరేపించవలయును. దానికై శిక్షణ ఇవ్వవలయును. ఇందు పాఠకులు తమ అభిప్రాయములను, సలహాలను తెలుపవచ్చును. మెయిల్ జేయవచ్చును.

8) ఈ సంవత్సరము ప్రచురణల వ్యాప్తికి ప్రాముఖ్యత నిచ్చినాము ! ప్రతివొక్కరు మఱో పాఠకుని తయారుజేసినచో త్వరలో పత్రికల ప్రచురణ రెండింతలై జిజ్ఞాసులను జేరును. అఖండజ్యోతి, యుగనిర్మాణ యోజనా, యుగశక్తి గాయత్రి (తెలుగు, గుజరాతీ) అఖండజ్యోతి (బెంగాలి, అస్సామి, ఒరియా మరియు మరాఠి)లతో పాటుగా ప్రజ్ఞాఅభియాన్ 'పాక్షిక' ను కూడా చదివి, చదివించవలయును. ప్రతి విక్రయదారుని పాఠకునిగా, ప్రతి పాఠకుని పరిజనునిగా, ప్రతి పరిజనుని సమయదాన సైనికునిగా తయారుజేయుట మన లక్ష్యము! నిశ్చయముగా పెద్దయెత్తున పరివర్తన జరుగుచున్నది! ఈ మహాక్షణములను వృథాజేయక, యుగనిర్మాణమున పాల్గొని, యుగకర్తలుగా మారవలయును.

## వసంతఋతు పిలుపునకు మేలుకొనినచో, వేయి దినములలో తప్పక యుగనిర్మాణము జరిగితీరును

### ఉల్లాస,ఉత్సాహముల భావోద్రేక సమయము

వసంతఋతువు, శిశిరఋతువు యందలి చల్లదనమునకు స్వస్తిపలుకును. వసంతము అను పదము వాతావరణమున, తనువు మరియు మనస్సున వేడిని, వెలుతురును, సక్రియా సంకల్పమును, ఉత్సాహ, ఉల్లాసములను తనతో తీసుకొని వచ్చును. అది సత్కార్యములకై ప్రేరణ, ఆత్మప్రకాశములను కలుగజేయు సమయము. నలుదిక్కులా పొగమంచు తొలగిపోవును. శిశిరమున అస్పష్ట వాతావరణమున మానవ జీవనము వడలి, కుచింపబడియుండును. చలిమంటల వేడి యందు తమను దాచుకొని, కంబళి యొక్క నులివేడిమిని ఆస్వాదించుచూ, వారి జ్ఞానమును తమోగుణ మావరించి, వారిని బద్ధకస్తులను జేయు వేళయది. తమోగుణము పెరుగుకొలదీ, అంతఃకరణ మరియు ఇంద్రియములలో అంధకారము, దుష్ప్రవర్తన, బద్ధకముల వలన వ్యర్థ క్రియలలో మునుగుదురు. మరియు నిద్ర, మోహముల వంటి చేష్టలు ఉద్భవించును. (భగవద్గీత 14 అధ్యాయము, 13వ శ్లోకము) మరి దీనికి సమాధాన మేమిటి? ''ప్రకాశం చ ప్రవృత్తిం చ మోహమేవ చ పాణ్డవ'' అనగా ప్రకాశము, ప్రవృత్తులు మోహమునకు దూరముగా త్రిగుణాతీతము గావలెనని! ప్రతి వసంతమూ ఆ స్థితిని కలుగజేస్తూ ఒక క్రొత్తదనముతో, కర్తవ్యమును గుర్తుజేయుటకై వచ్చును.

### గురుదేవుల జీవన వసంతము

పరమపూజ్య గురుదేవులు తమ ఆధ్యాత్మిక జన్మదినమును వసంతపంచమినాడు జరుపుకుంటారు. అదేరోజు సరస్వతీ దేవి అవతరించినది. గాయత్రీ పరివార్ ఉద్యమము మొదలైనదీ అదేరోజు. 1923 వ సంవత్సరమున గురుదేవుల జీవితమున వారి గురుదేవుల ఆగమనముతో, అఖండదీపము ప్రకాశించినది. మరియు వారి దివ్య నిర్దేశములు ఒక దివ్యజీవనమునకు, సాధనాసమరమునకు శ్రీకారమును చుట్టినది. 1911 వ సంవత్సరమున జన్మించిన ఈ మహాపురుషుని జీవితమున జనవరి 18, 1926 వ సంవత్సరమునాటి బ్రహ్మముహూర్త పావన సమయమున ఒక మాహాత్మ్యము జరిగినది. హిమాలయవాసి, సూక్ష్మరూపధారి అయిన గురుసత్తా ఆగమనము ఆవల్ఖేడా యందలి గురుదేవుల ఇంటి యందు జరిగినది. హిమలయ దివ్యశక్తుల, ఋషుల సందేశమగు ''వసంత ఆగమనము జరిగినది'' అని తెలిపి, ఇక గురుదేవుల జీవన సరళిని మార్చుకొనమనియు, నిండు యౌవన త్యాగమునకు, వైరాగ్యమునకు సిద్ధపడమనియు తెలియజేసిరి.

నిత్య సహస్ర గాయత్రీ మంత్రపఠనముతో తాపసిగా మారి అందరికీ వెలుగునిచ్చి మరియు సంవేదనల వ్యాప్తిని కలుగుజేసి ఒక అఖండజ్యోతి పరివారమునూ, అఖిల విశ్వ గాయత్రీ పరివారమును ఆరంభించవలసినదిగా, ప్రజలలో సాంస్కృతిక చేతనా సంచారమును గావించ వలసినదిగా, సత్యయుగమును తిరిగి తోడ్కొనిరాగల పరమ పురుషార్థమును పొందవలసినదిగా సెలవిచ్చినారు. ఈ సందేశము ఒక నూతన జీవితమునకు నాంది పలికి, ఒక అవతార పురుషుడు ఉదయించినాడు. ఆరోజునుండి ప్రజ్జ్వలిత అఖండజ్యోతి ఈనాటి వరకూ నిరంతరంగా 82 సంవత్సరములుగా వెలుగుతు చరిత్రను

నెలకొల్పినది. మరో 18 సంవత్సరములలో పూర్తి వంద సంవత్సరములు నిండును. నిరవధికముగా వంద సంవత్సరములు జరుగు ఈ యజ్ఞము బహు అరుదు.

## మన పరమ సౌభాగ్యము

మహామహిమాన్విత దివ్యసత్తాతో కలిసిన మనమందరమూ చాలా సౌభాగ్యవంతులము. వసంతఋతు ఆగమనంతో వెలయు ఉల్లాస, ఉత్సాహములను నిరోధించుట కష్టతరము. అంతఃపటలమున ఉదయించు ప్రచండ జ్వాల, జీవన కాయకల్పమును చేసితీరును. గురుదేవులు దీనిని శక్తిపాతము (ఆదర్శములపై అమిత ప్రేమ) కుండలినీ జాగరణ(వివేకము, కరుణ జాగృతి)లతో పోల్చెదరు. ఫిబ్రవరి1978 నాటి వసంతపంచమినాడు వారి చారిత్రాత్మక ఉద్భవమును విన్న వేలకొలది కార్యకర్తలు తమ ఇల్లు వాకిళ్ళను వదిలి వచ్చేసినారు. అదే శక్తిపాతమునకు ఉదాహరణ! అదేగదా కుండలినీ జాగరణ! సామాన్య వ్యక్తులను సాక్షాత్ భగవంతుని సహచరులుగా, అంగాంగములుగా మార్చివేసినారు!

## ఇది క్రాంతికారీ వసంతము

పరమపూజ్య గురుదేవులు మరియు యుగనిర్మాణ ఉద్యమము బింబ-ప్రతిబింబములు, వారికేదీ స్వంతము గాదు, పరాయిదీ గాదు. ప్రతి శ్వాస గాయత్రీ యజ్ఞమునకై, యుగనిర్మాణమునకై వినియోగించినారు. ప్రతి మహిమాన్విత కార్యక్రమమును, వారు వసంతపర్వమునందే ప్రారంభించెడివారు. ప్రతి వసంతపర్వమునందు ఒక వెఱ్ఱిఉత్సాహము, ఆశలు- సమాజకళ్యాణమునకు, ధర్మమూ మరియు సంస్కృతీ సేవలకై తపన ఉదయించును. అదే పరంపరను వారి తరువాత పరమ వందనీయ మాతాజీ నిర్వహించినారు మరియు వారి ఉత్తరాధికార సత్తా-జ్ఞానయజ్ఞము యొక్క ఎఱ్ఱని కాగడ ప్రతీక రూపమున అఖండజ్యోతి(1994) ని నిరవధికముగా నడిపించుచున్నారు. అదే క్రమమున దేవ సంస్కృతీ దిగ్విజయము మహాపూర్ణాహుతి పురుషార్థము, సాధనా వ్యాప్తి మరియు విద్యావ్యాప్తి సంకల్పములు జరిగినవి. ఈ క్రాంతికారీ ఉద్భవము కూడా అదే సమయమున జరిగినది. అందు మనమందరము రాబోవు 3 సంవత్సరములు (ఫిబ్రవరి 8, 2011 వసంతపర్వము) ప్రతిబద్ధులమవవలెను. అట్టి గురుసత్తా చేతన, శరీరరూపమున అవతరించిన శతాబ్దీవర్షమునకు శుభారంభ ఘడియ లివి. ఈ సమయవ్యవధి 2011 వసంతపర్వము నుండి జనవరి 28, 2012 వసంతము వరకూ! దానికి ముందు అందరిని సిద్ధపరచుటకై వారి మనసులను మథించుచున్నారు. మళ్ళీ మళ్ళీ ఈ వ్యవధిలోపున ఏమి చేయవలెనో, ఎలా చేయవలెనో, దాని తరువాయి 4 సంవత్సరములలో 'అనుయాజ' క్రమమును ఎటుల నిర్వహించవలయునో తెలియజేయుచున్నాము.

## రాబోవు 1000 (కౌంట్‌డౌన్ ఆరోజుకు లెక్కించుకోవాలి)దినములు చాలా మహత్తరమైనవి

స్వాతంత్ర్య సమరము తరువాత అంత పెద్దయెత్తున, ప్రభుత్వేతర, ఆధ్యాత్మికపరమైన ఉద్యమము కేవలము గాయత్రీ పరివారము సత్యయుగ పునర్నిర్మాణమునకై చేపట్టినది. దీని వెనుక గురుసత్తా యొక్క తపఃశక్తి, ప్రేరణ గలవు! మనము అమిత భాగ్యవంతులము. సమయ మాసన్నమైనప్పుడు మన ఉద్యమము యొక్క మహత్వపూర్ణ ఫలితములు స్వాతినక్షత్రమున వర్షాకాలపు జల్లుల వలె కురియును! పూజ్యవరుల కృషి ఫలితమైన జ్ఞానమును వాడవాడల విస్తరింపజేయు సమయ మిది. ఈ వసంతము ఒక అపూర్వ

సందేశమును గైకొని వచ్చినది. రాబోవు 1000(కౌంట్‌డౌన్ ఆరోజుకు లెక్కించుకోవాలి) దినములలో గురుదేవులు ఆశించినట్లుగా యుగపరివర్తనకై మనల్ని అర్పించుకోగలమా? 1000 దినములలో యుగనిర్మాణ పునాదులు పటిష్టముగా నిర్మించవలయును. ఇందు పలువురి సమయదానము, సాధన, అంశదానము అవసరము. పలు ఉద్యమములను ఐక్యపరచి గమ్యమును చేరవలయును. విరామము లేకుండగా శ్రమించవలెను.

మరొకసారి గుర్తుచేయవలసిన విషయము! మన పనితనము, కార్యదక్షత, కార్యసఫలత పదిరెట్లు పెరుగవలయును. సక్రియత, సమయదాన, భావనాశీల కార్యకర్తల దండును ఈ క్షేత్రమున సమన్వయపరచవలయును. ఉద్యమములకు సమయానుకూలముగా ఈనాటి సంచార ప్రపంచమునకు అనుగుణముగా రూపునిచ్చి ప్రస్తుతించవలయును. ఇందు కేంద్రము ముఖ్యపాత్ర వహించును. అది క్రొత్త ప్రణాళికల ప్రతిపాదన, అమలుపరచు విధానములను నిర్ధారించును. కార్యకర్తలు స్థానిక గ్రామముల యందు, వాడల యందు, పంచాయతీ, జిల్లా స్థాయిలో వాటిని అమలుపరచవలయును. కార్యయోజన మనవద్ద సిద్ధముగా నున్నది. దానికి వసంత ఉల్లాసము, ఉత్సాహము తోడైన ఉద్యమము మరింతగా వేగము పుంజుకొనును. ఈ వసంతమున అందరూ సంకల్పబద్ధులవవలెను. ఇదియే యుగదేవత ఆశించునది.

## చిరు ఆరంభము, అంబరము నంటు అద్భుత పరిణామములు

దీని ఆరంభము తననుండి గాని, తన పరివారము నుండి గాని, సహచరులతో గాని చేయవచ్చును. భావి సమారోహ నిర్వహణ, ఏర్పాట్ల స్థాయిని ఊహించుకొనుటకన్నా, మనమేమి చేయవలెనో ఆలోచించవలయును. ఒక సాధారణ మానవుడు దైవత్వమును పొందుటకు ఎక్కడ, దేనితో, ఏమి ప్రారంభించవలయును? ఈ భోగవాద, ఉపభోక్తవాద వాతావరణమున మనలను రక్షించు బ్రాహ్మణత్వమును అభివృద్ధి జేసుకొనుట ఎటుల? ప్రారంభము మనము ఇక్కడ నుంచియే చేయవలయును. మన కోరికలు, ఆకాంక్షలు అంబరము నంటిన ఉద్యమము ప్రారంభము మాట అటుంచి, ఇందు ఒక అంగముగా కూడా మారలేము. యుగనిర్మాణము మనతో ప్రారంభమగునని మరువరాదు. పాఠకులు ఈ విషయమును గ్రహించి, ఈ వసంతమున అంతరాళముల ప్రతిధ్వనించు పిలుపును స్వీకరించి స్వాతంత్ర్య సమర శుభారంభమును చేసిన భగత్‌సింగ్ జన్మశతాబ్ద పావన సమయమున, అవతార పురుషుని జన్మశతాబ్ద సమారోహ సంరంభ కార్యక్రమముల యందు పాల్గొనవలయును. ఈ వసంతమున పచ్చని చిగుళ్ళతో, పుప్పొడులతో, పూలతో పాటుగా మన క్రియాకలాపములు సఫలీకృత మగుట గమనించవచ్చును. ఎలా? దీనికి ఒక ఉదాహరణీయడమైనది.

1. మన జీవన సాధనా స్థాయి పెరుగవలయును. జీవితము సాధనామయము గావలెను. ఈ సమయమున ప్రతిక్షణమును సద్వినియోగపరచు బుద్ధికుశలత కలుగవలయును.

2. మన ఉపాసన, ఆరాధనగా మారవలయును. దేశమాతయే మన ఆధ్యాత్మికదేవత! దేశమును సమర్థముగా, సంస్కారముతో, ఐకమత్యముతో ఏకత్రితము గావించుటకై మన జీవనయజ్ఞము యొక్క సమిధలను సిద్ధపరచవలెను.

3. విద్యా వ్యాప్తి మన ప్రతి కార్యక్రమమునకు ఆధారము గావలెను. మనము గురుసత్తా యొక్క క్రాంతిధర్మీ సాహిత్యమును ప్రజలందరికీ చేర్చుటకు నడుంకట్టవలయును. ప్రతి కార్యక్రమము, చర్చ, ఉత్సవము మరియు సమ్మేళనము విద్యావ్యాప్తి ఉద్దేశ్యముతో నిర్వహించవలయును. అనువాదకులను వెదికి పూజ్యవరుల ఆలోచనలు అనువదించి అన్ని భాషలవారికి అందించుట లక్ష్యము గావలెను.

4. యువశక్తిని సంఘటితపరచి వారిద్వారా దేశ నవతరమును నిర్మించవలయును.

5. జనశక్తి యందలి సగభాగమయిన నారీమణుల జాగృతీ ఉద్యమమునకై మనము వివిధ కార్యక్రమముల ద్వారా భారతదేశమున నారీ సశక్తీకరణను సాధించవలెను.

6. శిక్షా-విద్యల సమన్వయమును దేవ సంస్కృతీ విశ్వవిద్యాలయము చేసిచూపినది! ప్రతి విద్యాలయమునకు సంస్కృతీ, సంవేదనలతో ప్రాణమును పోయవచ్చును. సంస్కృతీ జ్ఞానపరీక్షకు ప్రాముఖ్యత నిచ్చి, సంస్కృతీ సందేశమును అందించుటకు ప్రోత్సహించవలయును.

7. పర్యావరణ రక్షణ, జాగరూకతకై చేసిన ప్రయాసా ఫలితములు పరివారమున అనేక ఉదాహరణల రూపములలో కానవచ్చును.

8. వ్యసనముక్తి మరియు దానివలన శక్తి, సమయములను స్వావలంబనమునకై వినియోగించి, నిరుద్యోగ నివారణా కార్యముల యందు భాగస్వామ్యమును పొందవలెను.

9. లోకరంజనముతో లోకమంగళ కార్యము మన వ్యవస్థిత రణనీతి యందు కనిపించవలయును.

10. వైజ్ఞానిక ఆధ్యాత్మికవాదము ద్వారా, మన ప్రబుద్ధుల సామర్థ్యమును ఏకత్రితపరిచి, మంచి కార్యముల యందు వినియోగించి ఈ క్షేత్రమున ఒక క్రొత్త క్రాంతిని తేవలయును. యోగము ఆయుర్వేదముల క్రాంతి వేగము పుంజుకొనవలయును. ఈ వసంతమున మన నిశ్చయము మరింతగా దృఢమై, లక్ష్య సాధనకు నడుంకట్టవలయును. ఉజ్జ్వల భవిత నిశ్చయము! సత్యయుగము వచ్చితీరును! యుగనిర్మాణము జరిగితీరును! కేవలము 'ఈ వాసంతీ పిలుపు'ల మధుర రావము వినిపించుటయే ఆలశ్యము.

---

---

**చిన్నబాలుని వలే ఎన్ని సార్లు ఎక్కి ఎక్కి, గుక్కపెట్టి ఏడ్చితినో ఎవరికైననూ తెలియునా? ప్రజలు మమ్ములను సిద్ధులని, సాధువులని, జ్ఞాని యని, లేఖకులని, విద్యాంసుడననీ, మరియు వక్తయనీ, నేతయనీ తలచితిరి. కాని ఎవరూ మా యొక్క అంతఃకరణమును చదివి అర్థంజేసుకొంటిరి? అది అర్థమైనచో మానవుని యొక్క వ్యధ, వేదనల అనుభూతులతో--- కరుణ, నిట్టూర్పులతో హాహాకారములు జేయు ఒక ఉద్విగ్న ఆత్మ ఈ అస్థిపంజరమున రోదించుచూ కానవచ్చును. !!!!**